ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 329 పేజీలు: 12 వెల: 6.50

# జిల్లాల పునర్విభజనకు ఓకే

## కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

## 17 జిల్లాలలో మార్పు, 9 జిల్లాలు యథాతథం

## కొత్త రెవెన్యూ డివిజన్లుగా బనగానపల్లె, అడ్డరోడ్డు

## అన్నమయ్యజిల్లా కేంద్రం రాయచోటి నుంచి మదనపల్లెకు మార్పు

## మచిలీపట్నం-హైదరాబాద్ ఫ్యూచర్‌సిటీ రోడ్డు నిర్మాణం

## మౌలికవసతులకు రూ.3లక్షల కోట్ల వ్యయం

## కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్



సోమవారం మీడియా సమావేశంలో కేబినెట్ నిర్ణయాలు వెల్లడిస్తున్న మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నట్లు మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ వెల్లడించారు. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నామన్నారు. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టామని, మౌలిక వసతుల కోసం దాదాపు రూ.3లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీవరకు రోడ్డువెళ్తుంది. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందన్నారు. గత ప్రభుత్వం >>2

# అన్ని ఆలయాల్లో శ్రీవారి సేవకుల విధానం



## మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్య, ఆరోగ్యశాఖలు కలిసి పని చేయాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు శ్రీవారి సేవకుల తరహా విధానాన్ని అవలంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవదాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, వైద్యారోగ్యం, రవాణా, అగ్నిమాపక, దేవదాయ సహా పలు శాఖల పనితీరుపై చర్చించారు. క్షేత్ర స్థాయిలో ఆయా శాఖల పనితీరు ఏ విధంగా ఉందనే అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల్లో స్థానికంగా వాలంటీర్లను నియమించుకోవాలి. శ్రీవారి సేవకుల తరహాలోనే అన్ని దేవాల యాల్లో సేవలు చేసే వారిని గుర్తించి వారి జాబితాను సిద్ధం >>2

## ప్రభుత్వ సలహాదారులుగా డా.మంతెన, శ్రీధర్



సత్యనారాయణరాజు

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి వైద్య రంగంలో దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసింది. ఇకపై ఏపీలో ప్రకృతి వైద్య విధానాల ప్రోత్సాహం, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య విధానాల రూపకల్పనలో డాక్టర్ మంతెన ప్రభుత్వానికి సలహాలు అందించనున్నారు. మంతెన సత్యనారాయణ రాజు గత కొన్ని దశాబ్దాలుగా ప్రకృతి వైద్యాన్ని ప్రజల జీవితాలకు దగ్గరచేసే ప్రయత్నంలో ముందుండి పనిచేస్తున్నారు. మందులపై ఆధారపడకుండా ఆహార నియమాలు, జీవనశైలి మార్పుల ద్వారా అనేక రుగ్మతలకు ఉపశమనమార్గాలు చూపించారు. విజయవాడ సమీపంలోని ఉండవల్లి కరకట్టపై ఏర్పాటు చేసిన ప్రకృతి చికిత్సాలయం ద్వారా వేలాది మందికి సేవలందించారు. అలాగే విజయవాడ, నరసాపురం ప్రాంతాల్లో కూడా ఆయన ఆధ్వర్యంలో ఆరోగ్యాలయం కేంద్రాలు పనిచేస్తూ ప్రజలకు >>2

# తిరుమలలో తెలంగాణ సిఎం రేవంత్

**తిరుపతి, డిసెంబరు 29 ప్రభాతవార్త:** తిరుమల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో ఎపి మంత్రులు కింజరపు అచ్చంనాయుడు, పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి స్వాగతం పలికన వారిలో వున్నారు.

# టోకెన్‌లుంటేనే 'వైకుంఠం'లోకి

## ఉత్తరద్వార దర్శనానికి బారులు తీరిన భక్తులు, అసంఖ్యాక ప్రజలతో కిక్కిరిసిన తిరుమల



ముక్కోటి ఏకాదశికి సర్వాంగసుందరంగా ముస్తాబైన తిరుమల ఆలయం

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని ఆలయంలో ఆనందనిలయం ఆనుకునే ఉన్న మోక్షమార్గం వైకుంఠవాకిలి దర్శనాలకు సామాన్యభక్తులు పడిగాపులు కాస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఇ డిప్‌లో జారీచేసిన టోకెన్లు అందుకున్న భక్తులను స్లాట్‌ల వారీగా తిరుమలకు సోమవారం మధ్యాహ్నం నుండి అనుమతించినా వారందరూ తెల్లవారుజామున 3గంటలు స్లాట్ కలిగిన భక్తులను రాత్రి 11గంటల తరువాత కృష్ణతేజ కూడలినుండి వైకుంఠమ్-2లోనికి అనుమతించారు. కాగా మంగళవారం ఉదయం 12గంటల తరువాత దర్శనాలు కలిగిన స్లాట్ భక్తులను ఏటిజిహెచ్ కూడలి క్యూలైన్ల నుండి అనుమతించనున్నారు.నేటి రాత్రి దర్శన స్లాట్‌లు కలిగిన భక్తులను శిలాతోరణం కూడలి నుండి అనుమతించి నారాయణగిరి ఉద్యానవనాల్లోని క్యూలైన్లు మీదుగా వైకుంఠమ్‌లోనికి అనుమతించి ఆలయంలోకి చేరుకునేలా చూస్తారు. ఈ మధ్యలో క్యూలైన్లలో భక్తులు కూర్చునేలా ఏర్పాట్లు చేశారు. >>2



నమ్మకం
ధృవీకరించబడిన కారు చరిత్ర**
3 ఉచిత సేవలు** పొందండి @ 5000++ మారుతి సుజుకీ సర్వీస్ స్టేషన్స్
నాణ్యత
376 నాణ్యతాపరమైన తనిఖీ పాయింట్స్
1 సంవత్సరం వరకు వారంటీ**
App Store Google play
True Value యాప్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేసుకోండి
విచారణ కోసం కాల్ చేయండి 1800 102 1800 | సందర్శించండి www.marutisuzukitruevalue.com
TRUE VALUE CERTIFIED
**Vijayawada: Varun Motors: Ring Road**: 9885701729 **Enikepadu:** 9885104222, 9885706831 | **Kanuru: Santosh Auto**: 7799787967 | **Eluru:** Reddy & Reddy Motors: 9533290285 | **Bhimavaram:** Novelty Reddy & Reddy Motors: 9948424555 | **Guntur: Jayalakshmi Automotives**: 7396669031 | **Nellore: Vishnu Cars**: 7995088876 | **Bhargavi Automobiles**: 9848357778 | **Ongole: Jayalakshmi Automotives**: 9949033433.
*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరణాత్మక నిబంధనల కోసం దయచేసి సమీపంలోని డీలర్‌షిప్‌ను సందర్శించండి. **ధృవీకరించబడిన కారు చరిత్ర & వారంటీ True Value ధృవీకరించబడిన కార్లపై వర్తిస్తుంది. ఉచిత సర్వీస్ లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తుంది. ఉపయోగించిన చిత్రాలు దృష్టాంత ప్రయోజనాల కోసం మాత్రమే.

30-12pg2exHMNWJQE 2_30-12pg2exHMNWJQE.qxd 29/Dec/25 11:33 PM Page 1





సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

## రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

### మాట నిలబెట్టుకున్న సిఎం చంద్రబాబు

### రెండు మండలాలతో రెవెన్యూ డివిజన్.. రాష్ట్ర చరిత్రలో ఇదొక రికార్డు.

### ఫలించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి

**విజయవాడ, డిసెంబరు 29, ప్రభాతవార్తప్రతినిధి:** రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ తరలిపోతుందనే వైసీపీ చేసిన విష ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన కృషి ఫలించింది. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో రామచంద్రపురం, కె గంగవరం మండలాలుతో పాటు రామచంద్రపురం మున్సిపాలిటీతో కలిపి కొనసాగించేందుకు సోమవారం అమరావతిలో జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదముద్ర వేసింది. దీంతో వైఎస్ఆర్సిపి ప్రజలను తప్పుదారి పట్టిస్తూ చేస్తున్న మోసపూరిత ప్రచారానికి తెరపడినట్టు అయింది. గత కొంతకాలంగా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ఎత్తివేస్తున్నారంటూ నానా హంగామా చేస్తూ వైసిపి నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించిన సంగతి విధితమే. తాజాగా క్యాబినెట్ ఆమోదంతో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఊరట లభించింది. రెండు మండలాలు, రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంతో యధావిధిగా రెవెన్యూ డివిజన్ కార్యాలయం,( ఆర్డీవో ), సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ) కొనసాగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. రెండు మండలాలతో పరిపాలన సౌలభ్యం కూడా మెరుగుపడుతుందని, ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో కొనసాగడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. ఏది ఏమైనప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఇది పెద్ద శుభవార్త అని పేర్కొన్నారు.

## ఈయేడాది నేరాలు తగ్గుముఖం

### చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం: డిజిపి హరీష్‌కుమార్ గుప్తా




**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ ఏడాది నేరాలు తగ్గుముఖం పట్టినట్లు రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. 2025లో పోలీసుల పనితీరుపై నివేదికను డీజీపీ ప్రవేశపెట్టారు. ఏపీలో ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గినప్పటికీ అనుకున్న లక్ష్యాలకు చేరలేదన్నారు. 2025లో పోలీసుల పనితీరుపై నివేదికను డీజీపీ ప్రవేశపెట్టారు. గ్రామస్థాయిలో పోలీసులు చేపట్టిన చర్యలతో మహిళలపై హింస, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు తగ్గాయని వివరించారు. సైబర్ క్రైమ్స్ బాగా పెరిగాయని వెల్లడించారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ , గంజాయిని ఇతర రాష్ట్రాల నుంచి రవాణా చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. గతేడాదితో పోలిస్తే ఈసారి రాష్ట్రంలో క్రైమ్ రేట్ చాలా తగ్గిందన్నారు. మహిళలకు రక్షణ, మత్తుపదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీలో పురోగతి ఉంది. సాంకేతికత ద్వారా నేరాలను మరింత తగ్గించేలా పోలీసుల చర్యలు ఉంటాయి. పదేళ్లలో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై 2రోజుల వర్క్‌షాపు ఉంటుంది. పోలీసు విధుల్లో మార్పులు, సాంకేతికత అందిపుచ్చుకోవడంపై వివరిస్తాం. సంక్రాంతి పండుగ తర్వాత వర్క్‌షాప్ ఉంటుంది. కీలక కేసులు కూడా ప్రస్తావిస్తూ ఎలా ఛేదించారో వివరిస్తాం. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా వర్క్‌షాప్ ద్వారా తెలియజేస్తాం. చట్టానికి అందరూ సమానమే, వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు. సురక్షి తమని కొందరు మావోయిస్టులు ఏపీలోకి వచ్చారు. ఎప్పటికప్పుడు నిఘా ఉంచి మావోయిస్టులను పట్టుకున్నాం. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద ముఠాలున్నాయి. మోసం జరిగిన వెంటనే చైనాకు నగదు వెళ్లిపోతోంది. ఇలాంటి కేసుల్లో నగదు వాపస్ అనేది కష్టమైన పని. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. మహిళలకు రక్షణ, గంజాయి రవాణా, నేరాల నియంత్రణకు ప్రాధాన్యమిచ్చామన్నారు.

**హిడ్మా ఎన్ కౌంటర్‌ను పోలీస్‌శాఖ విజయంగా, మావోల పరాజయంగా చూడలేం:** హిడ్మా ఎన్ కౌంటర్‌ను పోలీస్‌శాఖ విజయంగా, మావోల పరాజయంగా చూడలేమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకలైట్ల కార్యకలాపాలపై దృష్టి పెట్టామని డీజీపీ తెలిపారు. ఇటీవల కీలక వ్యక్తులు ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని.. అనేక మందిని అరెస్టు చేసి జైలుకు పంపామన్నారు. సైబర్ క్రైమ్, మహిళలపై నేరాలు ఏపీ పోలీసులకు ప్రధాన సవాలు అని వ్యాఖ్యానించారు. డ్రగ్స్, గంజాయి వేరే రాష్ట్రాల నుంచి రవాణా తగ్గించటంపై ఫోకస్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాలపై ఎక్కువగా అవగాహన ప్రజలకు ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల్లో డబ్బు కోల్పోతే డబ్బు రికవరీ అసాధ్యంగా మారుతోందని వివరించారు. పేకాట క్లబ్బుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. పీడీ యాక్ట్‌లు నమోదు చేసే వరకు వెళ్తామన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉండచ్చు, కానీ ఇల్లీగల్‌గా పేకాట ఆడాలని ఉండదన్నారు. డ్రగ్స్ అమ్మకాలకు సంబంధించి బెంగుళూరు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లింకులను బ్రేక్ చేసేందుకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా అమ్మకాలపై 12 రాష్ట్రాలు, 343 మంది పాత్ర ఉందని వారిపై నిరంతర నిఘా పెట్టీ అమ్మకాలు అరికట్టే దశగా చర్యలు చేపట్టామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్ షాపు ఉంటుందని డీజీపీ వివరించారు. ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ ఎలా చేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్కుషాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. చట్టానికి అందరూ సమానమేనని వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. **పేకాట క్లబ్బుల నిర్వాహకులపై పీడీ యాక్ట్‌లు:** పేకాట క్లబ్బుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. పీడీ యాక్ట్‌లు నమోదు చేసే వరకు వెళ్తామన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉండచ్చు, కానీ ఇల్లీగల్ గా పేకాట ఆడాలని ఉండదన్నారు. డ్రగ్స్ అమ్మకాలకు సంబంధించి బెంగుళూరు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లింకులను బ్రేక్ చేసేందుకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. పేకాట క్లబ్‌లు నిర్వహించడం నేరమని అందుకే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గంజాయి సరఫరా అమ్మకాలపై 12 రాష్ట్రాలు, 343 మంది పాత్ర ఉందని వారిపై నిరంతర నిఘా పెట్టీ అమ్మకాలు అరికట్టే దశగా చర్యలు చేపట్టామన్నారు. పేకాట క్లబ్బులు హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని జూదాలు నిర్వహించకూడదన్నారు. ఇటీవల నిందితులను రోడ్లపై నడిపంచడంపై డీజీపీ స్పందించారు. కోర్టులో హాజరు పరిచే సమయానికి పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో లేవని.. దీంతో కొన్ని చోట్ల నిందితులను నడిపిస్తూ కోర్టుకు తీసుకువెళుతున్నారని వివరణ ఇచారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండాలనే లక్ష్యంతోనే పోలీసులు పని చేస్తున్నారని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

## 'అనంత'టిడిపి అధ్యక్షుడిగా బాలరాజు బాధ్యతలు

**అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పూల నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం ఆయన ప్రధాన కార్యదర్శి, ఇతర జిల్లా కమిటీ సభ్యులతో కలిసి కార్యాలయానికి వచ్చారు. ముందుగా కార్యాలయంలో పూల నాగరాజు కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపన అధ్యక్షులు ఎన్టీ రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి, అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు పూల నాగరాజు, శ్రీధర్ చౌదరి, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బివి వెంకటరాముడు, టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుని స్థానంలో కూర్చుని బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఆయనకు బాధ్యతలు అప్పజెప్పాడు. అనంతరం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు పూల నాగరాజు తొలి సంతకం నూతన కార్యాలయం ఏర్పాటు కోసం చేశారు. జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయం నిర్మించే ప్రతిపాదన ఉన్న నేపథ్యంలో స్థల సేకరణ, ఇతర వాటి కోసం కలెక్టర్ ను కలిసేందుకు తొలి సంతకంపై ఆ పత్రం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు అధ్యక్ష, కారదర్శులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం వారు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు, టీడీపీ సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులును కలిశారు. అలాగే కమ్మభవన్ లో పార్టీ సీనియర్ నాయకులు సరిపుటి సూర్యనారాయణ, నాగన్న ఇతర పెద్దలతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు.

# జిల్లాల పునర్విభజనకు ఓకే

>> మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా మహనీయుల పేర్లను పెడుతున్నామన్నారు. దీనిపైనా మంత్రివర్గంలో చర్చ జరిగిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేసినట్లు మంత్రులు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల స్వరూపాన్ని మార్పులు, చేర్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ మార్పులన్నీ జనవరి 1నుంచి అమల్లోకి రానున్నాయని వివరించారు. సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో మార్పులు జరిగాయని, 9 జిల్లాలను యథాతథంగా కొనసాగించనున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం ప్రాంతాలను కలిపి ఒక మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. అలాగే, బనగానపల్లె, అడ్డరోడ్డును కొత్త రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉన్నప్పటికీ, జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తున్నట్లు ప్రకటించారు. పెనుగొండ పేరును వాసవీ పెనుగొండగా మార్చే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. గత ప్రభుత్వం ఎలాంటి శాస్త్రీయత, ప్రజాభిప్రాయం లేకుండా జిల్లాల విభజన చేపట్టిందని, దానివల్ల తలెత్తిన సమస్యలను ఇప్పుడు సరిదిద్దుతున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ విమర్శించారు. పారదర్శకంగా వ్యవహరించి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. పోలవరం పరిసర ప్రాంతాలతో పాటు, రాయచోటిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అనగాని తెలిపారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ,కొప్పర్తి, ఓర్వకల్లు వంటి ప్రాంతాలకు పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రహదారి నిర్మాణం జరుగుతోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహకారం అందుతోందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా కాకుండా, పథకాలకు మహనీయుల పేర్లు పెడుతున్నామని, ఈ అంశంపై కూడా క్యాబినెట్‌లో చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పాటు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం, విశాఖపట్నంలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు వంటి ఇతర కీలక నిర్ణయాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.







తిరుమలలో పుష్పాలంకరణను తిలకిస్తున్న ఇఓ అనికుమార్ సింఘాల్, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న టిటిడి ఛైర్మన్ నాయుడు, తిరుమలేశుని తెప్పోత్సవం

# టోకెన్‌లుంటేనే 'వైకుంఠం'లోకి

>> నిరంతరంగా మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు అల్పాహారం, కాఫీ, పాలు, అన్నప్రసాదాలు పంపిణీకి టిటిడి ఉద్యోగులు, శ్రీవారిసేవకులు, పోలీసులు సిద్ధమయ్యారు. కాగా సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు ప్రశాంతంగా సాయంత్రం వరకు సర్వదర్శనం కల్పించారు. రాత్రి 7గంటల తరువాత పూర్తిగా క్యూలైన్ల లోనికి, కంపార్టుమెంట్లలోని భక్తులను అనుమతించలేదు. సాయంత్రం వరకు 37వేలమంది భక్తులకు మహాలఘువిధానంలో దర్శనం చేయించారు. ఆన్‌లైన్‌లో తొలిమూ దురోజులు నేడు, రేపు, ఎల్లుండి(30, 31, జనవరి1)కి సంబంధించి జారీచేసిన 1.79లక్షల టోకెన్లు కలిగిన భక్తులకే ఆలయంలోనికి అనుమతిస్తారు. టోకెన్లు లేని భక్తులు తిరుమలకు చేరుకున్నా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ దరిదాపులకు కూడా రానీయడంలేదు. తిరుమలకొండపై పూర్తిగా పోలీసులమయంగా మార్చేసిన టిటిడి సామాన్యభక్తులను ఎక్కడికక్కడ కట్టడిచేసేందుకు సిద్ధమయ్యారు. సోమవారం రాత్రికి సామాన్యభక్తులు లేక కొండ బోసిపోయింది.

**భారీగా తిరుపతిలోనే మకాంవేసిన భక్తులు:** తిరుమలేశుని ఆలయంలో ధనుర్మాసంలో నేటి నుండి జనవరి 8వరకు పదిరోజుల పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాల్లో తొలిమూడురోజులు నేడు, రేపు, ఎల్లుండి వరకు పూర్తిగా టోకెన్ ఉన్న భక్తులకే దర్శనాలు కల్పిస్తారు. అందుకు తగ్గట్లు టిటిడి అధికారులు పూర్తి ఏర్పాట్లుచేశారు. సౌకర్యాలు కల్పించారు. అయితే షరామామూలుగానే తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి భక్తులు భారీగా తిరుపతికి చేరుకున్నారు. సోమవారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు ప్రైవేట్ వాహనాల్లో, మినీ లారీల్లో, వ్యాన్‌లలో ముందుగానే తిరుపతికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. అయితే వీరెవరికీ జనవరి 7వతేదీ వరకు ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు లేకపోవడంతో మరో 72గంటల వరకు పడిగాపులు కాయాల్సిన పరిస్థితితప్పదు. పైగా తమిళనాడు నుండి వచ్చిన భక్తులు తమవెంట బియ్యం బస్తాలు, గ్యాస్‌స్టౌవ్‌లు, ప్లేట్లు అన్నీ తెచ్చుకుని ఇక్కడే వంటవార్పు కూడా చేసుకునే విధంగా తయారయ్యారు. దీంతో చాలావరకు తిరుపతిలోనే భక్తులు మకాం పెట్టేశారు. ఇప్పటికే తిరుపతిలో నిండిన భక్తులతో చిన్నాచితకా లాడ్జీలు కూడా గదులు పూర్తిగా నిండిపోయాయి. 50వేలమందికిపైగా తిరుపతిలోని ఆయా కేంద్రాల వద్ద తమతమ లగేజీలతో చేరుకున్నారు. అశేషసంఖ్యలో భక్తులు రోడ్లపైనే, ఖాళీస్థలాల్లో తిష్టవేశారు. వీళ్ళంతా వారే స్వయంగా వెంట తెచ్చుకున్న భోజనాలు, అల్పాహారం, తాగునీరుపై ఆధారపడ్డారు. సోమవారం సాయంత్రానికి తిరుపతి నగరంలో బయటినుండి వచ్చిన భక్తులతో కిటకిటగా మారిపోయింది. తిరుమల ఆలయంలో వైకుంఠద్వార మోక్షమార్గం తెరచుకోకముందే తిరుపతిలో సామాన్యభక్తులకు కష్టాలు తప్పలేదు. తొలినుండి తిరుపతి, తిరుమలలో జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ప్రణాళికాబద్ధంగా పోలీసు భద్రత కల్పించడంతో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా మారింది. అయితే టిటిడి అధికారులు చేసిన భారీ ఎత్తున ప్రచార ప్రకటనలు మాత్రం సామాన్యభక్తులకు చేరలేదనేది అర్థమవుతుంది.

**తిరుమలలో భారీగా విఐపిలు:** ధనుర్మాసంలో తిరుమల ఏడుకొండల వేంకన్న ఆలయంలో వేకువజామున వైకుంఠద్వార దర్శనం తెరచుకోవడంతో ,రాజ్యాంగపరిధిలోని విఐపిలు సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా జడ్జిలు, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి కుటుంబంతో రావడం, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు భారీగా సోమవారం రాత్రికి తిరుమలకు చేరుకున్నారు. వీరందరికీ పద్మావతి అతిధిగృహాల ప్రాంతం, చివరకు నందకం, వకుళమాత విశ్రాంతి గృహాలు, నారాయణగిరి విశ్రాంతి భవనాలు కూడా గదులు కేటాయించడం విశేషం. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రకు చెందిన పలువురు న్యాయమూర్తులు, మంత్రులు, డిప్యూటీ స్పీకర్లు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, టిటిడి బోర్డు సభ్యులు, వారి కుటుంబసభ్యులు, ఎంఎల్‌సిలు భారీసంఖ్యలో తిరుమలలో ఉన్నారు. వివిఐపిలకు కూడా సామాన్యభక్తుల గదులు కేటాయించడం మరీ టిటిడి వసతి కల్పన అధికారులకు చీవాట్లు తప్పలేదు. టిటిడి అధికారులు, ఆలయ వర్గాలు విఐపిలను సంతృప్తిపరిచేలా కార్యాచరణ అమలుచేశారు.

**తెల్లవారుజామున తెరచుకున్న వైకుంఠద్వారాలు:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వారాన్ని వేకువజామున 1.45గంటలకు శాస్త్రోక్తంగా తెరిచారు. ముందుగా స్వామివారికి ఏకాంతంగా నిత్యకైంకర్యాలు నిర్వహించి ,ప్రోటోకాల్ ప్రముఖులను అనుమతించారు. ఆ తరువాత మంత్రులు, ప్రజాప్రతినిధులను ఉదయం 4.30గంటలకు దర్శనాలు పూర్తిచేయించారు. ఉదయం 5గంటలకు టోకెన్ కలిగిన భక్తులను ఆలయంలోనికి అనుమతించి వైకుంఠద్వార దర్శనం కల్పించారు. టిటిడి భారీగా ఏర్పాట్లుచేసింది.

## వారం - వర్జ్యం

30-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
దశమి ఉ.7.50, ఏకాదశి తె.5.01
భరణి రా.3.56, పూర్వాషాఢ కార్తె
వర్జ్యం : మ.2.42-4.08
దు.ఉ.8,50-9.35
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** సకుటుంబ సమేతంగా దూర ప్రాంత ప్రయాణాలు చేస్తారు. మొంకితనం కన్నా సర్దుకుపోవటమే మేలు.

**వృషభం:**వ్యక్తిగత సమస్యల నుండి బయట పడతారు. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వస్త్రలాభం.

**మిథునం:** నూతన ప్రయత్నాలు లాభిస్తాయి. ఎదుటివారి విషయంలో జోక్యం వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** ఉద్యోగంలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**సింహం:**రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారు ప్రభుత్వపరంగా ఆహ్వానాలు అందుకుంటారు ధనలాభం.

**కన్య :**ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు ముమ్మరం చేస్తారు. వస్తు కొనుగోలు.

**తుల :** ప్రముఖులను కలుసుకొని ముఖ్య విషయాలపై చర్చిస్తారు. ఆస్తివివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు.

**వృశ్చికం:**దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి. జీవిత భాగస్వామి సలహాలు స్వీకరిస్తారు. నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:**ఉద్యోగులకు పదోన్నతులు, విదేశీపర్యటనలు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహనసౌఖ్యం.

**మకరం:**నూతన వ్యక్తులతో పరిచయాలు మిత్రత్వానికి దారితీస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** చేపట్టిన పనులు సాఫీగా సాగుతాయి. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటారు. సోదరుల కలయిక.

**మీనం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## గ్రామ పంచాయతీల విభజన, విలీనానికి తాత్కాలిక బ్రేక్

### కోర్టు కేసులు, జనగణన, పాలకవర్గ పదవీకాలం ప్రధాన కారణాలు

### రెండు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు వచ్చే అవకాశం

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయితీల విభజన, విలీన ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసే దిశగా ప్రభుత్వం కీలక న్ణియం తీసుకునే అవకాశం ఉంది. పంచాయితీల పాలకవర్గాల పదవీకాలం ముగియక ముందే విలీన ప్రతిపాదనలపై కీలక సవరణలు తీసుకురావాల్సిన పరిస్థితి కానీ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, అలాగే రాబోయే జనగణన ప్రక్రియను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అయితే, పంచాయితీ పాలకవర్గాల పదవీకాలం ఇంకా కొనసాగుతుండటం వల్ల మధ్యలో విలీనాలు చేపట్టడం సరైంది కాదన్న అభిప్రాయం. పలు పరిపాలనా, చట్టపరమైన సవరణలు పరిశీలనలో ఉండటం ఈ అన్ని అంశాలను సమీక్షించిన తర్వాతే... విభజన లేదా విలీన ప్రక్రియను కొంతకాలం నిలిపివేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప ్పటికే కొన్ని గ్రామపంచాయితీలు విభజన లేదా విలీనానికి సంబంధించి తీర్మానాలు కూడా ఆమోదించాయి. ఆయా తీర్మానాలను జిల్లా కలెక్టర్ ఆమోదంతో పంచాయితీకమీషనర్ కార్యాలయానికి పంపేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ ఫైళ్ళను తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టే అవకాశం ఉంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం... రెండు రోజుల్లో గ్రామపంచాయితీల విభజన, విలీన ప్రక్రియ వాయిదాకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పంచాయితీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో విభజన, విలీన ప్రక్రియపై మంత్రులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం ఇవ్వనున్నట్లు సమాచారం. అలాగే గ్రామీణ పరిపాలనలో మార్పులు, సిఫార్సుల అమలు, చట్టపరమైన సవరణలపై కూడా సమీక్ష జరిగే అవకాశం ఉంది.

## ప్రభుత్వ సలహాదారులుగా డా.మంతెన, శ్రీధర్

>> వైద్య సహాయం అందిస్తున్నాయి. టీవీ చానళ్లు, యూట్యూబ్ చానళ్ల వంటి వివిధ మాధ్యమాల ద్వారా కూడా ఆయన ప్రకృతి వైద్య విధానాన్ని విస్తృతం చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల్లో ప్రకృతి వైద్యానికి ప్రత్యేక స్థానం కల్పించాలనే లక్ష్యం తోనే ఈ నియామకం చేసినట్లు సమాచారం. ఆధునిక వైద్యం తో పాటు ప్రత్యామ్నాయ చికిత్సా విధానాలను సమన్వయం చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేయాలన్న దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**కార్టూనిస్ట్ శ్రీధర్‌కు కూడా కీలక పదవి:** ఇదే సమయంలో, మాస్ కమ్యూనికేషన్ రంగంలో అనుభవం ఉన్న పోచంపల్లి శ్రీధర్‌రావును కూడా ఏపీ ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. సమాచార ప్ర సారం, ప్రజలతో ప్రభుత్వకార్యక్రమాల అనుసంధానం వంటి అంశాల్లో ఆయన ప్రభుత్వానికి సూచ నలు ఇవ్వనున్నారు. పోచంపల్లి శ్రీధర్‌రావు ప్రముఖ కార్టూనిస్ట్‌గా ఆయన పేరుప్రఖ్యాతులు అందుకున్నారు. ఓ దినపత్రికకు సుదీర్ఘకాలం సేవలు అందించారు. మంతెన సత్యనారాయణ రాజు, పోచం పల్లి శ్రీధర్‌రావు ఇద్దరూ రెండేళ్లపాటు ఈ సలహాదారు పదవుల్లో కొనసాగనున్నారు. ప్రజారోగ్యం, సమాచార వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకాలు దోహద పడతాయని భావిస్తున్నారు.

## అన్ని ఆలయాల్లో శ్రీవారి సేవకుల విధానం

>> చేయాలన్నారు. వారి సేవలను వినియోగించుకోవాలి. భగవంతుని సేవ చేసేందుకు చాలా మంది భక్తులు ముందుకు వస్తారు. ఇలా ముందుకు వచ్చిన వారిని ప్రోత్సహించండి. శ్రీశైలంలోనూ ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. అదే విధంగా పీహెచ్సీలు, అర్బన్ పీహెచ్సీ, సీహెచ్సీలు మొదలుకుని జిల్లా ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి. పరిశుభ్రతతో ఉండాలి. కలెక్టర్లు రెగ్యులర్ అంశాలపై ఫోకస్ చేస్తూనే. కీలకమైన శాఖలు, విభాగాలపై మరింత శ్రద్ధ పెట్టాలి. ప్రజలు నిత్యం సందర్శించే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వాస్పత్రుల్లో క్షేత్ర స్థాయి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఉండాలి. రోగాల బారిన పడి వచ్చే వారికి మంచి సేవలు అందించాలి. డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. సర్వేలు చేపట్టే విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకూడదు. సర్వే చేయించుకునే వారు ఇబ్బందులు పడకూడదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ యంత్రాంగం పని చేయాలి. రెవెన్యూ శాఖకు కొన్ని విషయాల్లో ఉన్న చెడ్డ పేరు తొలగించుకునేలా చేయాలి. **ధాన్యం కొనుగోళ్లల్లో ఫిర్యాదులు రాకూడదు:** భూసార పరీక్షలు నిర్వహించాలి. పరీక్షల అనంతరం మట్టిలో పోషక విలువలు ఏ మేరకు ఉన్నాయి ఆ మట్టి ఎంత సారవంతంగా ఉందనే విషయాన్ని గుర్తించాలి. ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గినా... కలుషితమైనా సమాచారాన్ని రైతులు అందరికీ తెలియజేయాలి. తక్కువ యూరియా వినియోగించుకున్నా పంటలు ఎలా పండుతాయో వివరించాలి. ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే.. ఎలాంటి ఉత్పత్తులు పండించాలో రైతులకు అవగాహన కల్పించాలి. మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. క్షేత్ర స్థాయిలో ఉండే ఆర్ఎస్కే పీహెచ్సీలు కలిసి పని చేయండి. దీనిపై వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పూర్తి స్థాయి ఫోకస్ పెట్టాలి. క్కడైనా మిల్లర్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తే... నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోండి. రవాణా శాఖ కూడా తన పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక శాఖ పనితీరు బాగుంది.. అభినందనలు. ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 3 నుంచి 'తెలుగువారి అనురాగసంగమం'

**గుంటూరులో మూడురోజులపాటు మూడో ప్రపంచ తెలుగు మహాసభలు - 20 ఎకరాల విస్తీర్ణంలో ఐదు ప్రధాన వేదికలు - వేదికల ద్వారాలకు మహాకవులు, కళాకారుల పేర్లు - శ్రీసత్యసాయి స్పిరిట్యువల్ సిటీలో భారీ ఏర్పాట్లు - హాజరుకానున్న మారిషస్ అధ్యక్షుడు, 52 దేశాల నుంచి ప్రతినిధులు**

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషకు పెద్దపీట వేయడం ప్రభుత్వం, ప్రజల బాధ్యత. దీని దృష్టిలో పెట్టుకుని తెలుగువారి ఆత్మీయ పండుగకు గుంటూరు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జనవరి 3, 4, 5 తేదీల్లో మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 16వ నంబరు జాతీయ రహదారి పక్కనే ఉన్న సాయి బొమ్మిడాలనగర్ లోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఇందుకు వేదికవుతోంది. ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమంగా నామకరణం చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ మహాసభల ముఖ్య సమన్వయకర్తగా పి. రామచంద్రరాజు వేదికల నిర్మాణం, రోడ్ల ఏర్పాటు వంటి తదితర పనులను పర్యవేక్షి స్తున్నారు.



ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్

10 ఎకరాల్లో 5 వేదికలు: మొత్తం 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ సభలు జరగనున్నాయి. అయితే ప్రధానంగా 10 ఎకరాల్లో పార్కింగ్, మరో 10 ఎకరాల్లో వేదికలు ఏర్పాటవుతున్నాయి. దాదాపు 5,000 మంది కూర్చునేలా నందమూరి తారకరామారావు ప్రధాన వేదికను నిర్మిస్తున్నారు. కవి సమ్మేళనాలకు జాషువా, కరుణశ్రీ వేదిక, అవధానాల ప్రదర్శనల కోసం కొప్పరపు కవుల వేదిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తూము నరసింహదాసు వేదిక, పాడనా తెలుగు పాట కోసం ఘంటసాల, ఎస్.పి.బాలు వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే 52 దేశాలతో పాటు మన దేశంలోని వివిధ తెలుగు సంఘాలకు ఆహ్వానాలు పంపారు. రామోజీరావు ప్రదర్శనల ప్రాంగణం: ఈనాడు సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ రామోజీరావు పేరుతో "రామోజీరావు ప్రదర్శనల ప్రాంగణం" ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో పుస్తకాలు, హస్తకళలు, ప్రాచీన తెలుగు వైభవానికి సంబంధించిన అంశాలు ఉంచుతారు. ప్రధానవేదిక ప్రాంగణం ముందు భాగంలో రామోజీరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేదిక ద్వారాలకు కళాకారుల పేర్లు: అందుబాటులో ఉన్న మొత్తం ఐదు సభా వేదికల ద్వారాలకు సినారె, దాశరథి, దాసరి నారాయణరావు తదితర తెలుగు కవులు, కళాకారులు, సినీ దిగ్గజాల పేర్లను పెడుతున్నారు. భోజన శాలలకు డొక్కా సీతమ్మ, పింగళి వెంకయ్య, డాక్టర్ పి.వి.జె.రాజు వంటి ఎందరో మహనీయుల పేరిట ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు. జనవరి 4వ తేదీన మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ ఈ కార్యక్రమానికి హాజరై మంచి సందేశం ఇస్తారని గజల్ శ్రీనివాస్ తెలిపారు. మారిషస్‌లో ఎక్కువమంది తెలుగువారు ఉండడంతో ఆహ్వానించామని గజల్ శ్రీనివాస్ చెప్పారు. అంతేకాకుండా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పూర్వపు సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణతో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తి, హైకోర్టు న్యాయమూర్తులు, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి నలుగురు గవర్నర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ రాష్ట్రాల ఎంపీలు సైతం హాజరవుతారని గజల్ వివరించారు. తెలుగుభాష అభ్యున్నతి, పరిరక్షణకు విశేష కృషి చేసిన సంస్థలు, ప్రతిభావంతులకు 80 పూర్ణకుంభ పురస్కారాలు, 40 విశిష్ట పురస్కారాలతో పాటు జీవన సాఫల్య పురస్కారాలనూ ప్రదానం చేయనున్నారు. వెయ్యిమంది కవులతో అమరావతికి సహస్ర కవితా నీరాజనం సమర్పించనున్నారు. దీనికి తోడు పండితులతో సైతం అవధానం సాగనుండటం విశేషం. మొత్తం 25,000 మందితో కార్యక్రమాలు: వీవీఐపీల కోసం ప్రత్యేకంగా సభావేదికల వద్ద మూడు క్యాప్సూల్ హోమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఇంటిని తలపించేలా షవర్లు, బెడ్‌రూమ్, బాల్కనీ వంటి వసతులన్నీ ఉన్నాయి. అతిథుల కోసం గుంటూరు పరిసరాల్లో 3,000 గదులను నిర్వాహకులు ఇప్పటికే సిద్ధం చేశారు. మొత్తం మూడు రోజుల పాటు దాదాపు 25,000 మంది యువతీ యువకులతో

## మారిషస్ దేశాధ్యక్షుడు శ్రీ ధరమ్ గోకుల్ రాక

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3,4,5 జనవరి 2026 లో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ, గుంటూరు ప్రాంగణంలో జరగనున్న మూడవ ప్రపంచ తెలుగు మహా సభలకు మారిషస్ దేశాధ్యక్షులు శ్రీ ధరమ్ గోకుల్ విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షుడు డా. గజల్ శ్రీనివాస్ తెలిపారు. 4 జనవరి 2026 ఉదయం 10 గంటలకు జరిగే తెలుగు వెలుగు సభకు ముఖ్య అతిథిగా సతీ సమేతంగా విచ్చేసి తెలుగు మహా సభలలో ఆయన సందేశం ఇవ్వనున్నారు. ప్రపంచ తెలుగు మహా సభలకు ఒక దేశాధ్యక్షులు రావడం ఇదే ప్రథమమని, మన ఆంధ్ర ప్రదేశ్ కు ఇది ఎంతో గౌరవమని డా.గజల్ శ్రీనివాస్ అన్నారు.



# జనవరి 10న పిఎస్ఎల్వి సి - 62 రాకెట్ ప్రయోగం

## - షార్‌లో ప్రారంభమైన సన్నాహాలు



రాకెట్‌ను అనుసంధానిస్తున్న దృశ్యం

**సూళ్లూరుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త** ఒకపక్క విజయాలు, మరోపక్క విజయ పరంపరలు.. ఇలా ఇస్రో ఘనకీర్తి దిగ్విజయంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రయోగ విజయాల స్ఫూర్తితో ఇస్రో మరో ప్రయోగానికి సిద్ధమవుతోంది. శ్రీహరికోట వేదికగా జనవరి 10వ తేదీన పిఎస్ఎల్వి సి-62 రాకెట్ ప్రయోగాన్ని జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుంది. ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగం ద్వారా అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్2 విజయం తర్వాత చేపడుతున్న మరో ప్రయోగమిది. ఈ ప్రయోగం డిసెంబర్ చివరి వారంలోనే జరగాల్సి ఉన్నప్పటికీ ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగం కొంత ఆలస్యంగా జరగడంతో ప్రస్తుత పిఎస్ఎల్వి సి-62 ప్రయోగం జనవరి 10వ తేదీకి వాయిదా పడింది. ఈ ప్రయోగం ద్వారా ఇఓఎస్ ఎన్1 ఉపగ్రహంతో పాటు ఓ యూనివర్శిటీకి చెందిన విద్యార్థులు తయారు చేసిన ఉపగ్రహం, అమెరికాకు చెందిన మరో చిన్న ఉపగ్రహాన్ని పిఎస్ఎల్వి సి-62 రాకెట్ ద్వారా నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇఓఎస్ ఎన్1 ఉపగ్రహం వ్యవసాయం, వాతావరణం, భూపరిశీలన, నీటి వనరుల అన్వేషణ తదితర అంశాలపై అధ్యయనం చేసి డేటాను భూమికి చేరవేస్తుంది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలోని వ్యాబ్ (వెహికల్ అసంబుల్ బిల్డింగ్) మూడు దశలకు సంబంధించి అనుసంధాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 26వ తేదీన బెంగళూరు నుంచి శాటిలైట్ భారీ భద్రత నడుమ శ్రీహరికోటకు చేరుకుంది. శాటిలైట్ ప్రిపరేషన్ బిల్డింగ్‌లో ఉంచి తుది పరీక్షలు ఇస్రో శాస్త్రవేత్తలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు అయిన వెంటనే రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. నూతన సంవత్సరంలో ఇస్రో ప్రప్రథమంగా చేపడుతున్న మరో ప్రయోగం ఇది.

# అంటువ్యాధుల నియంత్రణకు రాష్ట్ర స్థాయి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

## - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అంటువ్యాధుల నివారణ, నియంత్రణ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఈ టాస్క్ ఫోర్స్ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

మొత్తం 24 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైంది. జాతీయ స్థాయి వైద్య సంస్థ నిపుణులు, రాష్ట్ర పశుసంవర్ధక, పంచాయతీరాజ్, మున్సిపల్ పరిపాలన, వ్యవసాయ శాఖ అధికారులు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో అంటువ్యాధులు (డెంగీ, మలేరియా, డయేరియా టీబీ, లెప్రసీ)ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు, అకస్మాత్తుగా వ్యాధులు వ్యాప్తి చెందిన సందర్భాలలో తక్షణమే చేపట్టవలసిన నియంత్రణ చర్యలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి వ్యూహాత్మక ప్రణాళిక (స్ట్రాటజిక్ ప్లాన్) రూపొందిస్తుంది. ఆసుపత్రుల సన్నద్ధత, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల అమలు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ విధులు , తదితర అంశాల గురించి ఈ ప్రణాళికలో పొందుపరచనున్నారు . ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రతి మూడు నెలలకోసారి సమావేశమై రాష్ట్రంలో అంటువ్యాధుల కేసుల స్థితిగతులు, అమలవుతున్న నియంత్రణ చర్యలు, ఇతర సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహిస్తుంది.

# సిఎం చంద్రబాబునాయుడుకి మా ప్రాంత ప్రజానీకం ఆజన్మాంతం రుణపడి ఉంటాం

## : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 29,** ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు జిల్లా ప్రజలకు తాను వెన్నంటి ఉంటానంటూ ఆవేదనను గుర్తించి.. కలువాయి, రాపూరు, సైదాపురం, మండలాలను యధావిధిగా నెల్లూరు జిల్లాలోనే కొనసాగిస్తూ.. నిరుద్యోగ యువతకు భరోసాగా.. కృష్ణపట్నం పోర్టు, పారిశ్రామికవాడల పరిధిలోని చిల్లకూరు, గూడూరు, కోట మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో విలీనం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నేటి మంత్రివర్గ సమావేశం ద్వారా ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం. నెల్లూరు జిల్లా ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఈ చారిత్రాత్మక నిర్ణయం చేసిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలియజేశారు.



రాష్ట్ర వ్యాజ్య విధానం (లిటిగేషన్ పాలసీ) 2025పై సమావేశమైన మంత్రివర్గ ఉప సంఘం

# న్యాయశాఖ మరింత పటిష్టం

## ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం చర్యలు : మంత్రి ఫరూక్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయశాఖ ను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం (లిటిగేషన్ పాలసీ) 2025" ను పరిశీలించడానికి ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం మొదటిసారి భేటీ అయింది.సోమవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్,రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు న్యాయశాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు.సమావేశానికి హోంమంత్రి వంగలపూడి అనిత కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదు.. న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమావేశంలో మాట్లాడుతూ . కోర్టులలో అనవసర వ్యాజ్యాలను తగ్గించడం, సమస్యలకు సకాలంలో ప్రభావవంతమైన, ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని చూపడం, ప్రభుత్వ విభాగాలలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మంత్రివర్గ ఉప సంఘం ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసింది.ఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం 2025" ( ఏపీ స్టేట్ లిటిగేషన్ పాలసీ )పై పలు నిర్ణయాలను రూపొందించడంలో భాగంగా మంత్రులు తొలిసారి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు.అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించడానికి, కోర్టులపై అధిక భారాన్ని నివారించడానికి, పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, పరిపాలనా స్థాయిలో వివిధ పద్ధతులను సమీక్షి ంచి మంత్రుల సంఘం సూచనలు చేస్తుందని మంత్రి తెలిపారు.ముందస్తు కేసు నిర్వహణ ద్వారా అప్పీళ్లను న్యాయంగా దాఖలు చేయడానికి, విధానపరమైన జాప్యాలను తొలగించడానికి చర్యలను కూడా మంత్రుల సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని సమీక్షి ంచడం, ప్రోత్సహించడం,లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం తదితర అంశాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారుమంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తదుపరి జీవోఎం సమావేశం నాటికి ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు తెప్పించాల్సిందిగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవికి సూచించారు. గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల లిటిగేషన్ పాలసీ వివరాలు కూడా మంత్రివర్గ ఉప సంఘానికి తెలియ జేయాలని కార్యదర్శి ని ఆదేశించారు.

# యేడాది కావస్తున్నా, తిరుపతిలో 'వైకుంఠ' తొక్కిసలాట కేసులో ఏమి తేల్చారో?

## - తప్పిదాలపై ఇంకా స్తబ్దుగా కమిషన్ నివేదికలు!

**తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది జనవరిలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు కల్పించే సమయంలో 2025 జనవరి8వతేదీ రాత్రి తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఎవరి తప్పిదమనేది నేటికీ మిస్టరీ తేలడం లేదు. ఈ ఘటనలో అప్పట్లో ఏకంగా తిరుపతిలోని బైరాగిపట్టెడ రామానాయుడు పాఠశాల కౌంటర్ల ప్రాంతంలో బందోబస్తు విధుల్లో ఉన్న తిరుపతి నగరక్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి ఎస్వీగోశాల డైరెక్టర్ హరనాథరెడ్డిని అదేరోజు సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఇంకా అక్కడ విధుల్లో ఉన్న అప్పటి టిటిడి జెఇఒ గౌతమి, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్‌పై తక్షణం బదిలీ వేటుపడింది. ఆ తరువాత ఈ తొక్కిసలాటఘటనకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీకి ముందు తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించలేకపోవడమే కారణమని పలువురు క్షతగాత్రులైన బాధితులు స్విమ్స్,రుయా ఆస్పత్రుల్లో చికిత్సపొందిన సమయంలోనే సిఎం చంద్రబాబుకు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ఘటనలో జనవరి 8వతేదీ రాత్రి విశాఖ పట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కంచర్ల పాలెంకు చెందిన శాంతి(35), మద్దెలపాలెంకు చెందిన రజని (47), నరసరావుపేట రామచంద్రాపురంకు చెందిన బాబునా యుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేదారిగ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45)అర్ధాంతరంగా ప్రాణాలుయకోల్పోయిన ఉదంతం విదితమే. మరో 50మంది వరకు క్షతగాత్రులయ్యారు. ఈ విషాద ఘటన జనవరిలో దక్షిణ భారతదేశంలోనే పెద్ద దుమారం రేపింది. ఈ కేసులో కీలక విషయాలు వెలుగులోకి తీసుకురావడానికి, ఇంకా బాధ్యులైన పోలీస్, రెవెన్యూ, టిటిడి విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలకు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తిని విచారణ కమిషన్ ఛైర్మన్‌గా నియమించింది. ఆయన నేతృత్వంలోని కొందరు సిబ్బంది ఏకంగా ఐదునెలలు తిరుపతి జిల్లాకలెక్టరేట్‌లో ప్రత్యేక ఛాంబర్ నుండి విధులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, అప్పటి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవిమనోహరచారి, పూర్వ జెఇఒ గౌతమి, పూర్వ సివిఎస్ఒ శ్రీదర్‌లను పలు దఫాలుగా విచారణ చేశారు. దీనిపై ప్రత్యేక నివేదిక రూపొందించారు. పూర్తిగా పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తొక్కిసలాట, ఆరుగురు ప్రాణాలు తీసిందనేది బాధితుల ఆరోపణలు. విచారణ కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్య నారాయణమూర్తి ఎదుట తమ వాదన వినిపించారు. ఈ ఏడాది జనవరిలో వైకుంఠద్వార దర్శన టోకెన్లకోసం తెలుగు రాష్ట్రాలనుండేగాక తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్రల నుండి భారీగా భక్తులు తరలివచ్చిన సంగతి తెలిసిందే.

# స్థానిక ఎన్నికల్లో వార్ వన్‌సైడ్ కావాలి : ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, డిసెంబర్ 29 ప్రభాతవార్త** అతిత్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు వన్‌సైడ్ కావాలని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కీలకం అన్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి, గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ఆయన పాదాభివందనాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీలో కష్టపడే కార్యకర్తలకు అధిష్టానం తప్పక గుర్తింపు ఇస్తుందన్నారు. రాష్ట్రంలో మరే ఇతర నియోజకవర్గానికి లేనివిధంగా సిఎం చంద్రబాబునాయుడు పదవులు సైతం కేటాయిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, స ంక్షేమ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు చేస్తున్న మంచిని వివరించాలన్నారు. కుప్పంలో అభివృద్ధి అంటే 2024కు ముందు 2024తర్వాత అనే రీతిలో సిఎం చంద్రబాబు చొరవ చూపుతూ కుప్పాన్ని ఓ మోడల్ నియోజకవర్గంగా మలచేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

# కొత్త సంవత్సరం సందర్భంగా మద్యం విక్రయ సమయాల పొడిగింపునకు అనుమతి

**విజయవాడ డిసెంబర్ 31. ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలు, సేవల సమయాలను పొడిగించేందుకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి అనుమతి మంజూరు చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ , ప్రొహిబిషన్ డైరెక్టర్ సమర్పించిన నివేదికను అనుసరించి నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రత్యేక అనుమతులను అనుసరించి ఏ4 మద్యం దుకాణాలు డిసెంబర్ 31, 2025, జనవరి 1, 2026 రాత్రుల్లో అర్ధరాత్రి 12.00 గంటల వరకు మద్యం విక్రయించవచ్చు. అలాగే 2బీ (బార్లు), సి 1 (ఇన్‌హౌస్), ఈపిఐ(ఈవెంట్ పర్మిట్), టీడీ1 (ఇన్‌హౌస్) లైసెన్సులు కలిగిన ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థలు అర్ధరాత్రి ఒంటి గంట వరకు మద్యం విక్రయించడానికి, రెస్టారెంట్ సర్వీస్‌లకు అనుమతి పొందాయి. గత ఏడాది నూతన సంవత్సరం సందర్భంగా అమలులో ఉన్న విధానానికి అనుగుణంగా ఈ సడలింపు ఇవ్వబడిందని ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం లేదా అక్రమ మద్యం విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. ఈ ఆదేశాల అమలుకు ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్లు అవసరమైన చర్యలు

# తిరుమల సమాచారం

## గోవిందనామస్మరణలతో మార్మోగిన కొండ



**తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠఏకాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనం కోసం భక్తులు తరలి రావడంతో మంగళవారం ఉదయం గోవిందనామస్మరణలతో తిరుమల మార్మోగింది. ఆన్‌లైన్‌లో ఇప్పటికే టోకెన్లు అందుకున్న భక్తులు తిరుమలకు రావడంతో స్లాట్ల వారీగా అనుమతించారు. ఆలయంలోనికి చేరుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్న భక్తులు భక్తితో పులకించారు. టిటిడి అత్యుత్సాహం, ముందుగానే రద్దీని ఊహించి ప్రకటనలు చేయడంతో చాలావరకు భక్తులు దర్శనానికి రావడానికి సాహసం చేయలేదు,క్యూలైన్లను, భక్తులను క్రమబద్ధీకరించడంతో ప్రశాంతంగా దర్శనాలు చేసుకునేలా చూస్తున్నారు. ఎక్కడెక్కడి నుండో వచ్చిన భక్తులు దర్శనానంతరం ఆలయం ముందుకు చేరుకున్నారు. అందరూ గోవిందనామ ఉచ్చరణ చేసి అఖిలాండం వద్ద కర్పూర హారతులు పట్టారు.

## అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. 2026 నూతన ఆంగ్ల సంవత్సరం ముందు తిరుమలకు వచ్చిన ప్రముఖులు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణారెడ్డి, కర్నాటకమంత్రి మల్లికార్జున, ఎంపి డాక్టర్ ప్రభమల్లికార్జున, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి,చాంపియన్ చిత్రం బృందం రోషన్,మహేశ్, అనస్వరరాజన్, మాజీ ఎంపి లింగయ్య వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పటిష్ట వ్యూహం.. పక్కాప్రణాళికలతో ప్రశాంతంగా తిరుమల

### - వైకుంఠ ద్వార దర్శనాలకు భక్తులు సిద్ధం



**తిరుమల,డిసెంబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠఏకాదశి,ద్వాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనం కోసం జారీచేసిన ఆన్‌లైన్ టోకెన్లు పొందిన భక్తులు తిరుమలకు చేరుకోవడంతో అంతటా ప్రశాంతవాతావరణం నెలకొంది. సోమవారం రాత్రికి నేటి ఉదయం ఇడిప్ స్లాట్ టోకెన్లు ఉన్న భక్తులు చేరుకోవడంతో వారంతా వైకుంఠమ్ 2క్యూలైన్లోకి వెళ్ళారు. ఈ క్యూలైన్లను సోమవారం రాత్రి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ మురళీకృష్ణతో కలసి అనేక ప్రాంతాలను తనిఖీ చేశారు. భక్తులను నియంత్రించడమేగాక ప్రశాంతావాతావరణం నెలకొల్పారు. ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న సామాన్యభక్తులు తిరుమలకు భారీగా చేరుకున్నారు. సాయంత్రం 6గంటలకు వణికిస్తున్న చలికి సామాన్యభక్తులు గోవింద గోవింద నామంతో ఆలయం వద్ద అలంకరణలతో ముగ్ధులయ్యారు. తిరుమల,తిరుపతిలో పక్కావ్యూహంతో, పటిష్ట ప్రణాళికలతో టిటిడి అధికారులు,పోలీసు అధికారులు కసరత్తుతో వ్యూహాత్మకంగా కార్యాచరణ రూపొందించి , క్యూలైన్ల ఏర్పాటు, పోలీసు,టిటిడి విజిలెన్స్ సిబ్బంది నియామకంతో భక్తులకు సాఫీగా క్యూలైన్లోనికి చేరుకుంటున్నారు. ప్రవేశ,నిష్క్రమణ ద్వారాలను పటిష్టంగా నిర్వహించేలా చూస్తున్నారు. ఎక్కడా ఏ చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. ముందుగానే రద్దీని ఊహించి ప్రకటనలు చేయడంలో చాలావరకు భక్తులు ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకోలేక దర్శనానికి రావడానికి సాహసం చేయలేదనేది తెలుస్తోంది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తొలినుండి పక్కా వ్యూహంతో క్యూలైన్లను, భక్తులను క్రమబద్ధీకరించడంలో అంతా సాఫీగా నడుస్తోంది. విఐపిలు భారీగానే తరలిరావడంతో గదులు దొరకని భక్తులు ఆలయం ముందు భాగంలో, ప్రత్యేక షెడ్లలో వసతిపొందారు. చలికి కొంత ఇబ్బంది కలిగినా దేవదేవుని వైకుంఠద్వార దర్శనంతో మోక్షం కలుగుతుందని విశ్వాసం సడలలేదు.

## వైకుంఠ ఏకాదశిన చిన్నపిల్లలకు జియో ట్యాగ్

**తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా జియో ట్యాగ్ విధానం ద్వారా తప్పిపోయిన బాలుడు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా చిన్న పిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఉండేందుకు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుమలలో జియో ట్యాగ్ విధానం అమలు చేయడంతో పాటు, ప్రత్యేక అధికారులు,మహిళా సిబ్బందిని నియమించడం జరిగింది. ఈ క్రమంలో ఈరోజు తిరుమలలోని బేడిఆంజనేయస్వామి ఆలయం వద్ద దర్శనార్థం వచ్చిన కౌశిక్ (వయస్సు - 5 సంవత్సరాలు బాలుడు తప్పిపోయినట్లు తండ్రి వెంకటేష్, పెర్ణంబట్టు (తమిళనాడు రాష్ట్రం) పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తక్షణమే స్పందించి, బాలుడికి ముందుగా కట్టిన జియో ట్యాగ్ ఆధారంగా అతని స్థలాన్ని గుర్తించి, తల్లిదండ్రులకు అప్పగించారు.

# డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండికి 50 వినతులు: సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి, డిసెంబరు 29 ప్రభాతవార్త** ఎపిఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమం ద్వారా 50 వినతులు అందినట్లు ఆ సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను విన్నవించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో జాప్యం, విద్యుత్ లైన్ మార్పు, లో ఓల్టేజ్ సమస్య, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, బిల్లింగ్ తదితర సమస్యలు వీటిలో వున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, గుంటూరు
ఆర్.సి.నెం.54/దత్తత/డిసిపియు/2023, ప్రకటన తేది: 24.12.2025
ఈ దిగువ తెలిపిన 2 సం॥ వయస్సు గల ఈ బాలుని తేది: 18.12.2025న చెంచుపేట తెనాలి ప్రాంతం నందు విడిచిపెట్టి ఉన్నారు. ప్రస్తుతం ఈ బాలుడు శిశు గృహ, గుంటూరు నందు ఆశ్రయము పొందుచున్నారు. కావున ఈ బాలుకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 30 రోజులలోపు బాలుడును తిరిగి పొందుటకు తగిన రుజువులతో దిగువ సంతకముదారుని సంప్రదించవలెను. లేని యెడల, ఈ పాపను అనాథగా ధ్రువీకరించుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత ఇవ్వబడును. ఫోన్ నెం.8919162918/8919162989.



పేరు : ఆదిత్య

సం/- జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి, గుంటూరు
DIPR.No.18558/CL/Advt/1/1/2022-23, తేది: 29.12.2025

AMARAVATI GROWTH AND INFRASTRUCTURE CORPORATION LTD.
Project Office, Rayapudi, Amaravati, AP - 522 237

Employment Notification No.2/2025, Dt. 29.12.2025

Notification is hereby issued for engagement of services in AGICL, Amaravati on contract basis. Online application is available in the APCRDA & AGICL website in careers tab and can be submitted from dt.30.12.2025 to dt.18.01.2026. For further details, please visit https://crda.ap.gov.in & www.agicl.org

| Sl. No | Name of the Post | Nos |
|---|---|---|
| 1 | Chief Financial Officer | 1 |
| 2 | Company Secretary | 1 |
| 3 | Chief Business Officer | 1 |
| 4 | Investment Lead | 1 |
| 5 | Sr. Executives- Investment Promotion | 2 |
| 6 | Executive- Investment Promotion | 2 |
| 7 | Finance Expert | 1 |
| 8 | PPP Expert | 1 |
| 9 | Manager Marketing | 1 |
| 10 | Sr. Exe (Content writer, Advertisement and Communication - PR) | 3 |

Sd/- Managing Director, AGICL, Amaravati.

వార్త

వినడంలో మనిషి తొందరపడాలి. కానీ మాట్లాడటంలో తొందర పడకూడదు. అపార్థం చేసుకోవడంలో అసలు త్వరపడకూడదు.

-జేమ్స్ జ్యాడిత్

# మేధో వలసలను ఆపలేమా!

కొందర్ని తమ దేశం బహిష్కరించవచ్చు. ఒక దేశాన్ని కొందరు తృణీకరించవచ్చు. కానీ మేధస్సు లేమితనం మందకొడి జనం ఉన్నంత కాలం ఆయా దేశాలు మన జాలవు. ఇలాంటివి గుర్తించిన పాలకులు మాత్రం ఇతర దేశాల నుంచి మేధావులను తెచ్చుకుంటుంటాయి. ప్రపంచంలో ఈ అంశాలపై చిత్ర విచిత్రమైన పరిస్థితులు దాపురించాయి. తాజాగా పాకిస్థాన్ నుంచి మేధో వలస ప్రారంభమైంది. తాజా అంశాలను పరిశీలిస్తే పాకిస్థాన్ నుంచి మేధావులు తమ సొంత దేశాలకుతిరుగు ప్రయాణంలో ఉన్నారు. ఆ దేశంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ తీరు తెన్నులను బేరీజు వేసుకుని డాక్టర్లు, ఇంజినీర్లు, అక్కౌంటెంట్లు అక్కడ ఉండలేక వేరే దేశాలకు లేదా తమ సొంత దేశాలకు వెళ్తున్నారన్న సమాచారం లభించింది. గత రెండేళ్లుగా చాపకింద నీరులా వలసలు ప్రారంభమయ్యాయి. ఫలానా కారణం అని చెప్పకుండా మంచి ఆఫర్‌లు వచ్చాయనో, మానసికంగా అక్కడ ఉండలేకపోతున్నామనే భావనతో బయటికి వచ్చేస్తున్నారు. ఇంటి బెంగ మరి కొందరికి. పాకిస్థాన్‌లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం, రాజకీయ అస్థిరత, భవితపై అపనమ్మకంతో 'పాక్'కు స్వస్తి చెబుతున్నాయి. గత రెండేళ్ల కాలంలో పాకిస్థాన్ నుంచి ఐదువేల మందికి పైగా డాక్టర్లు, 11వేల మంది ఇంజినీర్లు, 13వేల మంది అక్కౌంటెంట్లు తరలివెళ్లిపోయారు. మేధస్సు కలిగిన విదేశీయులను మాత్రమే అమెరికా ఉంచుకోవాలనుకుంటోంది. అలాంటి సుగుణాలేమీ లేని వారిని నజరానాలు ఇచ్చి మరీ పంపేస్తోంది. కాగా పాక్ నుంచి ఖాళీ చేస్తున్న మేధో యువత కారణంగా దేశ భవిత ప్రశ్నార్థకమవుతోంది. వీటితోపాటు సౌదీ అరేబియా సంగతి చూద్దాం. ఈ యేడాది అత్యధికంగా భారతీయులను స్వదేశానికి డిపోర్ట్ చేసిన ఘనత ఆదేశానిది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ఇటీవల రాజ్యసభకు సమర్పించిన నివేదిక ఎన్నో సంచలన వివరాలను బయటపెట్టింది. 2025లో ప్రపంచ చిత్రపటంలోని 81 దేశాలు దాదాపు 24,600 మందిభారతీయులను ఇంటికి పంపేసింది. బతిమాలో, బామాలో హెచ్చరించో బెదిరించో అన్నది ఇక్కడ అప్రస్తుతం. సౌదీ అరేబియా నుంచి 11 వేల మంది భారతీయులు ఏమయితేనేం వెనక్కి వచ్చేసారు. అమెరికా నుంచి డిపోర్ట్ అయిన భారతీయులు 3,800మంది. అందరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే కాదు, విద్యార్థులు ప్రైవేట్ ఉద్యోగులూ ఉన్నారు. సైబర్ ముఠాలతో సంబంధముండి కేసుల్లో చిక్కుకున్న 1,469 మందిని నిర్దాక్షిణ్యంగా భారత్‌కు పంపేసింది. వీరిలో ఎక్కువమంది తెలుగువారే ఉండటం దురదృష్టకరం. వీసా కాలపరిమితి తీరడం, లేదా పొడిగింపు అనుమతి, వెసులుబాటుల్లేక, అనధికార ఉద్యోగాలు చేస్తూ దొరికి పోయిన వారు స్వగ్రామాలకు తిరిగి రావాల్సి వచ్చింది. గల్ఫ్‌దేశాల నుంచి ఇలా వచ్చిన వారిలో ఎక్కువమంది విద్యార్థులు. ఈ యేడాది యుకె 170 మందిని, ఆస్ట్రేలియా 114 మంది, రష్యా 82 మంది, అమెరికా 45 మంది భారతీయుల్ని మాత్రమే భారత్‌కు పంపేసింది. కానీ 'డాలర్ డ్రీమ్స్'లో పడి దొడ్డిదారిన ఆయా దేశాల్లోకి వెళ్లిన వారికి తిప్పలు తప్పడంలేదు. ఇలాంటివి ఎవరూ ప్రోత్సహించకూడదు. ఇటీవల అమెరికాఅధ్యక్షుడు భారతీయుల్ని వెనక్కి పంపిన విధానంలో భారతీయులు ఆక్రోశం చెందారు. అక్రమ వలసలపై కఠిన చర్యల కారణంగా తమ ఉనికిని బయటకు తెలియకుండా కాలక్షేపం చేసినవారు కూడా అమెరికా విదేశాంగ శాఖకు దొరికిపోయారు. ప్రత్యేక సైనిక విమానంలో 'డిపోర్టు'చేసింది. కొన్ని సందర్భాల్లో వలసదారులు కాళ్లకు సంకెళ్లు తప్పలేదు. అంత అమానవీయ పరిస్థితులలో బయటపడ్డారు. ఇంటిముఖం చూశారు. పాకిస్థాన్ మనకు దాయాది దేశమైనందున ఇటీవల పహల్గాం ఉగ్రవాదదాడి అనంతరం ఆ దేశం ఇతరత్రా భారత్ అనుకూల దేశాల నుంచే కాక దాదాపు ఎక్కువ దేశాలు పాక్‌ను పక్కన పెట్టాయి. ఆ దేశం ఆర్థిక చక్రం మందకొడిగా తిరుగుతోంది. ఎవరు ఎలాఆదుకున్నా గట్టెక్కే పరిస్థితి లేదు. ఇలాంటి స్థితిలో భారత్ పాక్‌ల మధ్య ఎలాంటిస్థాయి యుద్ధమొచ్చినా పాకిస్థాన్ ఏమవుతుందో అంచనా చేయగలిగిన మేధావులే వలస వెళ్లిపోతున్నారు. దీనివలన పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ముప్పు తప్పదనే అంచనాలున్నాయి. ఈ వలసలతో ఆరోగ్యం, ఇంజినీరింగ్ ఫైనాన్స్ వంటి కీలక రంగాలు బాగా దెబ్బతిన్నాయి. పాక్ ఆర్మీ చీఫ్ భారత్‌పైచిందులేస్తూ వ్యవహరిస్తున్న తీరు కూడా అక్కడ మనుగడ సాగిస్తున్న మేధావులలో ఆగ్రహం వ్యక్తమైంది. రాబోయేకాలంలో అక్కడి పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించుకుని వల సల బాటపట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్రీలాన్సింగ్ హబ్‌గా గుర్తింపు పొందిన పాకిస్థాన్ తరచుగా జరిగే ఇంటర్నెట్ షట్‌డౌన్‌ల కారణంగా యేటా 1.62 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. దాంతో దాదాపు 23.7 లక్షల ఫ్రీలాన్సింగ్ ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి. ముఖ్యంగా వైట్‌కాలర్ ఉద్యోగుల నుంచి భవిష్యత్ కోసం పాకిస్థాన్‌ను వీడాలని నిర్ణయించుకున్నారు. ఒకానొక దశలో ఈ వలసలపై వ్యాఖ్యానిస్తూ పాక్ ఆర్మీచీఫ్ ఆర్మీజనరల్ ఆఫ్ పాకిస్థాన్ మునీర్ వ్యాఖ్యలు ఎంతోవ్యంగ్యంగా వినవస్తుతున్నాయి. ఈ బ్రెయిన్ డ్రెయిన్‌ను అంతర్జాతీయ సమాజానికి పాక్ఇస్తున్న బహుమతి అనే ధోరణిలో 'బ్రెయిన్ డ్రెయిన్'గా అభివర్ణిస్తుంటే మేధావి వర్గాలు మునీర్ అహంభావపు మాటల్ని నిరసిస్తున్నారు. కొసమెరుపు ఏమిటంటే పాక్ నుంచి వైట్‌కాలర్, అసంఘటిత నైపుణ్య కార్మికులతోపాటు బిచ్చగాళ్లు కూడా ఆ దేశంలో ఉండటానికి ఇష్టపడటం లేదు.

పూలకు సూర్యకాంతి ఎంత ముఖ్యమో, మానవాళికి చిరునవ్వు అంతముఖ్యం.



ఎడిసన్

ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పనిసరిగా నిరాశకు గురవుతారు.




జియోర్జ్ ఎలియట్

# భార్యలకు పదవులు, భర్తలకు అధికారాలు!

*గత మూడు పర్యాలుగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ కొనసాగుతుండగా, గతంలో సుచేతా కృపాలాని, షీలాదీక్షిత్, మాయావతి, జయలలిత, వసుంధర రాజే, ఉమాభారతి, రబ్రీదేవి, ఆనందిబెన్ పటేల్ ఇలా మహిళామణులెందరో వివిధరాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అంతెందుకు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సైతం సీతక్క,కొండా సురేఖ మంత్రులుగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే విభిన్నరంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరో ఉన్నారు. ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టిసారించి, స్వతహాగా నిర్ణయాలు తీసుకుంటూ పాలకరంగంలో రాణించినమాట వాస్తవం గాదా! కానీ గ్రామాలలోకి వచ్చేసరికి ఎక్కువశాతం వారినీ స్వంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఇవ్వకపోవడమనేది దేనికి నిదర్శనమో అంతుపట్టని ప్రశ్నగా మిగిలిపోతుంది. పుట్టుకతోనే ఎవరు అన్నీ నేర్చుకోరు. క్రమంగా అర్థమవుతుంటాయి. వారికి ఆ స్వేచ్ఛనిస్తే రాణిస్తారనడంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. రాజ్యాంగం పరంగా ఎవరి హక్కులను కాలరాయకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతిఒక్కరిపైఉన్నది. ఇకనైనా మార్పురావాలి.*

డా.పోలం సైదులు

గ్రామపంచాయతీలకు సర్పంచ్ నియామకాలు జరిగిపోయాయి. డిసెంబర్ 22న అధికారికంగా ప్రమాణస్వీకారాలుచేసి గ్రామ నూతన పాలకుల కొలువుదీరారు. 1992లో 73వ రాజ్యాంగ సవరణ, ఆర్టికల్ 243డి ప్రకారం స్థానిక సంస్థల్లో మహిళలకు33శాతం రిజర్వేషన్ కల్పించగా, దానిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నివిభాగాల్లో మహిళా రిజర్వేషన్ 50శాతానికి పెంచి అమలు చేస్తున్నారు. దీని వల్ల సగంమంది మహిళలు గ్రామపంచాయతీలకు నాయకత్వం వహిస్తున్నారు. అందులో భాగంగా తెలంగాణలో మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో 6వేలకుపైగా మహిళలు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. అందులో జనరల్ స్థానాలలో 2446, బీసీ మహిళల స్థానాలు 942, ఎస్సీ మహిళల స్థానాలు 908, ఎస్టీ మహిళలు 1434 స్థానాలు పొందగా, అందులో అత్యధికంగా నల్గొండజిల్లాలో 404 మహిళా సర్పంచ్ స్థానాలుండడం గమనార్హం. పూర్వం ఆడవారంటే వంటింటికే పరిమితం, వారిపై చులకన భావన ఉండేది. అలాగే ఆడశిశువులను కనడానికి, చదివించడానికి శ్రద్ధ వహించేవారుకాదు. అలాంటి వివక్షత నుండి కాలక్రమేణా వచ్చిన మార్పుల వలన నేడు మహిళలు అన్నిరంగాలలో పురుషులతో సమానంగా అవకాశాలు పొందుతున్నప్పటికి ఇంకా అక్కడక్కడా కొంత వివక్షతకు గురవుతున్నారనడంలో నిజం లేకపోలేదు. ఆనాడు భారతీయ మెదటి మహిళా అధ్యాపకురాలుగా పేరుగాంచిన సావిత్రిబాయి పూలే మొదలుకొని, నేటి వాస్తవిక సమాజంలో ఎందరో మహమణుల కృషి ఫలితంగా నేడు వారికంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకోవడమే గాకుండా 'మాకెవరుసాటి మాకు మేమేసాటి' అనేలా మగవారుచేసే ప్రతిపనిని చేస్తూ నిరూపిస్తున్న తరుణం. ఒక్కరంగంలో కాకుండా ప్రతిరంగంలోకి ప్రవేశించి మహిళసత్తా అంటే ఏంటోనని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఆదర్శమహిళలెందరో ఉన్నారు. అలాగే సాహిత్యరంగంలో సైతం ఎందరో మహిళలు ఎన్నో రచనలు చేస్తూ దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అందులో భాగంగా ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకుంటున్న దాఖలాలున్నాయి. ఇవియే కాకుండా విభిన్నరంగాలలో మహిళామణులు తమకంటూ ఒకస్థానాన్ని ఏర్పరచుకొని మేముసైతం అనిచెప్పే సందర్భంలో ప్రస్తుత మహిళలోకమున్నది. ప్రత్యేకంగా పాలకవర్గంలో మహిళామూర్తులు ఆదర్శవంతమైన పాలన గావించి తమ ధైర్యసాహసాలను చెప్పకనే చెప్పడం జరిగింది. అలాంటి సందర్భంలో గ్రామీణప్రాంతాలలో దానికి విరుద్ధంగా జరుగుతుందని చెప్పడంలో ఎలాంటి అబద్ధం లేదు. స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ల కారణంగా ఎన్నికైన మహిళా వార్డుమెంబర్లు, సర్పంచులు, రాజకీయ నాయకులు అవకాశం రాకపోవడంతో వారిభార్యలను, తల్లులను ఎన్నికల బరిలో దిగబెట్టి, ఆయా స్థానాలను చేజిక్కించుకోవడం జరిగింది. కానీ వారిని కేవలం సంతకాలకే పరిమితం చేసి, వారిస్థానాలలో భార్యచాటు భర్తలా అధికారాలను చెలాయించడం జరుగుతుందంటే మహిళలకు మగవారిచ్చే గౌరవం ఏపాటిదో తెలియకనే తెలుస్తుంది. కార్యాలయాలలో ఎన్నికకాబడిన మహిళామణులున్నా కూడా ఏదైనా అవసర నిమిత్తం వెళ్లితే, ముందుగా వారిభర్తను లేదా కుమారుడిని కలిసి విషయంచెప్పి అనుమతి తీసుకుంటేగానీ పనికానీ



పరిస్థితి దాపురించిందంటే అతిశయోక్తిలేదు. బయటి ప్రపంచానికి మగవారికి సమానంగా గౌరవిస్తున్నట్లు చట్టాలు చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో చేసేపని దేనికిసూచియో అర్థంకానీ పరిస్థితి. ఎందరో ఆదర్శ మహిళలు పోరాడి, రాజ్యాంగపరంగా వారికంటూ స్థానాలుండాలని పోరాడితే ఇలాంటి అవకాశాలు పొందడం జరిగింది. కానీ చివరికి అధికార చెలాయింపు, నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ వారికీ లేకపోవడమనేది బాధాకరం. ప్రస్తుత సమాజంలో చాలా కుటుంబాలు సుఖసంతోషాలతో ఉన్నదంటే కారణం ఆ కుటుంబ బాధ్యతలను మహిళామణులు లేదా భార్యభర్తలిద్దరు కలిసి చూసుకోవడ మనేది నగ్నసత్యం. అలాంటి తరుణంలో పూర్తిగా నిర్ణయ బాధ్యతలు వారికే ఇస్తే గ్రామాన్ని సైతం బాగుపరుస్తారు కదా! ఎందుకీ ఈ ఆడచాటు మగపెత్తనం?అనే అనుమానం కలగకమానదు. అంటే రాజ్యాంగ పరంగా వారికంటూ అవకాశాలిస్తూ, వాటిని మగవారు చేతులోకి తీసుకోవడం సరైనపద్ధతేనా? ప్రభుత్వాలు వీటిపైదృష్టి కేంద్రీకరించి సరైనచర్యలు తీసుకోని, వారికీ ప్రత్యేక శిక్షణలిస్తూ, స్వతహాగా నిర్ణయం తీసుకునేలా, వారితరుపున మగపెత్తనం లేకుండే విధంగా చర్యలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా వున్నది. ఇలాచేయని యెడల స్థానిక సంస్థలలో ఆడవారికి ప్రత్యేక రిజర్వేషన్స్ వలన ఎలాంటి ఫలితం లేదని గ్రహించాలి. కావున ఎన్నికలలో గెలిచిన మహిళలకు పూర్తిగా స్వేచ్ఛ ఉండేలా, వారిపై వారి కుటుంబ సభ్యుల నియంత్రణ లేకుండేలా, కార్యాలయాలలో ఆడచాటు మగపెత్తనం ఉండకుండా చర్యలు తీసుకుంటూ మహిళలకు వచ్చిన రిజర్వేషన్స్‌ను గౌరవిస్తూ, సహకరించే విధంగా ప్రభుత్వాలు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇంటికి దీపం ఇల్లాలు' అంటారు. ప్రస్తుతం అధికశాతం కుటుంబాలలో మహిళల నిర్ణయాలే శిరో ధార్యం. అలాంటి కుటుంబాలే అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయనడం సైతం జగమెరిగిన సత్యం. వారికి పూర్తి స్వేచ్ఛనిస్తే రుజువు చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతెందుకు దేశానికి ఇందిరాగాంధీ ప్రధానిగా పగ్గాలుచేపట్టి, ఒక మహిళా శక్తి ఏంటో నిరూపించలేదా? ప్రతిభా పాటిల్ దేశప్రథమ పౌరురాలు (రాష్ట్రపతి)గా విధులు నిర్వహిస్తే, ప్రస్తుతం ద్రౌపదిముర్ము విధులు నిర్వహించడంలేదా? గతంలో సుష్మాస్వరాజ్ ప్రధాన ప్రతిపక్షనేతగా పనిచేయ లేదా? నిర్మలా సీతారామన్ ప్రస్తుత దేశ ఆర్థికమంత్రిగా సేవలందించడం లేదా? గత మూడు పర్యాలుగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ కొనసాగుతుండగా, గతంలో సుచేతా కృపాలాని, షీలాదీక్షిత్, మాయావతి, జయలలిత, వసుంధర రాజే, ఉమాభారతి, రబ్రీదేవి, ఆనందిబెన్ పటేల్ ఇలా మహిళామణులెందరో వివిధరాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అంతెందుకు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సైతం సీతక్క, కొండా సురేఖ మంత్రులుగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే విభిన్నరంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరోఉన్నారు. ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టిసారించి, స్వతహాగా నిర్ణయాలు తీసుకుంటూ పాలకరంగంలో రాణించినమాట వాస్తవంగాదా! కానీ గ్రామాలలోకి వచ్చేసరికి ఎక్కువశాతం వారినీ సొంత నిర్ణయాలుతీసుకునే అవకాశం ఇవ్వకపోవడమనేది దేనికి నిదర్శనమో అంతుపట్టని ప్రశ్నగా మిగిలిపోతుంది. పుట్టుకతోనే ఎవరు అన్నీ నేర్చుకోరు. క్రమంగా అర్థమవుతుంటాయి. వారికీ ఆ స్వేచ్ఛనిస్తే రాణిస్తారనడంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. రాజ్యాంగం పరంగా ఎవరి హక్కులను కాలరాయ కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటుప్రతిఒక్కరిపైఉన్నది. ●

# పర్యావరణ పరిరక్షణ ఎన్నికల ప్రచారాస్త్రం కావాలి

మహమ్మద్ ఆరిఫ్

దేశ, రాష్ట్ర పాలకులు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ప్రత్యేకంగా సమ్మిట్‌లు నిర్వహిస్తూ ప్రపంచ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామిక వేత్తలతో ఉదారంగా వ్యవహరిస్తున్నారు. వందలు, వేల ఎకరాలు కేటాయిస్తున్నారు. అందుకోసం వ్యవసాయ భూములు, నివాస స్థలాలను సేకరించడమే కాకుండా అడవులనూ అప్పనంగా అప్పగించేస్తున్నారు. దీంతో పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతున్నది. అభివృద్ధి పర్యావరణ పరిరక్షణను సరిసమానంగా చూడకపోవడంతో ఈ పరిస్థితి ఉత్పన్నమవుతున్నది. పరిస్థితులు మరింత దిగజారుతుండడంతో ప్రజలు ఇప్పుడిప్పుడే మేల్కొంటున్నారు. అయితే అధికారంలోకి రావడానికి హామీల వరద పారించే జాతీయ, ప్రాంతీయ పార్టీలు పర్యావరణ పరిరక్షణను ఎన్నికల్లో ప్రధాన హామీగా ఎందుకు ప్రకటించడంలేదు అనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతున్నది. ప్రపంచ టాప్ టెన్ కాలుష్యనగరాల్లో ఐదు నుంచి ఏడువరకు నగరాలు భారత దేశంలోనే ఉండడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఈ నగరాల్లో నమోదవుతున్న ఏక్యూఐ స్థాయిలు ప్రజారోగ్యానికి తీవ్రముప్పుగా పరిణమిస్తున్నాయి. పారిశ్రామిక కాలుష్యం వల్ల రాజస్థాన్‌లోని బివాడిలో 300 నుంచి 400 మధ్య ఏక్యూఐ నమోదు అవుతున్నది. దేశ రాజధాని ఢిల్లీలో అయితే శీతాకాలంలో ఏక్యూఐ 400నుంచి 500వరకు చేరుకుంటున్నది. వాహనాల పొగ, నిర్మాణ ధూళి, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే పొగమంచు ఆ నగర గాలిని ప్రమాదకరంగా మారుస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజియాబాద్, నోయిడా నగరాల్లో కూడా ఏక్యూఐ తరచూ 250 నుంచి 350 మధ్య ఉంటున్నది. హర్యానాలోని గురుగ్రామ్, ఫరీదాబాద్ నగరాల్లో వేగవంతమైన పట్టణీకరణ, పరిశ్రమల విస్తరణ కారణంగా ఏక్యూఐ 200 నుంచి 300 మధ్య కొనసాగుతున్నది. దీంతో ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నా.. పాలకులు తగినంత చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ప్రపంచంలోనే అతి పురాతన పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళి పర్వతాలపై కేంద్ర నిర్ణయాలు, వాటిని సుప్రీం కోర్టు ఆమోదించడం ఇటీవల తీవ్ర చర్చనీయాంశమైంది. ఆరావళి పర్వతాలు ఉత్తర భారతానికి ఊపిరితిత్తుల్లాంటివి. ఈ కొండలు రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ ప్రాంతాల్లో వాతావరణ సమతుల్యను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే గనుల తవ్వకాలు, నిర్మాణ ప్రాజెక్టుల పేరిట ఈ ప్రాంతంలో జరుగుతున్న మార్పులు పర్యావరణవేత్తలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పర్యావరణానికి జరుగుతున్న హానిని గుర్తించిన ప్రజలు రాజస్థాన్ లోని జైపూర్, ఉదయ్‌పూర్, హర్యానాలోని గురుగ్రామ్‌లో శాంతియుత నిరసనలు చేపట్టారు. ముఖ్యంగా జెన్ జీ (యువత) బయటకు వచ్చి నిరసనలు తెలపడమే కాకుండా సేవ్ ఆరావళి హ్యాష్ ట్యాగ్‌తో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంచేస్తూ నిరసన తెలుపుతున్నది. వాయు కాలుష్యం దేశవ్యాప్తంగా మహమ్మారిలా విస్తరిస్తున్నది. శ్వాసకోశ వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు, పిల్లల్లో అస్తమ కేసులు పెరుగుతున్నాయి. నగరాల్లో పాఠశాలలు మూసివేయాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. అయితే ఇవన్నీ ఎన్నికల రాజకీయాల్లో పెద్ద అంశాలుగా మారడం లేదు. రోడ్లు, వంతెనలు, పరిశ్రమల అభివృద్ధి గురించి పెద్ద హామీలు వినిపిస్తున్నాయే కానీ ఆ అభివృద్ధి వల్ల వచ్చే కాలుష్యాన్ని ఎలా నియంత్రిస్తామన్న స్పష్టమైన ప్రణాళికలు కనిపించడం లేదు. రైతు, ఉద్యోగం, కులం, మతం వంటి అంశాలు ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుండగా పర్యావరణం ప్రభావం చూపే అంశంగా రాజకీయ నేతలు భావించడం లేదు. పర్యావరణ పరిరక్షణ ఫలితాలు ఐదేళ్లలో కనిపించవు. అవి దీర్ఘకాలంలో మాత్రమే తెలుస్తాయి. అవి ప్రజలను ఎలా ప్రభావితం చేయగలుగుతాయి అనే ప్రశ్నలు రాజకీయ నాయకుల నుంచే వినిపిస్తున్నాయి. అందుకే ఐదేళ్లలో ఫలితం చూపించలేని హామీలపై రాజకీయ పార్టీలు ఆసక్తి చూపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎంత మందికి రుణమాఫీ చేస్తాం? ఎన్ని ఉచిత పథకాలు ఇస్తాం? ఏకులానికి ఎంత రిజర్వేషన్ కల్పిస్తాం? అనేఅంశాలపై ఉన్న శ్రద్ధ, మీ పిల్లలకు స్వచ్ఛమైన గాలిని, కలుషితం లేని నీటిని అందిస్తాం అనే అంశాలు రాజకీయ పార్టీలకు, నాయకులకు కనిపించడంలేదు. అయితే ఐదేళ్ల కాలపరిమితితో ఆలోచించే నేతలకు దీర్ఘకాలిక దృష్టి లేకపోవడం అసలు సమస్య. అంతేకాకుండా పారిశ్రామికవేత్తల విరాళాలపై నడిచే రాజకీయ వ్యవస్థ. పర్యావరణ చట్టాలను కఠినతరం చేయడానికి వెనకాడుతున్నది. ప్రజల డిమాండ్లలో మార్పు వస్తేనే.. రాజకీయ పార్టీల ప్రాధాన్యతల్లో మార్పు వస్తుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రణాళికలతో కూడిన స్పష్టమైన హామీలు ఇచ్చే నేతలు, పార్టీలకు ప్రజలు మద్దతు తెలిపితే రాజకీయ పార్టీలు, నాయకుల్లోనూ మార్పు వచ్చే అవకాశముంటుంది. తద్వారా పర్యావరణ పరిరక్షణ జరిగి.. భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుంది. ఓటర్లు ప్రశ్నిస్తేనే రాజకీయాలు మారుతాయి. అయితే ఆ మార్పు ఆలస్యమైతే దాని మూల్యం దేశంమొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అయితే అభివృద్ధి, పర్యావరణం రెండూ పరస్పర విరుద్ధమైనవి కావని రాజకీయ వ్యవస్థ గ్రహించాల్సిన అవసరముంది. ●

# ప్రజావాక్కు



## సమన్వయమే సుసంపన్న పాలన

ప్రధాన కార్యదర్శుల సమావేశాన్ని ప్రధానమంత్రి ఆలోచనాత్మకమైనదిగా, దిశానిర్దేశకంగా ప్రశంసించడం దేశ పరిపాలనా వ్యవస్థలో సహకార సమాఖ్య భావన ఎంత కీలకమోమరోసారి స్పష్టంచేసింది. కేంద్రం-రాష్ట్రాల మధ్య బలమైన అనుసంధానం ఉన్నప్పుడే పాలన ఫలప్రదంగా ఉంటుందన్న సత్యాన్ని ఈ సమావేశం ప్రతిబింబించింది. ప్రధాన కార్యదర్శులు రాష్ట్రపరిపాలనకు మెదడు లాంటవారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించే విధానాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లే బాధ్యత వారిపైనే ఉంటుంది. ఈ నేపథ్యంలో వారితో నేరుగా సంభాషణ జరపడం ద్వారా, కేంద్రంఆదేశాలకే పరిమితంకాకుండా, భాగస్వామ్య పాలన వైపు అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. సమావేశాల్లో పాలనా సంస్కరణలు, సేవల సమర్థ పంపిణీ, పరిపాలనా సామర్థ్యం వృద్ధి వంటి అంశాలపై జరిగిన చర్చలు కాలానికి తగినవే.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి

తెలుగు రాష్ట్రాలప్రభుత్వాలు ప్రయాణికుల రక్షణకై చొరవ తీసుకుని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలను నిరంతరము పర్యవేక్షిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న వాహనాలపై చర్యలు తీసుకుని ఫిట్నెస్ లేని వాహనాలు రోడ్లపైకి రాకుండా చూడాలి. ఈ మధ్య రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. ప్రభుత్వాలు రోడ్డుప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు తనిఖీలు చేపటాలి. ట్రాఫిక్ నియమ నిబంధనలను అతిక్రమిస్తున్నప్రైవేటుట్రావెల్స్ యాజమాన్యలను కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వాలు సురక్షి త రవాణాకై రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలి.

- కె.రామకృష్ణ, నల్గొండజిల్లా

## వైభవం రావాలి !

దేశవ్యాప్తంగా 2024 -25 విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని ప్రభుత్వ పాఠశాలలు 5149 ఉన్నట్లు, వీటిలో అత్యధికంగా తెలంగాణాలోనే 2081 ఉన్నట్లుగా కేంద్ర విద్యాశాఖ ఇటీవల పార్లమెంటుకు సమర్పించిన ఓ నివేదికలో పేర్కొంది. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలకు వైభవం వచ్చేలా చేయాలి.

- మా. శ్రీ. రాజు, పాల్వంచ

## న్యూ ఇయర్ వేడుకలలో అప్రమత్తంగా ఉండాలి

యువత డిసెంబర్ 31రాత్రి సంబరాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 2025లో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 2026 నూతన సంవత్సరంలోకి కొత్త ఆశలతో అడుగు పెట్టాలని యువత ఆశిస్తూ నూతన ఉత్సాహంతో సంబరాలు చేసుకుంటారు. సంబరాల సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలి. అక్కడక్కడ మద్యం మత్తులో ఘర్షణలు పడే అవకాశాలు ఉంటాయి. వీటన్నిటిని దృష్టిలోపెట్టుకుని యువత బాధ్యతగా శాంతియుతంగా సంబరాలు చేసుకోవాలి. సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలు ప్రశాంతంగా వేడుకలు జరుపుకునేలా చూడాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## ఉపాధి హామీ స్ఫూర్తి పోకూడదు

సామ్రాజ్యవాద విధానం అవలంబించే నేటి ప్రపంచంలో చుక్కానిలా తీసుకొచ్చిన ఉపాధిహామీ స్ఫూర్తి పోకూడదు అంటే తెలంగాణ లాంటి రాష్ట్రాలుడ్యూరబుల్ అస్సెట్స్ మీద దృష్టి పెట్టాలి. పండ్ల తోటలు మీద దృష్టి పెట్టాలి. తెలంగాణలో పండ్ల తోటల వృద్ధి, కురగాయాల తోటలు అభివృద్ధి చేయాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఏ లక్ష్యం తొని అయితే ఉపాధి హామీ ప్రవేశ పెట్టబడిందో ఆ లక్ష్యం చేరాలి. ఇప్పుడు రాష్ట్రాలు చేయాల్సింది ఏమిటి సంక్షేమం పేరుతో అప్పులు తెచ్చి పప్పు బెల్లంలాగా పంచకుండా 40 శాతం నిధులు కేటాయించి పలవంతమైన ఉపాధి హామీ తెలంగాణలో సాధ్యం అని చూపాలి. ఇలా చేయడం వల్ల రైతులు లేదా కూలీల జీవన ప్రమాణ స్థాయిలు పెంచవచ్చు..

- భారత అవినాష్, జనగామ

## పెరుగుతున్న వాయు కాలుష్యం

దేశంలో మహా నగరాలు వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుని ఉన్నాయి. దేశరాజధాని అందులో ప్రధానంగా ఉంది. పౌరులు తమ సొంత జీవన ప్రదేశాలను విడిచి వెళ్లలేరు. నివారణ చర్యలుకాగితాలమీదే ఉన్నంతకాలం వ్యక్తులబాధ్యత ,ఇంగితం ఉండదు. ప్రకృతి రక్షణ, అవసరాల నియంత్రణ మరచిపోతే తెలియకుండానే హానికర వాయువులు ప్రవేశించి వింత వ్యాధులు ప్రబలి, వైద్యానికి నోచుకొని దుస్తితి వస్తుంది. ఇది ఏ రీతిలో మనిషికి గొప్పతనం. అభివృద్ధి చేసే దిశలో ఏ రంగమైన దాని ప్రతికూలతలు సమాంతరంగా చూడాల్సిందే. ఈ విషయంలో ఆచరణ వివక్ష రహితంగా ఆదేశాలు ఉండాలి.

- బి. మేఘనాదం, విశాఖపట్నం

మన వి ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆరావళి శ్రేణిని రక్షించే దిశగా కేంద్రం

డా.ఎ. భాగ్యరాజ్

భూమి చరిత్రకే సాక్ష్యం ఆరావళి పర్వత శ్రేణులు. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన పర్వత వ్యవస్థలలో ఒకటి. హిమాలయాలకన్నా పురాతనమైనవి ఆరావళి పర్వతాలని సుమారు 250 కోట్ల ఏళ్ల క్రితం ఏర్పడ్డాయని చెబుతారు. ఇవి గుజరాత్‌లో ప్రారంభమై రాజస్థాన్, హర్యానా మీదుగా ఢిల్లీవరకు సుమారు 700కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. థార్ ఎడారిలోని ఇసుక తుఫానులు, ఎడారి విస్తరణ గంగా మైదాన ప్రాంతాలైన ఢిల్లీ, యూపి వ్యాపించకుండా ఇవి సహజ రక్షణ కవచంలా పనిచేస్తాయి. ఢిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతంలో అత్యధిక కాలుష్యం ఉన్నప్రాంతాలకు ఇవి 'గ్రీన్ లంగ్స్' లాంటవి. ఇవి గాలి నాణ్యతను పెంచడమే కాకుండా భూగర్భజల మట్టాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆరావళి శ్రేణి కేవలం సహజ అవరోధమే కాదు. వ్యవసాయం, జీవనోపాధికి మద్దతు ఇచ్చే చంబల్, సబర్మతి వంటి ప్రధాన నదులకు కూడా మూలం. ఈ పర్వతాలు రాగి, జింక్, సీసం, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మకరానా పాలరాయి వంటి ఖనిజాలకు నిలయం. తాజ్ మహల్ నిర్మాణానికి వాడిన రాయి కూడా ఇక్కడిదే. అందుకే మైనింగ్ మాఫియా దృష్టి ఈ పర్వతాలపై ఉంది. వాటిని కాపాడాల్సిన కేంద్రం రూల్స్ మార్చి మైనింగ్ మాఫియాకు సహకరిస్తోందన్న విమర్శలను ఎదుర్కొంటోంది. చుట్టుపక్కల ప్రాంతం కంటే కనీసం 200 మీటర్ల ఎత్తులో ఉన్న భూస్వరూపాలను మాత్రమే ఆరావళిలో భాగంగా పరిగణిస్తారని పేర్కొంటూ సుప్రీంకోర్టు నిర్వచనాన్ని ఆమోదించింది. దీనితో ప్రజల్లో వ్యతిరేకత రావడంతో కేంద్రప్రభుత్వం డిసెంబరు 24న ఆరావళి పర్యావరణ వ్యవస్థ దీర్ఘకాలిక రక్షణకు పర్వతశ్రేణిలో కొత్త మైనింగ్ లీజులను మంజూరు చేయడంపై పూర్తి నిషేధాన్ని ప్రకటించింది. ఆందోళనకు కారణాలు ప్రపంచంలోని అత్యంత పురాతనమైన పర్వతాల్లో తొంబై శాతం పర్వతాల కేటగిరీలోకి రావని అటవీశాఖ, కేంద్రం తేల్చేసింది. అక్కడ మైనింగ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా పర్యావరణవేత్తలు, కాంగ్రెస్ ఇతర పార్టీలు, అక్కడి ప్రజలుఆందోళన చేపట్టారు. సమాచారం వేగంగా తెలుసుకునే శక్తి, సోషల్ మీడియా ప్రభావం, ప్రశ్నించే ధైర్యం, అధికారాన్ని భయపడని తత్వం, ఈ తరం యువకులల్లోనేఉంది, అందుకే ఫలితం అందరి సహకారంతో కేంద్రం దిగివచ్చింది. సుప్రీం కోర్టుఎం.సి.మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2002) కేసు తీర్పు



లో ఆరవళి పర్వతవ్యవస్థ మొత్తం మైనింగ్కు పూర్తిగా నిషేధం అని చెప్పింది. 2009 తీర్పులో ఫరీదాబాద్- గురుగ్రామ్-మేవాట్ ప్రాంతాల్లో ఆరవళి శ్రేణిలో మైనింగ్ను పూర్తిగా నిషేధిస్తూ కోర్టు పర్యావరణ హానిని తీవ్రంగా ఖండించింది. అంటే చట్టం ప్రకారం ఆరవళి రక్షిత భూభాగం. కానీ గత నవంబర్ నెలలో ఆరావళి పరిరక్షణపై సుప్రీంకోర్టు వరుస విచారణలు చేపట్టింది. ఆరావళి ప్రాంతంలో అక్రమ మైనింగ్ను అరికట్టడంలో విఫలమైనందుకు రాజస్థాన్, హర్యానా ప్రభుత్వాలపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శాస్త్రీయంగా పర్వతాల సరిహద్దులు నిర్ధారించే వరకు కొత్త మైనింగ్ లీజులు ఇవ్వకూడదని స్పష్టంచేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తుఉంటే అది పర్వతం కాదు అనే వాదనను కోర్టు సమర్థిస్తూ, కొన్ని షరతులు పెట్టింది. పర్యావరణ సమతుల్యత దెబ్బతినేలా ఏ నిర్ణయం ఉండకూడదని చెప్పింది. మైనింగ్ వల్ల ఇప్పటికే మాయమైన 31 కొండల విషయంలో కోర్టు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆప్రాంతాల్లో తిరిగి అడవులను పెంచాలని ఆదేశించింది. ఆర్థిక ప్రయోజనాల కంటే పర్యావరణ రక్షణే ప్రాధాన్యతని, ఆరావళి ధ్వంసమైతే ఉత్తర భారత దేశానికి నీటి ఎద్దడి ఎడారీకరణ ముప్పు తప్పదని హెచ్చరించింది. కానీ ఈతీర్పు ప్రకృతికి విరుద్ధమైనది. చుట్టుపక్కల ప్రాంతం కంటే కనీసం 100మీటర్ల ఎత్తులో ఉన్న భూస్వరూపాలను మాత్రమే ఆరావళిలో భాగంగా పరిగణిస్తారని పేర్కొంటూ సుప్రీం కోర్టు ఇటీవల ఒక కొత్త నిర్వచనాన్ని ఆమోదించింది. కేంద్ర పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయంతో కూడిన ప్రయత్నాల ద్వారా దృఢమైన రక్షణలో ఉన్నాయని, ఇందులో అన్ని రాష్ట్రాలలో ఆరావళి పర్వత శ్రేణిపూర్తి శాస్త్రీయ మ్యాపింగ్, మైనింగ్ కార్యకలాపాలపై స్థూల స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా, రక్షిత ఆవాసాలు, జలవనరులు, పులుల కారిడార్లు వంటి పర్యావరణ సున్నితమైన ప్రాంతాలలో మైనింగ్ను కఠినంగా నిషేధించడం వంటివి ఉన్నాయని చెబుతోంది. పారిశ్రామికవేత్తలపైన ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేదు. ఆరావళి ప్రాంతం సున్నపురాయి, పాలరాయి, ఇసుకరాయి, రాగి, జింక్ టంగ్స్టన్ వంటి ఖనిజాలతో సమృద్ధిగా ఉంది. చారిత్రాత్మకంగా ఈ వనరులు ఈ ప్రాంతాన్ని ఒక మైనింగ్ కేంద్రంగా మార్చాయి. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలకు, నిర్మాణ అవసరాలకు దోహదపడింది. 1975 నుండి 2019 మధ్య రాజస్థాన్లోని ఆరావళి శ్రేణి కొండలలో 7.6 (5,772.7 చదరపు కిలోమీటర్లు) కోల్పోయింది, ఈ నష్టంలో గణనీయమైన భాగం అక్రమ క్వారీయింగ్ వల్లే జరిగింది. ఆరావళి పర్వతాలని కాపాడటం అంటే మన నీటిని కాపాడటం, మన ఊపిరిని కాపాడటం, భారతదేశ భవిష్యత్తును కాపాడటం, ఆరావళి పర్వతాలు కూలితే మనభవిష్యత్తు ప్రశ్నార్థక కమోతుంది. కేంద్ర ప్రభుత్వం తననిర్ణయాన్ని వెనక్కు తీసుకుని మైనింగ్ లీజుల అన్నింటిని రద్దు చేయడం హర్షించదగినది. ●

# గుంటూరు వార్త

## ఏఎన్‌యు పాలకులపై కట్టల కట్టలుగా పిర్యాదులు..!

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్29, (ప్రభాతవార్త): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులకు ఏఎన్‌యు పాలకులు మారారు. అప్పటి నుంచి ఒ అధికారి మాత్రం అంతా నాఇష్టం అన్నట్లు వ్యవహరిస్తుండటంతో విద్యాశాఖ మంత్రి పేషీకి



కట్టలు కట్టలుగా పిర్యాదులు వెళ్తున్నాయని వర్సిటీలో కొత్త చర్చ మొదలైంది. ఆయన టైం బాగుంది కనుక కొత్త వీసి ఇంకా బాధ్యతలు తీసుకోలేదు.ఒకవేళ కొత్త వీసి బాధ్యతలు తీసుకుని ఉంటే సదరు అధికారిని తొలగించేవారు. అయితే కొత్త వీసి బాధ్యతలు తీసుకోకపోవడంతో ఆయన ఇంకా పదవిలో కొనసాగుతున్నారని అనుకుంటున్నారు. పదవిలో ఉన్న కాలంలో చేసిన పనుల్లో కొన్ని నిబంధనలకు విరుద్ధంగా చేశారని అదినిన్ని కొందరు ప్రభుత్వానికి, మంత్రి కార్యాలయానికి తగిన ఆధారాలతో పిర్యాదులు చేశారని సమాచారం. ఏ టైంలో ఏది చేయకూడదో అది మాత్రమే చేస్తు ఆయన తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అందుకే తొలగించే అధికారుల్లో మొదటి అధికారి ఆయనే అనే సంకేతాలు వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఒ ప్రజా ప్రతినిధి సైతం ఆయన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వర్సిటీలో చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం మారిన వెంటనే తనకు పదవికావాలని అనేకమార్లు తిరిగిన సదరు అధికారి పదవి పొందిన మొదట్లో అనుకూలంగా ఉన్నా ఆ తరువాత మాత్రం తనకు ఆయనకు సంబంధంలేదనట్లు ప్రవర్తిస్తున్నారని తన సన్నిహితుల వద్ద చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం వర్సిటీలో ఆగురుకు పబ్లిక్ ఇంటలిజెన్స్ పనిలో ఉన్నట్లు తెలిసింది. వారు నిత్యం వర్సిటీలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలతోపాటు కొందరు అధికారులు తీసుకుంటున్న వివాదస్పద నిర్ణయాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, ఆ ప్రజా ప్రతినిధికి నివేదిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇదికాకుండా వర్సిటీ పనితీరుపై వివిధమాధ్యమాల్లో వారంలో ఏదో ఒక రోజు ప్రచారం జరుగుతూనే ఉంది. అధికారులు ఇలాగే పాలన చేస్తే 50ఏళ్ళ వర్సిటీకి చెడ్డపేరు వస్తుందనే భావనలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారు. ఈక్రమంలో సంబంధిత అధికారిపై వేటు వేసి పాలనను గాడిలో పెట్టాలనే ఆలోచన చేస్తున్నారు. ఏఎన్‌యు స్థితిగతులపై ప్రస్తుత విద్యామంత్రితో పాటు ఉన్నత విద్యాశాఖ కూడా దృష్టి సారించినట్లు తెలిసింది. సదరు ఉన్నత అధికారిని తొలగించి (రీకాల్) వెంటనే శాశ్వతమైన ఎంక్వయిరీ కూడా వేస్తారని వర్సిటీలో చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే నేనొక్కడినే పోను నాతో పాటు మరికొందరిని తీసుకుపోతా అన్నట్లు సదరు అధికారి ఆలోచన చేస్తున్నారని సమాచారం. ప్రభుత్వ పెద్దలు వర్సిటీ పాలన గాడిలో పెట్టేలా తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టాలని పలువురు కోరుతున్నారు.

## సముద్రంలో నాచు మొక్కల పెంపకం జిల్లాల విస్తారంగా చేపట్టాలి : బాపట్లజిల్లా కలెక్టర్

బావట్ల, డిసెంబర్29, ప్రభాతవార్త: సముద్రంలో నాచు మొక్కల పెంపకం జిల్లాల విస్తారంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మత్స్యశాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారులకు అదనపు ఆదాయం కల్పించే దిశగా ప్రభుత్వం నాచు మొక్కల పెంపకం ప్రాజెక్టును రాష్ట్రమంతా ప్రారంభిస్తోందని కలెక్టర్ చెప్పారు. తీర ప్రాంతాలలో మత్స్యకారులకు ఆదాయ వనరుగా మారుతుందన్నారు. దీంతో మత్స్యకారులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. యూనిట్ స్థాపనకు ప్రభుత్వమే నూరు శాతం రాయితీపై నిధులు కేటాయిస్తోందన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద 40శాతం రాయితీ కేంద్రం నుంచి లభిస్తుందన్నారు. మిగిలిన 60శాతం నిధులను గ్రీన్ క్లైమేట్ ఫండ్, అప్సడా ద్వారా లబ్ధిదారుడికి ఉచితంగా అందిస్తామన్నారు. తీర ప్రాంతంలోని లబ్ధిదారులు పరిపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 50 యూనిట్లు స్థాపించాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. చిన్నగంజాం మండలం ఏటిమెగ గ్రామంలో లబ్ధిదారులకు ఈ పథకాన్ని వర్తింపజేయడానికి అధికారికంగా ఆమోదిస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్కరికి రూ.16వేలు నగదు ఇస్తామన్నారు. మత్స్యకారులు తక్షణమే యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆదాయం పొందాలన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి గాలి దేవుడు,డీ ఆర్ డీ ఏ పీడీ లవన్న, కమిటీలోని వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## బేస్బాల్ పోటీల్లో ఏఎనీకు రెండోవ స్థానం




ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 29, ప్రభాతవార్త: ఏఎన్యు అంతర కళాశాలల బేస్బాల్ పోటీల్లో ఏఎన్యు వ్యాయామ కళాశాల జట్టు రన్నర్స్ గా నిలిచింది. చోడవరంలోని చేబ్రోలు హనుమయ్య ఫార్మశీ కళాశాలలో ఈనెల 27,28 తేదీలలో జరిగిన ఈ పోటీల్లో ఫైనల్ మ్యాచ్లో ఆర్వీఆర్ జెసి కళాశాల జట్టు ఏఎన్యు పై రెండు పరుగులతో గెలిచింది. రన్నర్స్ గా ట్రోఫీ గెలిచిన జట్టును కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ సందర్భంలో వ్యాయామ కళాశాల పరిశోధకులు యం.వినోద్, బి.అప్పల రాజులు పాల్గొన్నారు. కాగా వచ్చేనెల 2 నుంచి 6 వరకు పూణేలోని సావిత్రిభాయి పూలే యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా అంతర విశ్వవిద్యాలయాల బేస్ బాల్ మెన్ టోర్నమెంట్ కు ఎంపికైన ఎల్.గోపీ, కె. కొండరాజు, జె. సురేంద్ర కుమార్లకు శుభాకాంక్షలు తెలిపారు. జట్టుకు కోచ్ గా కె.ప్రసన్నకుమార్ వ్యవహరించనున్నారు.

## నేడు మంగళాద్రి నృసింహుని ముక్కోటి

# ఉత్తర ద్వార దర్శనం

మంగళగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త : మంగళగిరిలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 30వ తేదీ సోమవారం ఏకాదశి రోజు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి శ్రీ స్వామి వారు ఉభయ దేవేరుల సమేతంగా బంగారు గరుడ వాహనంపై ఉత్తర ద్వారంలో భక్తులకు కనువిందుగా దర్శనం ఇవ్వనున్నారు. ఇందుకోసం ఆలయ అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల దర్శనార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా అలంకరించారు. ఏకాదశి ఒక్క రోజునే సుమారు 30వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉందని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు.

**బంగారు దక్షిణావృత శంఖం**



వైకుంఠ ఏకాదశి రోజున బంగారు దక్షిణావృత శంఖంతో భక్తులకు తీర్థ ప్రసాదాన్ని పంపిణీ చేయడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. 1820వ సంవత్సరంలో తంజావూరు మహారాజు వారణాసి యాత్రలో భాగంగా మార్గమధ్యలోని



మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని బంగారు తొడుగు గల దక్షిణావృత శంఖాన్ని బహుకరించారు. ఆనాటి నుంచి ప్రతి ఏటా ముక్కోటి ఏకాదశి రోజున దక్షిణావృత శంఖంతో లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ శంఖం ద్వారానే భక్తులకు తీర్థం పంపిణీ చేస్తున్నారు. ఈ శంఖం నుంచి ఓంకార నాదం వినిపిస్తుందని భక్తులు చెబుతుంటారు. మంగళాద్రి క్షేత్రం లో 29వ

### రెండు రోజులపాటు బంగారు దక్షిణావృత శంకుతో తీర్థం



తేదీ సోమవారం రాత్రి జాగరణ సందర్భంగా భజనలు, అన్నమయ్య సంకీర్తనలు, పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. రాత్రి 8 గంటలకు శ్రీ స్వామి వారిని జగన్మోహిని అలంకారంలో అలంకరించి పుష్పక విమానంపై మంగళగిరి పుర విధుల్లో ఊరేగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత స్వామివారి తిరువంజనోత్సవం నిర్వహిస్తారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి స్వామి వారు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిస్తారు. అదేరోజు మధ్యాహ్నం స్వామి వారి గ్రామోత్సవం నిర్వహిస్తారు. భక్తులకు ఈనెల 30, 31 తేదీల్లో బంగారు దక్షిణావృత శంఖం చే తీర్థం ఇవ్వనున్నారు. ఓంకార నాదం వినిపించే ఈ బంగారు దక్షిణావృత శంఖం తీర్థం స్వీకరిస్తే గృహ, గ్రహ, ఇతి బాధలు, వ్యాధులు తొలగిపోవునని భక్తుల నమ్మకం.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ,పిల్లలకు, వృద్ధులకు క్యూలైన్లు ఏర్పాటు, అలాగే భక్తులకు క్యూలైన్లలో మజ్జిగ, మంచినీరు అందిస్తామని ఆలయ కార్యనిర్వాహణాధికారి కోగంటి సునీల్ కుమార్ తెలిపారు. సుమారు 30 వేల మంది భక్తులు స్వామి వారి దర్శనానికి రానున్నట్లు అంచనా వేస్తున్నారు.

**ఈ ఏడాది ముక్కోటికి ఆన్ లైన్ సేవలు :** ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి దర్శనార్థం ఆన్లైన్ సేవలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కో గంటి సునీల్ కుమార్ తెలిపారు. టికెట్ పొందదలచిన భక్తులు మొబైల్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఏపీ టెంపుల్స్ యాప్ డౌన్లోడ్ లేదా **www.aptemple.org** వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. ఆన్లైన్ టికెట్లను టైమ్ స్లాట్ ప్రకారం బుక్ చేసుకోవాలని, టికెట్ తో పాటు ఆధార్ కార్డ్ లేదా పాన్ కార్డు ఫోటో స్టాట్ కాపీలను దర్శనానికి వచ్చే సమయంలో వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు సెల్: 85001 49595 ను సంప్రదించాలని కోరారు.

## కనువిందు చేస్తున్న ధనుర్మాసోత్సవాలు

పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త: స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ సాక్షి భావనారాయణస్వామివారి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తున్నాయి. వేకువ జాము నుంచే



భక్తులు పెద్ద ఎత్తున దేవాలయాలకి వచ్చి శ్రీ గోదాదేవి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొంటున్నారు. తిరుప్పావై పాశురాలను పఠించి భక్తి ప్రపత్తులు చాటుకొంటున్నారు. భక్తులకు తీర్థప్రసాద గోష్ఠి జరుగుతుంది. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలోకి వేంచేపుచేసి పట్టణ పురవీధుల్లో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తున్నారు. శ్రీ గోదాదేవి అమ్మవారికి భక్తులు నారికేళాలు, కథలీఫలాలు సమర్పించి మొక్కులు తీర్చుకొంటున్నారు. అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ గ్రామోత్సవంలో పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కామేశ్వరమ్మ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని 30వ తేదీ వేకువజామున శ్రీ స్వామివారి ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## ప్రజలకు సమస్యలు పరిష్కరిస్తారనే నమ్మకాన్ని అధికారులు కల్పించాలి : మేయర్,కమిషనరు

గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 29 (ప్రభాతవార్త) : గుంటూరు నగర ప్రజలకు సమస్యలు చెప్పిన వెంటనే పరిష్కరిస్తారని నమ్మకాన్ని కార్పొరేషన్ అధికారులు







కల్పించాలని, అదేవిధంగా ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధిపతులు పాల్గొనాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సూచించారు. సోమవారం కార్పొరేషన్ లోని కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో, అదేవిధంగా తొలుత డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో మేయర్, కమిషనర్లు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను ఉన్నతాదికారుల దృష్టికి తీసుకొని వెళితే త్వరగా పరిష్కారం అవుతాయనే ఆశతో వస్తారని తెలిపారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సత్వర పరిష్కరిస్తారని నమ్మకాన్ని కలిగించాలని సూచించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డయల్ యువర్ కమిషనర్ కు 12 ఫిర్యాదులు వచ్చాయని, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 31 అర్జీలు వచ్చాయని వెల్లడించారు. ఈ ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

## నేర విశ్లేషణ వేదిక




గుంటూరు క్రైమ్ డిసెంబర్29 ప్రభాతవార్త:గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన "వార్షిక మీడియా సమావేశం" లో పాల్గొని, 2025 సంవత్సరానికి సంబంధించిన "నేర విశ్లేషణ నివేదికను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వివరించారు. 2025 సంవత్సరంలో గుంటూరు జిల్లా పోలీస్ పరిధిలో మొత్తం 8,937 పట్టదగిన నేరాలు నమోదు కాగా, 2024లో ఇవి 10,252 గా ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే 13 ,రోడ్డు ప్రమాద మరణాలు 25 తగ్గింపుగా చేసినట్లు ఎస్పీ తెలిపారు.గంజాయి, గంజాయి మాదకద్రవ్యాల పై 91 విదిశీళీ కేసులు నమోదు,2021కిలోలకు పైగా స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.2024లో 1,054 కేసులు నమోదు కాగా, 2025లో 1,090 కేసులు నమోదయ్యాయి. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను అదుపులోకి తీసుకొని, రూ.11.88 కోట్ల విలువైన ఆస్తి రికవరీ చేయడమే కాకుండా, గత సంవత్సరాల కేసులకు సంబంధించిన 176 కేసుల్లో బాధితులకు ఆస్తి తిరిగి అందజేయడం జరిగింది.4.ముఖ్యమైన కేసుల చేధింపు: సాంకేతిక పరిజ్ఞానం, దిదిగిజు ఫుటేజ్, డిజిటల్ ఆధారాల సహాయంతో బంగారు దోపిడీ, వరుస చోరీలు, హత్యలు, వృద్ధ మహిళల హత్యలు, ట్రాన్స్‌జెండర్ హత్య, ఆన్‌లైన్ బెట్టింగ్, సైబర్ మోసాలు వంటి అత్యంత క్లిష్టమైన కేసులను సమర్థవంతంగా చేధించి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది.5.అత్యాచారం కేసులు: 2025 సంవత్సరంలో 76 అత్యాచారం కేసులు నమోదు కాగా, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 6 తగ్గుదల. ఈ కేసుల్లో ఎక్కువ శాతం ప్రేమ వ్యవహారాలకు సంబంధించిన టెక్నికల్ రేప్ కేసులుగా గుర్తించబడినవి.6.రోడ్డు ప్రమాదాలు.2025లో రోడ్డు ప్రమాద మరణాలు 322గా నమోదై, 2024లోని 429 కేసులతో పోలిస్తే 25 తగ్గుదల సాధ్యమైంది. ప్రమాదాలు కూడా 7 తగ్గాయి, ఇది ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మరియు అవగాహన కార్యక్రమాల ఫలితం.7.సైబర్ నేరాలు: 2025లో 102 సైబర్ కేసులు నమోదు కాగా, 2024తో పోలిస్తే 10 తగ్గాయి. బాధితుల నుండి పోయిన రూ.1.47 కోట్లకు పైగా నగదును త్వరితగతిన రివర్ట్ చేయించి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు.8.శిక్ష పడిన కేసులు 2025లో 9,214 కేసుల విచారణ పూర్తి కాగా, వాటిలో 3,997 కేసుల్లో శిక్షలు పడినవి. గత సంవత్సరంతో పోలిస్తే ఇది గణనీయమైన పురోగతి. గంజాయి కేసుల్లో కూడా శిక్షలు ఖరారయ్యాయన్నారు.9.లోక్ అదాలత్ కేసులు: 2025లో 7,634 కేసులు డిస్పోజల్ చేయబడినవి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 40 కంటే ఎక్కువ. రాష్ట్ర స్థాయిలో అత్యధిక లోక్ అదాలత్ డిస్పోజల్ సాధించిన జిల్లాగా గుంటూరు జిల్లా నిలిచింది.10.ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు: విదిశీళీ, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, నిచలాన్ కేసుల్లో కఠిన చర్యలు తీసుకొని భారీ మొత్తంలో మత్తు పదార్థాలు, వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై రూ.3.47 కోట్ల చలానా వసూలు చేయబడింది.11.కొత్త కార్యక్రమాలు సంకల్పం", "సేఫ్ క్యాంపస్ జోన్", పల్లె నిద్ర, నాకాబంది వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నేర నిరోధక అవగాహన పెంచబడింది.శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న 11 మంది రౌడీలను శి కింద నిర్బంధించేందుకు చర్యలు తీసుకున్నారు.13.డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ద్వారా జూదం, వేశ్యాగృహాలు, గంజాయి, అక్రమ రవాణా తదితర నేరాలపై 65 కేసులు నమోదు చేసి, 307 మందిని అరెస్ట్ చేసి, రూ.46.21 లక్షల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.14.రౌడీ షీటర్లు: జిల్లాలో ఉన్న 1,458 రౌడీ షీటర్లలో, చురుకుగా ఉన్న 955 మందిపై నిరంతర నిఘా, మిగిలిన వారిని కనిపెట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది.15.శిక్షల సారాంశం: ఈ సంవత్సరంలో జీవిత ఖైదు, 20 సంవత్సరాలు, 10 సంవత్సరాలు, 7 సంవత్సరాల శిక్షలతో పాటు గంజాయి కేసుల్లో 5 శిక్షలు ఖరారయ్యాయన్నారు.ఈ సంవత్సరంలో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని, రాబోయే సంవత్సరంలో కూడా సమర్థవంతమైన పోలీసింగ్ తో ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందించడానికి మా గుంటూరు జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది కృషి చేస్తారని వెల్లడించారు. సమాజములో ఉన్న సమస్యలను, లోపాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటిని పరిష్కరించడంలో, అదే విధంగా అధికారులు చేపట్టిన పనులను, ప్రజోపకార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో కూడా మీడియా వారి పాత్ర ఎంతో కీలకమైనది.ఈ సంవత్సరంలో గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరపున చేపట్టిన చర్యలను, మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు, పోలీస్ వారికి సహకరించినందుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తోపాటు జిల్లా అదనపు ఎస్పీలు బిజు రమణమూర్తి(అడ్మిన్),ఏ. హనుమంతు(తిళి), ఎస్బి డీఎస్పీ గొట్టిపాటి. శ్రీనివాసులు,ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్, సీఐ నరసింహారావు, వెల్ఫేర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి

- -భక్తుల తాకిడికి తగ్గట్లుగా ఏర్పాట్లు
- -ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేవిధంగా దేవాలయానికి అలంకరింపు
- -భక్తులు క్యూ పద్ధతి పాటించి సహకరించండి
- -అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ

పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత సాక్షి భావనారాయణస్వామివారి దేవాలయంలో భక్తులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ తెలిపారు. భక్తుల తాకిడికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేశామన్నారు. దేవాలయంలో ఆధ్యాత్మికశోభ ఉట్టిపడేవిధంగా దేవాలయాన్ని అలంకరించినట్లు చెప్పారు. వేకువజామున 4గంటల నుంచి స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. భక్తులుకూడా క్యూ పద్ధతి పాటించి సిబ్బందికి సహకరించి స్వామివారి దర్శనాన్ని ప్రశాంతమైన వాతావరణంలో చేసుకోవాలని కోరారు. దేవాలయం వివిధ కౌంటర్ల ద్వారా భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఇందుకు పలువురు దాతలు కూడా ముందుకు వచ్చినట్లు చెప్పారు. భక్తుల మనోభావాలకు తగ్గట్లుగా స్వామివారిని దర్శించుకునేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశామన్నారు. దేవాలయాన్ని అందంగా తీర్చిదిద్దడంలో



ధర్మకర్తల మండలి సభ్యుల కృషి ఎంతో ఉందన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు దేవాలయం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు చెప్పారు.

## సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రానికి భూమిని త్వరగా కేటాయించాలి

### బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

బాపట్ల,డిసెంబర్29,ప్రభాతవార్త: భారీ పరిశ్రమగా సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మిస్తున్నందున భూమి త్వరగా కేటాయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వివిధ ప్రాజెక్టుల మంజూరు, నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ, భూమి కేటాయింపులపై రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో హైబ్రిడ్ విధానంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సౌర విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమకు నిధులు



సిద్ధంగా ఉన్నందున వేగంగా భూమి కేటాయించాలన్నారు. అద్దంకి నియోజకవర్గం కింద బల్లికురవ మండలంలో 768 ఎకరాలు, మిగిలినవి సంతమాగులూరు మండలంలో భూమి గుర్తించాలన్నారు. 400 మంది రైతుల నుంచి భూసేకరణ జరగాల్సి ఉండగా ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. భూసేకరణ కొరకు రూ.120 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. భూమి కేటాయిస్తే పనులు వేగంగా జరిగే అవకాశం ఉందన్నారు. ఉత్పత్తి రంగాలతోనే అభివృద్ధి వేగంగా సాగుతుందన్నారు. రైతులకు నగదు చెల్లింపులు జరిగేలా దస్త్రాలను సిద్ధం చేయాలన్నారు. రైతులకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.జాతీయ రహదారులు వేగంగా పూర్తయితే రవాణా రంగం మరింత మెరుగుపడుతుందన్నారు. ఎన్ హెచ్ ఏ167 ఏ, ఎన్ హెచ్ ఏ544జి, ఎన్ హెచ్ ఏ16, ఎన్ హెచ్ ఏ216 రహదారులకు భూమి త్వరగా కేటాయించాలన్నారు. అలాగే భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి సేకరణ చేయాలన్నారు. . నల్లమడ కాల్వ ఆధునికీకరణకు భూమి త్వరగా సేకరించాలన్నారు. భారత తీర ప్రాంత భద్రత కేంద్రానికి భూమి కేటాయింపులు వేగంగా పూర్తి చేయాలన్నారు. 46 హెల్త్ క్లినిక్ లకు అవసరమైన భూమి గుర్తించి సేకరించాలన్నారు. తద్వారా వేగంగా ఆరోగ్య కేంద్రాలు వేగంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. నువ్వు సేకరణలో జాప్యం ఉండరాదని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం రూ.15.83లక్షలు

పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త: టెంపుల్ సిటీగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించారు. దేవాలయంలో ఉన్నటువంటి హుండీలను తెరచి కానుకలను లెక్కించారు. భక్తులు సమర్పించి కానుకల ద్వారా రూ.15,83,150ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి గెద్ద వెంకట అమర్నాధ్ తెలిపారు. ఈ ఆదాయం మూడు నెలలకు సంబంధించి వచ్చినట్లు చెప్పారు. భక్తులు దేవాలయం అభివృద్ధికి విరాళాలు అందజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల దేవాదాయధర్మాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ మాదినేని గోపి పర్యవేక్షించారు. లెక్కించే సిబ్బంది, భక్తులు కార్యనిర్వహణాధికారి సూచించిన విధంగా డ్రెస్ కోడ్ పాటించి లెక్కింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ గుప్తా, అర్చకస్వాములు, భక్తులు పాల్గొన్నారు.



## జనవరి 3,4న వివిఐటియూలో"ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్" సమావేశాలు

గుంటూరు విద్య డిసెంబర్ 28 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చరిత్రపై పరిశోధనలు ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేయబడ్డ ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 48వ వార్షిక సమావేశాలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటి నందు జనవరి 3,4 తారీఖులలో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డా॥ మొవ్వా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమావేశాలకు సంబంధించిన ప్రచార ప్రతులను వివిఐటి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రోఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, వైస్ ఛాన్సలర్ ప్రొ॥ కొడాలి రాంబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా మొవ్వా శ్రీనివాసరెడి మాట్లాడుతూ వైజ్ఞానిక పద్ధతులలో చరిత్ర అధ్యయనాన్ని ప్రోత్సహించడం, ఆంధ్రప్రదేశ్ లో చరిత్ర పరిశోధనల ప్రగతిని మూల్యాంకన చేయడం ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అవగనిగడ్డ శాసనసభ్యులు, భాషా సేవకులు డా॥ మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు దేశవ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరవుతారనీ, ఆధునిక చరిత్ర, సాంకేతికత, సామాజిక అంశాలపై పరిశోధనా పత్రాల సమర్పణ మరియు చర్చలు నిర్వహించబడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాలకసభ్యురాలు వాసిరెడ్డి ప్రత్యూష, రిజిస్ట్రార్ డా॥ వై. మల్లికార్జున రెడ్డి, అచార్య నాగార్జున విశ్వవిద్యాలయ హిస్టరీ ప్రొఫెసర్ ఎస్. మురళీ మోహన్, డీన్ ఆఫ్ అకడమిక్స్ డా॥ కె.గిరిబాబు, వివిఐటియూ పబ్లికేషన్ డివిజన్ సంధానకర్త మోదుగుల రవికృష్ణ హాజరయ్యారు.

## కోమటినేనివారి పాలెంలో వృద్ధాశ్రమం ప్రారంభం

**చిలకలూరిపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మండలంలోని కోమటినేనివారి పాలెం గ్రామంలో భవాని స్కూల్ పాత ప్రాంగణంలో సోమవారం వికాస్ ఇండియా కేర్ హోమ్ ను ప్రారంభించారు. బెంగళూరుకు చెందిన సిస్టర్స్ సిస్టర్ లవీన, సిస్టర్ జ్యోతి సారథ్యంలో నిర్వహించే ఈ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్ని రకాలుగా ఉచిత వసతి, భోజన సదుపాయం, వైద్య సేవలు




అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఏ సమయంలోనైనా వృద్ధులను చేర్చుకుంటారు. వృద్ధాశ్రమాన్ని ఫాదర్ రాజేష్, ఫాదర్ జోజయ్య లు ప్రారంభించగా, ఇర్లపాడు గ్రామ నాయకులు మంగు ఏడుకొండలు, రంగనాధుల నాగేశ్వరరావు, కుల్లి సూర్యవర్ధన రావు, కుల్లి యేసుబాబు, కొప్పుల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్యపై రోకలి బండతో దాడి

**చిలకలూరిపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** అనుమానం పెనుభూతమై ఓ నిండు సంసారంలో చిచ్చు పెట్టింది. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న ఓ భర్త, ఆమెను కడతేర్చాలనే ఉద్దేశంతో రోకలిబండతో తలపై బలంగా కొట్టి కిరాతకానికి ఒడిగట్టాడు. ఈ విషాద ఘటన చిలకలూరిపేట మండలంలోని వేలూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఘటన వివరాలు: పోలీసుల కథనం ప్రకారం.. వేలూరు గ్రామానికి చెందిన అల్లడి సల్మాన్ రాజు తన భార్య పుష్ప (34) ప్రవర్తనపై గత కొంతకాలంగా అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో సోమవారం (డిసెంబర్ 29) అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చిన సల్మాన్ రాజు, నిద్రిస్తున్న భార్యపై రోకలిబండతో దాడి చేశాడు. ఆమెను చంపాలనే ఉద్దేశంతో తలపై బలంగా బాదడంతో పుష్ప తీవ్ర రక్తగాయాల పాలై స్పృహ కోల్పోయింది. ఆసుపత్రిలో చికిత్స: తీవ్రంగా గాయపడిన పుష్పను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చిలకలూరిపేట ప్రభుత్వ



ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజన ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం ఆమె బిబిబీలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నట్లు సమాచారం. బాధితురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కేసు నమోదు బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ కేసు నమోదు చేశారు. నిందితుడిపై తగిన సెక్షన్ల కింద కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు సల్మాన్ రాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## 'గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట'

**చిలకలూరిపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట"ను సోమవారం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, 29వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. సీనియర్ నాయకులు తోట బ్రహ్మస్వాములు, మోలా బుడే, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి



కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి మస్తాన్ వలి, కో క్లస్టర్ నందం చంద్ర, యూనిట్ ఇంచార్జి కరీముల్లా,వార్డ్ అధ్యక్షులు కరిముల్ల, ప్రధాన కార్యదర్శి కాలేషా, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు బ్యాంక్ బాజీ, బూత్ కన్వీనర్లు జున్ను బుడే, కరీముల్లా, కొఠారి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ వలి, రంజాన్ ఖాదర్సా, అల్లబక్షు 8వ క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా, పట్టణ కమిటీ కార్యదర్శి ముస్తఫా, అజహారుద్దీన్, బైరా సతీష్, శ్రీకాంత్,అబ్దుల్లా,ఉమర్,బడే మియా, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్ పోటీలో ముస్తాక్‌కు ప్రథమ స్థానం

**చిలకలూరిపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా, పసుమర్రు పల్నాడు జిల్లా పసుమర్రులోని మద్ది కామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి షేక్ మొహమ్మద్ ముస్తాక్ (8వ తరగతి) పల్నాడు టీం రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్ పోటీలో ప్రథమ స్థానం సాధించాడు. తిరుపతిలో ఈనెల 27న జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 37,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా నుంచి రెండు టీములు ప్రాతినిధ్యం వహిం చగా, ముస్తాక్ టీం ప్రథమ స్థానం



దక్కించు కుంది. పాఠశాలలో జరిగిన అభినందన సభలో ముస్తాక్‌ను ప్రధానోపా ధ్యాయులు వై. హనుమంతరావు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కోట సుదర్శన్, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు పూర్వ విద్యార్థి సంఘ నాయకులు గద్దె హరిబాబు, వీరగంధం ధనుంజయ రావు తదితరులు అభినందించారు. వీరగంధం ధనుంజయరావు ..1000 బహుమతి అందించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులమీదుగా ముస్తాక్ జ్ఞాపిక మెడల్, సర్టిఫికెట్, ..రూ.5000 నగదు బహుమతిని అందుకున్నాడు.

## లక్ష్మీనరసింహ స్వామి ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాట్లు పరిశీలన

**చిలకలూరిపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** లక్ష్మీ నరసింహస్వామి గుడిలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వారా దర్శనం ఏర్పాట్లను బిజెపి నేతలు పరిశీలించారు. పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శివ నాగేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యుడు వరికూటి నాగేశ్వరరావు పట్టణ



ప్రధాన కార్యదర్శి సింగరేణి పోలయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కోట చంద్ర నాయుడు పట్టణ కార్యదర్శి మాచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ మృతికి 'మర్రి' సంతాపం



**చిలకలూరిపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** చిలకలూరిపేటకు చెందిన బిజెపి నాయకుడు గట్టా హేమకుమార్ మామయ్య చుండూరు వెంకట సత్య నారాయణ మృతి చెందారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తది తరులు సత్యనారాయణ మృత దేహం వద్ద నివాళులర్పించారు. గట్టా రమేష్ , సయ్యద్ హిదాయితుల్లా, వేజర్ల కోటేశ్వరరావు తదితరులున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కొనసాగుతున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన

**నరసరావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులో సోమవారం ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు బలప్రదర్శన రసవత్తరంగా సాగాయి. 5 వ రోజు సబ్ జూనియర్స్ పోటీలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరపు అచ్చే నాయుడు ప్రారంభించారు. రైతులకు తమ సందేశాన్ని ఫోన్ కాల్ ద్వారా అందజేశారు. జిల్లా కలెక్టర్ గారు కృతిక శుక్లా తో పాటు గుంటూరు



తూర్పు నియోజక వర్గం శాసనసభ్యులు నజీర్, జిడిఎంఎస్ చైర్మన్ వద్దానం హరిబాబు, ఎస్బిఐ ఆర్ఎం రవికుమార్ పోటీలను తిలకించి రైతు సోదరులకు అభినందనలు తెలిపారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పోటీలను పర్యవేక్షించారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లిబ్రహ్మయ్య ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



మాట్లాడుతూ 5 రోజుల్లో పోటీలను తిలకించిన సుమారు 15 వేల మంది ప్రజలు, అన్నదాతలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. నరసరావుపేటలో జరుగుతున్న ఎడ్ల పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి అత్యుత్తమ ప్రదర్శనను ఇచ్చేందుకు ఎడ్ల యజమానులు పోటీ పడ్డారని పేర్కొన్నారు. పోటీలు ఆద్యంతం రసవత్తరంగా సాగాయి. ఎడ్ల బండలాగుడు పోటీలను తిలకించేందుకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రైతులు ప్రజలు తరలివచ్చారన్నారు. ఎమ్మెల్యే అరవిందబాబు ఆధ్వర్యంలో పకడ్బందీ తో ఈ పోటీలు నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే నజీర్ మరియు కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయంలో ఎడ్ల పందాలు భాగమని వారు పేర్కొన్నారు. ఈ మూడు రోజుల్లో పోటీలను సుమారు



పదివేల మంది తిలకించినట్లు పోటీల నిర్వాహక కమిటీ వారు తెలిపారు. ఈ పోటీలలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నాసరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : కలెక్టర్‌కు 'జనసేన' వినతి

**నరసరావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానములో ఔట్సోర్సింగ్ పోస్టులో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, ఆలయ అధికారుల వేధింపులను తాళలేక గుండెపోటుతో మరణించిన చిరుమామిళ్ల నారసయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన నాయకులు కోరారు. ఈ మేరకు వేధింపులకు గురి చేసిన ఆలయ ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జనసేన పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ



నరసరావుపేట అధికార ప్రతినిధి షేక్. అద్రుఫ్ మాట్లాడుతూ, నాసరయ్య గత 13 సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది గా బాధ్యతలు నిర్వహిస్తూ, భక్తులు, సాటి ఉద్యోగుస్థుల మన్ననలు పొందాడన్నారు. అతన్ని విధుల నుంచి తొలగించేందుకు సూపరింటెండెంట్ చల్లా శ్రీనివాసరావు, దేవస్థానం సహాయ కమీషనర్/కార్యనిర్వహణాధికారి దాసరి చంద్రశేఖరరావులు ఎటువంటి తప్పులు లేకపోయినా కావాలనే తీవ్రంగా ఒత్తిడికి గురిచేస్తుండేవారని ఆరోపించారు. ఈ క్రమంలో నాసరయ్య తీవ్ర ఒత్తిడికి గురై మరణించడం జరిగిందని ఆరోపించారు. కావున సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలోని ఒక వ్యక్తికి ఉద్యోగం కల్పించాలని ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కలెక్టర్ స్పందించి బాధితునికి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని మాట ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్కే. యాదవ్, మేడిశెట్టి రామారావు, కృష్ణశెట్టి ఏడుకొండలు, రేణుక, జక్కం నిర్మల, జడ శ్రావణి పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ క్రార్యాలయంలో గీవెన్స్‌కు 86 ఫిర్యాదులు


**నరసరావుపేటక్రైమ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** నిర్ణీత సమయంలో ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పల్నాడు జిల్లా ఎస్పీ శ్బి.కృష్ణారావు సోమవారం అన్నారు. పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పీజీర్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. పీజీర్స్ లో ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, పలు మోసాలకు సంబంధించిన



సమస్యలు, బెదిరింపులు, ఆక్రమణలు వంటి పలు అంశాలకు సంబంధించిన 86 ఫిర్యాదులను ప్రజలు పోలీస్ అధికారులకు అందజేసారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని పరిష్కరించే పోలీస్ అధికారులకు వాటిని రిఫర్ చేయడం జరిగింది. పీజీర్స్ లో వచ్చిన మహిళలు, వృద్ధులకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో విచారణ వేగవంత చట్ట ప్రకారం వారికి న్యాయం చేయాలని పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు. పీజీర్స్ లో తమ సమస్యలపై అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు వాటిని రాసిపెట్టడం లో సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (పరిపాలన) జ్వరం జె.వి సంతోష్ ,నరసరావు పేట మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి ఎం.వెంకట రమణ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్(768) చిలకలూరిపేట అవార్డ్స్ నైట్ ప్రోగ్రాం

**చిలకలూరిపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** చిలకలూరిపేట లోని శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి క్లబ్(768) చిలకలూరిపేట తరపున అవార్డ్స్ నైట్ ప్రోగ్రాంను క్లబ్ అధ్యక్షుడు అయితా వెంకటప్రసాద్ సారధ్యంలో నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కజ్జాయం




విజయలక్ష్మి, వాసవి జిల్లా గవర్నర్ మునగాల చిరంజీవి, కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. 2025 సంవత్సరంలో 12 నెలలపాటు వాసవి క్లబ్ తరఫున 150 కి పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన అధ్యక్షులు అయితా వెంకట ప్రసాద్ దంపతులను వాసవి క్లబ్ ఆఫీసర్లు సభ్యులు పట్టణ ప్రజలు ఘనంగా సత్కరించారు. సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించినటువంటి 20 మందికి అవార్డు ప్రధానోత్సవం మరియు రాజకీయరంగంలో విశేష సేవలు అందిస్తున్నటువంటి తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు తదితరులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు.

## సీఎం చంద్రబాబును కలిసిన పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జాన్ సైదా

**నరసరావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిశారు. ఆయన వెంట పెద్దకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ ఉన్నారు. జిల్లా అధ్యక్షునిగా తనకు బాధ్యతలు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా జాన్ సైదా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ వంటి మహనీయులు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి జిల్లా అధ్యక్ష పగ్గాలు మైనార్టీలకు కేటాయించడం



ద్వారా వారి పట్ల పార్టీ కున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. మైనార్టీల అభివృద్ధి,సంక్షేమానికి దేశంలో కృషి చేసే ఏకైక పార్టీ తెలుగుదేశమేనన్నారు. దశాబ్దాల చరిత్ర కలిగిన పార్టీకి మైనార్టీలు ఎప్పుడు రుణపడి ఉంటారని తెలియజేశారు. పల్నాడు జిల్లా వంటి ప్రతిష్టాత్మకమైన ప్రాంతంలో తనపై ఉంచిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీ, ప్రజాప్రతినిధులతో పాటు పార్టీ నాయకుల సహకారంతో ముందుకు వెళతామని జిల్లా అధ్యక్షులు జాన్ సైదా తెలియజేశారు.

## కళాశాల ప్రిన్సిపాల్‌కు కత్తిపోట్లు

**నరసరావుపేటక్రైమ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** గ్రౌండ్లో వాకింగ్ చేస్తున్న కాలేజీ ప్రిన్సిపాల్ పై కత్తితో దాడి చేసిన సంఘటన సోమవారం పట్టణంలో చోటుచేసుకుంది. పొద్దున్నే జరిగిన ఈ ఘటన నరసరావుపేటలో కలకలం రేపింది. స్థానిక భావన కాలేజీ ప్రిన్సిపాల్ మైనీడి శ్రీనివాసరావు



పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో వాకింగ్ చేస్తున్న సమయంలో వెంకటేష్ అనే యువకుడు కత్తితో అతనిపై దాడి చేసి పరారయ్యేందుకు ప్రయత్నించాడు. విషయం తెలుసుకొని అప్రమత్తమైన పోలీసులు వెంటనే స్పందించి, దాడి చేసిన యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం దాడి చేసిన వెంకటేష్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పోలీసుల కస్టడీలో ఉన్నాడు. ఏడాదిన్నర క్రితం కళాశాలలో విద్యార్థిని బలవర్మనానికి పాల్పడ్డారు. ఆమె తండ్రి సైతం అదే దిగులతో మానసికంగా కృంగిపోయి కనుమూశారు. తన చెల్లెలు తండ్రి మృతికి కళాశాలలో జరిగిన సంఘటనలు కారణమని మనసులో కక్ష పెంచుకొని వెంకటేష్ ఘాతకానికి పాల్పడినట్లు పోలీసులకు ప్రాథమిక సమాచారం తెలిసింది. కాగా ఈ సంఘటనకు సంబంధించి కారణాలు వ్యక్తిగత వైరమా, లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే విషయాలపై పోలీసులు విచారణ చేపట్టారు. ప్రస్తుతం ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ప్రిన్సిపాల్ మైనీడి చికిత్స తీసుకుంటున్నారు. ఆయనకు ప్రాణాపాయం లేదని వైద్యులు తెలియజేశారు.

## నరసరావుపేటలో 150 టన్నుల ఎరువుల స్వాధీనం

**నరసరావుపేటక్రైమ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త** :వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నరసరావుపేట పట్టణంలోని సాయి కృష్ణ ఫర్టిలైజర్స్ ఎరువులు షాపులో వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎరువుల గోడౌన్స్ సంబంధించి వారు నిర్వహిస్తున్న ఐదు స్టోరేజ్ పాయింట్స్ ఎరువులను పరిశీలించారు. సరైన రికార్డులు



లేవని, ఎరువుల నిల్వలలో వ్యత్యాసం గుర్తించడంతో 150 టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకున్నట్లు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీ కృష్ణ తెలిపారు. వాటి విలువ రు. 40.7 లక్షలు ఉంటుందని తెలిపారు. ఆ డీలరుపై కేసు నమోదు చేసేమన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ అదికారులు కె. వెంకటరావు, ఐ. శాంతి ఏఈవో కె. బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## వర్సిటీ జట్టుకు ఎంఏఎం విద్యార్థి ఎంపిక



**నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త** ::ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాల బేస్ బాల్ పోటీలకు స్థానిక ఎంఏఎం కళాశాలకు చెందిన పీజీ విద్యార్థి బి. సాగర్ ఎంపికైనట్లు కళాశాల అధినేత మేదరమెట్ల శేషగిరిరావు సోమవారం తెలిపారు. మహారాష్ట్ర లోని సావిత్రి బాయ్ పూలె యూనివర్సిటీలో 2026 జనవరి 2 6 వరకు జరిగే పోటీలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టుకు బి. సాగర్ ప్రాతినిధ్యం వహిస్తాడని తెలిపారు. తమ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేదరమెట్ల శేషగిరిరావు, కళాశాల డైరెక్టర్ శ్రావ్య పృధ్వి రాజు, అధ్యాపకులు సాగర్ ను అభినందించారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీకి డాక్టర్ గోపిరెడ్డి వినతి

**నరసరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్న పాలెం గ్రామ సమస్యలను పరిష్కరించాలని, టీడీపికి శ్రేణులు పట్టణంలో చేస్తున్న అరాచక చర్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి18 నెలలు గడిచినప్పటికీ రొంపిచర్ల మండలం బుచ్చి పాపన్నపాలెం గ్రామంలో కనీస మౌలిక వసతులు కూడా కల్పించకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీ అందుబాటులో ఉండడని తెలిపారు. పంచాయతీలో పదహారు లక్షల నిధులు ఉన్నప్పటికీ కనీసం పారిశుధ్య కార్మికులకు సైతం జీతాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఈ గ్రామ సమస్యలపై మరియు పంచాయతీ సెక్రెటరీ వ్యవహార శైలిపై గత పల్నాడు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చామని, ఈ విషయమై విచారణ జరిపమని డిపిఓ కి ఆదేశాలు ఇచ్చారన్నారు. డిపిఓ ఒక విచారణ అధికారిని నియమించగా ఎప్పుడు విచారణకు వచ్చినా పంచాయతీ సెక్రెటరీ అందుబాటులో ఉండక, కనీసం ఫోన్ కూడా ఎత్తడంలేదని అన్నారు. రికార్డులు పోయాయని పోలీస్ స్టేషన్లో కేసు



కూడా పెట్టానని చెబుతున్నాడని, పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే బుచ్చి పాపన్నపాలెం రికార్డులకు సంబంధించి ఎటువంటి కేసు దాఖలు కాలేదని చెబుతున్నారని తెలిపారు. గ్రామంలో లైట్లు వేయడానికి, పారిశుద్ధ కార్యక్రమాలకు మేమే లక్ష రూపాయలు సొంత నిధులు ఖర్చు పెట్టుకున్నామన్నారు. గతంలో సర్పంచులు చేసిన పనులకు నాలుగున్నర లక్షల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, పంచాయతీలో 16 లక్షల డబ్బులు ఉన్నా సెక్రెటరీ ఆ డబ్బులు తీసి బిల్లులు చెల్లించడం లేదని చెప్పారు. ఇతని వ్యవహార శైలిపై విచారణ చేయమని కలెక్టర్ ని కోరామని, వెంటనే స్పందించిన కలెక్టర్ కృతిక శుక్లా డిపిఓ ని పిలిచి అడిగారన్నారు. అదేవిధంగా స్థానిక రెడ్డి కాలేజీ వద్ద గతంలో వైసీపీ ఏర్పాటు చేసిన దివంగత నేత వైయస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయగా హైకోర్టు అనుమతులు లేవని చెప్పడంతో విగ్రహాన్ని ఆవిష్కరణ చేయలేకపోయామన్నారు. ఆ విగ్రహానికి నాలుగు వైపులా ఉన్న దిమ్మెలకు టీడీపి వారు ఫ్లెక్సీలు కట్టడం మరియు పోస్టర్లు అంటించి, వైసీపీని రెచ్చగొట్టేలా చేస్తున్నారని జిల్లా ఎస్పీ కి వినతి పత్రం అందించామని అన్నారు. ఇది మంచి పద్ధతి కాదని, తాము ఎప్పుడు ఎన్టీఆర్ విగ్రహాలకు తమ పార్టీకి చెందిన ఫ్లెక్సీలు కట్టడం గాని, పోస్టర్లు అతికించడం కానీ చేయలేదని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలతో రాజకీయ వాతావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. జిల్లా ఎస్పీ కూడా దీనిపై స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నెట్‌వర్క్ ఎనలిస్టు ఉద్యోగాలకు కృష్ణవేణి విద్యార్థుల ఎంపిక

**నకరికల్లు,డిసెంబర్ 29, ప్రభాతవార్త:** నరసరావుపేటలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెయిన్టెక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్సిఎల్ కంపెనీ క్యాంపస్ సెలెక్షన్స్ లో స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యా ర్థులు ఘనవిజయం సాధించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు సోమ వారం తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల నుండి మొత్తం 14 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. వారిలో ఇద్దరు విద్యార్థులు తమ ప్రతిభను చాటి నెట్వర్క్ అనలిస్ట్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని చెప్పారు.



విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, సాంకేతిక నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ అందించడం వల్లే మల్టీనేషనల్ కంపెనీల్లో నెట్వర్క్ అనలిస్ట్ వంటి ఉన్నత స్థాయి ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న హెచ్సిఎల్ వంటి దిగ్గజ సంస్థలో కీలకమైన బాధ్యతలకు ఎంపికవ్వడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసిందని ప్రిన్సిపాల్ నాతాని, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ బాలకోటేశ్వరరావు, అధ్యాపక బృందం అభినందించారు.

# ప్రజలు 'బొల్లా'ను ఛీకొట్టి చిత్తుచిత్తుగా ఓడించినా ఆయన డొల్ల ప్రచారాలు మానుకోలేదు...

## చీఫ్‌విప్ జీ.వీ. డీసీసీబీ మక్కెన

**వినుకొండ, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గ ప్రజలు బొల్లా అహంకారానికి, అసత్య ప్రచారాలకు ఛీ కొట్టి చిత్తు చిత్తుగా ఓడించినా ఏ మాత్రం సిగ్గులేకుండా బొల్లా డొల్ల మాటలు ప్రచారాలు మానుకోలేదని ప్రభుత్వ చీఫ్ విప్,సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఘాటుగా హెచ్చరించారు. సోమవారం టిట్కో ఇళ్ల వద్ద సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఐదేళ్ల బొల్లా బ్రహ్మనాయుడు వ్యవహరించిన నియంత పోకడకి, అహంకారంవు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు, అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడి ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి తగిన విధంగా బుద్ధి చెప్పారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న పారదర్శక పాలన,ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధిని చూసి వైసిపి వెన్నులో వణుకు పుట్టిందని,నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి భయంతో ఉనికి కాపాడుకునేందుకే బొల్లా బ్రహ్మనాయుడు ప్రభుత్వంపై,ప్రజా ప్రతినిధులపై అసత్య ప్రచారంతో నోరు పారేసుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది రైతులకు సరిపడా యూరియా, డిఏపి ఎరువులు సకాలంలో అందించి కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసి రైతుల మన్ననలు పొందిందన్నారు. ఎక్కడ రైతులకు లేని సమస్య బొల్లా బ్రహ్మనాయుడుకి రావటం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగతంగా నిరాధారణమైన ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. శివశక్తి బయోటెక్ కంపెనీ పై చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.

**గిట్టుబాటు ధర ప్రశ్నించిన రైతుపై హత్యాయత్నం కేసు పెట్టించిన 'బొల్లా'**

**4గురు సీఎంలతో ఉత్తమ అవార్డులు అందుకున్న చరిత్ర శివశక్తి బయోటెక్ కంపెనీది**

**కంపెనీపై అసత్య ప్రచారం చేస్తే పరువు నష్టం దావా వేస్తా: జీవి**



నీతి నిజాయితీకి శివశక్తి బయోటెక్ కంపెనీ మారుపేరని,4 గురు సీఎంలతో బెస్ట్ ప్రొడక్షన్ అవార్డులను శివశక్తి బయోటెక్ అందుకున్న చరిత్ర ఉందని తెలిపారు. కంపెనీపై అసత్య ప్రచారాలు చేస్తే పరువు నష్టం దావా వేసి బొల్లా బ్రహ్మనాయుడుని కోర్టుకు లాగుతానని హెచ్చరించారు. వైసీపీ పాలనలో బొల్లా బ్రహ్మనాయుడు నియంతలా వ్యవహరించి పట్టణంలో టిడిపి ఫ్లెక్సీలు తొలగించడమే కాకుండా కక్ష సాధింపుతో ఫ్లెక్సీలు కోసి వేసిన నీచమైన చరిత్ర బొల్లాదన్నారు. రోడ్డుకు అడ్డుగా ఇష్టానుసారంగా పెట్టిన ఫ్లెక్సీలను అధికారులు తొలగిస్తే దానిని రాజకీయాలకు ఆపాదించి ఆరోపించడం సరికాదని హితవు పలికారు. బ్రహ్మనాయుడు అసత్య ప్రచారాలు ఐదేళ్ల ప్రజలు విని మోసపోయారని,బొల్లా మాటలు డొల్ల మాటలని నియోజవర్గ ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ బొల్లా బ్రహ్మనాయుడు నిరాధారణమైన ఆరోపణలు,అసత్య ప్రచారాలు మానుకుని ప్రతిపక్ష పాత్ర పోషించాలని హితవు పలికారు. నోటికొచ్చినట్లు వ్యక్తిగతంగా విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో విచ్చలవిడిగా భూ కబ్జాలు,ఏబీఎం ఆస్తులు కాజేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. వినుకొండలోని ఇల్లు గ్రామ కంఠంలో ఉందని ఇలా చెప్పుకుంటూ పోతే బ్రహ్మనాయుడు అవినీతి అక్రమాలు కోకొల్లలుగా ఉన్నాయని అన్నారు. రైతులు పాలు అమ్మితే వాటిల్లో నీళ్ల కలిపి అమ్మి అక్రమార్చన చేయలేదా అని అడిగారు. బొల్లా వ్యక్తిగత ఆరోపణలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి సూచనలు సలహాలు ఇస్తూ గౌరవం కాపాడుకుంటే పద్ధతిగా ఉంటుందని చెప్పారు. సమావేశంలో జనసేన నాయకులు నాగ శ్రీను,ఎన్. శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న చీఫ్‌విప్ జీ.వీ,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన


**వినుకొండ, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్ నందు గల శ్రీ వాసవి కళ్యాణ మండపంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా చీఫ్‌విప్ జీ.వీ,డీసీసీబీ ఛైర్మన్ మక్కెనలు హాజరై




కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి పూలమాలలు,శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేసి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఆలయ జీర్ణోద్ధరణ పనులకు తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు,పుర ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'దరువూరి'కి ఫొటోగ్రఫీ సంఘ సభ్యుల అభినందన

**సత్తెనపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** నరసరావుపేట పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షునిగా నియమితులైన దరువూరి నాగేశ్వరావును సోమవారం సత్తెనపల్లి ఫోటోగ్రఫీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలుతెలిపారు. సంఘ గౌరవ అధ్యక్షుడు బిట్రా వేదాద్రి, జవంగుల



శ్రీనివాసరావు, అధ్యక్షుడు చింతక్రింది సాంబశివరావు, సెక్రటరీ కానాల సీతయ్య, ట్రెజరర్ బిట్టా నారాయణ, సభ్యులు హుస్సేన్ రావు,శ్రీనివాసరావు, స్టాలిన్ ,మణికంఠ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## జంగా శ్రీరామిరెడ్డికి ఘననివాళి



**సత్తెనపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** సత్తెనపల్లి రూరల్ మండలం కొమెరపూడి గ్రామానికి చెందిన జంగా శ్రీరామిరెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన కార్యక్రమంలో సత్తెనపల్లి నియో జకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వైకాపా నేత డాక్టర్ 'గజ్జల'



**సత్తెనపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** గొల్లపాడు సేఫ్ ఫ్యాక్టరీ బ్రిడ్జి వద్ద సోమవారం రోడ్డుప్రమాదానికి గురైన వ్యక్తిని అటుగా వెళ్తూ గమనించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి క్షతగాత్రుడికి శస్త్ర చికిత్స అందించారు. అనంతరం వైద్యసాయం కోసం ఆసుపత్రికి తరలించారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఆప్షన్-3 గృహ గుత్తేదారులతో సమావేశం


**మాచర్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఆప్షన్-3 గృహ గుత్తేదారులతో హౌసింగ్ డీఈఈ భాళోజీనాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మాచర్ల మున్సిపాలిటీ కింద గత ప్రభుత్వ లేఅవుట్స్ లో మంజూరైన ఆప్షన్-3 ఇళ్లపై హౌసింగ్ కార్యాలయంలో సమీక్షించారు. పనులు ఆపేసిన



కాంట్రాక్టర్లు ఇళ్ల పనులు మొదలు పెట్టాలన్నారు. ఆన్‌లైన్‌లో వ్యత్యాసం ఉన్న నిర్మాణ దశలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. లేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఎస్.మరియదాసు, వర్క్ ఇన్స్‌పెక్టర్ అలీ, కిన్నెర తేజ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## దుర్గి మార్కెట్‌యార్డు ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మధుబాబు

**మాచర్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త:** దుర్గి మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన లింగా బ్రహ్మయ్యను, వైస్‌ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మునుగోటి సత్యనారా యణలకు పూడా



ఛైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాచర్ల ఏడీఏ జగదీశ్వరరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా అమలు చేయాలి

### - తహశీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి



**మాచర్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకాన్ని యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాచర్ల నియోజకవర్గంలోని కాంగ్రెస్ మండల నాయకులు తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. మార్పులు చేసిన ఉపాధి హామీ పథకం వల్ల గ్రామాల్లో పేదలకు ఉపాధి కరువై వలసలు మొదలవుతాయన్నారు. ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును చేర్చాలని రాష్ట్రాల వాటా యథాతథంగా ఉండాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి యరమల రామచంద్రారెడ్డి ఆదేశాలతో నాయకులు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కారంపూడి అధ్యక్షుడు రాజారావు, రెంటచింతల మండల అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాసరావు, దుర్గి మండల అధ్యక్షుడు చిమటా వెంకటేశ్వర్లు, మాచర్ల పట్టణ అధ్యక్షుడు కొమ్ము కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## 'టిడ్కో' గృహాల వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

**వినుకొండ, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** పట్టణంలోని వెల్లటూరు రోడ్డు సమీపంలోని టిడ్కో గృహాల వద్ద రూ. 2.85 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవి సబ్ స్టేషన్‌కు ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ కొత్త సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల టిడ్కో ఇళ్ల విద్యుత్ సౌకర్యం,పరిసర ప్రాంతాల్లో లోవోల్టేజ్



సమస్యలు తొలగి,నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు.టిడ్కో నివాసితుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ఇక్కడే ఒక ఆసుపత్రిని నిర్మించనున్నట్లు వెల్లడించారు. పిల్లల చదువుల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా,కాలనీ సమీపంలోనే అత్యాధునిక వసతులతో కూడిన పాఠశాల,అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు గారు జనసేన నాయకులు,నాయకులు విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుల ఆధ్వర్యంలో జాలలపాలెం గ్రామస్తులకు చీరలు,పంచెలు పంపిణీ

**వినుకొండ, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం,సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని మండలంలోని జాలలపాలెం గ్రామస్తులకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి నాగేశ్వరావు,గొట్టం గోవిందరాజులు ఆధ్వర్యంలో చీరలు,పంచెలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి




ముఖ్య అతిథిగా వినుకొండ వైకాపా నాయకులు,మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమ్మిరెడ్డి అంజిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి వెంకటరామిరెడ్డి,జడ్పిటిసి సురాబత్తిని రాజేశ్వరరావు,మండల కన్వీనర్ దండు చెన్నయ్య,బొల్లాపల్లి మండల కన్వీనర్ కాకర్ల నారాయణ రెడ్డి,ఈపూరు మండల కన్వీనర్ నాగేశ్వరరావు,నూజెండ్ల మండలానికి చెందిన ముప్పరాజు వెంకటేశ్వర్లు,రామ తులసి రెడ్డి, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 31న సామాజిక పెన్షన్లు అందజేత: ఎమ్డీఓ

**సత్తెనపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం డిసెంబర్ నెల 31 వ తారీఖున జరుగునని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందువలన మండలంలో ఉన్న పెన్షన్‌దారులందరూ కూడా 31 తారీఖునే పెన్షన్లు అందజేయటం జరుగుతుందని ఎమ్డీఓ తెలిపారు. కావున లబ్దిదారులందరూ అందుబాటులో ఉండి పెన్షన్లు అందుకోవాల్సిందిగా కోరారు.

## అనధికారిక లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోండి: మాచర్ల కమిషనర్



**మాచర్ల, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అనధికార కట్టడాలను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. మే 31, 2025 నాటికి కొనుగోలు చేసిన ప్లాట్లను ఆగస్టు 31 లోపు అనధికారికంగా నిర్మించిన భవనాలను యజమానులు ఈ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకోవాలన్నారు. లేకపోతే ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకుంటుదని పేర్కొన్నారు. పట్టణంలో సుమారు 13 అనధికార లేఅవుట్లు, సుమారు 1100 భవనాలు అనధికారికంగా నిర్మించారని పేర్కొన్నారు. వీరికి బీపీఎస్, ఎల్ఆర్ఎస్ లద్వారా క్రమబద్ధీకరించుకోవడానికి నోటీసులు కూడా జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## రీ సర్వేకు రైతులు సహకరించండి: తహశీల్దార్

**కారంపూడి, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రైతుల భూములు శాశ్వత పరిష్కారం చేసేందుకు రీసర్వే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. మండలంలోని చింతపల్లి, చిన్నగార్లపాడు గ్రామాల్లో రీసర్వే కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించారు. జనవరి 2 నుంచి రీసర్వే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. చిన్నగార్లపాడు పెద్దకొదమగుండ్ల, చింతపల్లి, నరమాలపాడు, ఒప్పిచర్ల గ్రామాల్లో రీసర్వే



కార్యక్రమం జరుగుతుందని, దీంతో రైతులకు శాశ్వత భూహక్కు కల్పించడం జరుగుతుందన్నారు. రీసర్వే చేసే సమయంలో రైతులు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. రీసర్వే సిబ్బందికి రైతులు సహకరించాలని కోరారు. రీసర్వే ద్వారా రైతులు తమ సమస్యలను తెలపాలన్నారు. గ్రామసభల్లో మండల సర్వేయరు సులేమాన్‌ఖాన్, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వోలు రోహిణి, కోటేశ్వరరావు, దేవాదాయశాఖ ఈఓ చొప్పారపు శివనాగిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో వేణగోపాల స్వామివారి ఆలయ ధ్వజస్తంభం



**యడ్లపాడు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెంఘీస్ఖాన్‌పేట గ్రామంలోని చరిత్ర ప్రసిద్ధి కలిగిన పురాతన శ్రీ వెన్నముద్దల వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలోని ధ్వజస్థంభం పూర్తిగా సిథిలావస్తకు చేరింది. ధ్వజస్థంభం పూర్తిగా దెబ్బతిని పాడైపోవటం దీనికితోడు ధ్వజస్థంభంపై భాగంలో పీటం దెబ్బతిని ఊడిపోతూ ఉన్నది కాస్తా వేలాడుతున్నది. దేవాధాయ శాఖ అధికారులు దృష్టిసాథఇరించి ధ్వజస్థంభం నూతనంగా ఏర్పాటుచేయాలని, దీనిపై త్వరగా నిర్ణయం తీసుకోని పునరుద్దరణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**..ఇవో నెమలి రెడ్డి వివరణ :** దేవాలయం వద్ద నున్న ధ్వజస్థంభం పూర్తిగా దెబ్బతిన్న మాట వాస్తవమేనని, అయితే దీనిని త్వరలో రిపేరు చేయించి నూతనంగా ఏర్పాటుకు దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి నిధులు కేటాయించగానే పనులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించుతున్నామన్నారు.

## పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకి 2 నుండి గ్రామ సభలు

**యడ్లపాడు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** రీసర్వే జరిగిన గ్రామాలలో ప్రభుత్వం తిరిగి నూతనంగా అందజేయ తదల్చుకున్న పట్టాదారు పాస్ బుక్ పంపిణీ కార్యక్రమం నూతనం సంవత్సరం జనవరి 2వ తేది నుండి 9వ తేది వరకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటుచేసి అక్కడ రైతులకు అందజేయటం జరుగుతుందని తహశీల్దార్ విజయశ్రీ తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ సభలలో



రైతులు తమ సమస్యలపై అర్జీలను కూడా అందజేయ వచ్చునన్నారు. గ్రామ సభల వివరాలు ఈవిధంగా ఉన్నాయి. 2వ తేది ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించటం జరుగుతుందని, తొలుత ఉన్నవ, మద్రిపాలెం గ్రామాలకు సంబంధించి ఉన్నవ సచివాలయం వద్ద సభ ఏర్పాటు ఉంటుందన్నారు. 3వ తేది ఉదయం 10గంటల నుండి 1గంట వరకు వంకాయలపాడు గ్రామ సచివాలయం వద్ద తదుపరి 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు మైదవోలు సచివాలయం వద్ద, 6వ తేది ఉదయం 10గంటల నుండి ఒంటి గంట వరకు కొండవీడు సచివాలయం వద్ద 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సొలస సచివాలయం వద్ద, 7వ తేది తిమ్మాపురం, తుర్లపాడు సచివాలయాల వద్ద, 8వ తేది జాలాది, సందెపూడి సచివాలయాల వద్ద, 9వ తేది యడ్లపాడు, విశ్వనాథ కండ్రి, కారుచోల సచివాలయాల వద్ద పాస్ బుక్‌లు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. మొత్తం 9434 మంది రైతులకు పట్టాదార్ పాస్‌బుక్‌లు అందజేయటం జరుగుతుందన్నారు.

## 'విద్యుత్ లోడు క్రమబద్ధీకరణను సద్వినియోగం చేసుకోండి'



**పెదకూరపాడు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** గృహ విద్యుత్తు వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్తు నియంత్రణ మండలి ఇస్తున్న 50 శాతం రాయితీ గడువు డిసెంబర్ 31 లోగా రుసుము చెల్లించి ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలనిపెదకూరపాడు మండల విద్యుత్ శాఖ అధికారి రామకృష్ణ అన్నారు.. కొత్తగా కనెక్షన్ తీసుకునేటప్పుడు ఇంట్లోని ఉపకరణాల లోడ్ లెక్కించి సెక్యూరిటీ డిపాజిట్ కింద 1 కిలోవాట్ లోడ్ కనెక్షన్ తీసుకుంటే సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, డెవలప్మెంట్ ఛార్జీ రూ.2 వేలు, దరఖాస్తుకు రూ.200, మొత్తం రూ.2,400 చెల్లించాల్సి ఉంటుందని అదే 2 కిలోవాట్ల లోడ్కు రూ.4,600 కట్టాలి. చాలా మంది కనెక్షన్ తీసుకున్నాక ఏసీలు, హీటర్లు బిగించుకోవటంవల్ల ఫలితంగా లోడ్ రెట్టింపు అవుతుందన్నారు.. ఆ ప్రభావం ట్రాన్స్ఫార్మర్పై పడి ప్యూజులు పోతుంటాయి కాబట్టి అక్కడ మరో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది కాబట్టి అందుకు అదనపు లోడ్ రుసుం వసూలు చేస్తారు. విద్యుత్తు అధికారులు తనిఖీ చేసినప్పుడు ఎక్కువ లోడ్ వాడుతున్నట్టు గుర్తిస్తే.. జరిమానాతో పాటు అదనంగా వాడుకునే ప్రతి కిలోవాటు రూ.2,400 చొప్పున చెల్లించమంటారు. ఇప్పుడు 50 శాతం రాయితీ ఇస్తున్నారు. డెవలప్మెంట్ ఛార్జీ కిలోవాట్కు రూ.1000 కడితే సరిపోతుందని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో కోరారు...


**MACHERLA MUNICIPALITY**

**e-procurement tender notice Roc.No.250/2019/E1, Dt:-29-12-2025**

**NIT. No.52/2025-26, 53/2025-26, 62/2025-26, 63/2025-26, 65/2025-26, to 67/2025-26, 68/2025-26**

(Seven Works Only)

General Fund - Rs.30.00 Lakhs

Further details can be seen at 'e' procurement Market place in www.apeprocurement.gov.in officer inviting bids Commissioner, Macherla Municipality, Macherla, Andhra pradesh.

Bid Document Download start Date : 30-12-2025 at 10.00 A.M.
Bid Document Download End Date : 13-01-2026 at 03.00 P.M.
Last date & Time for receipt of Bids : 13-01-2026 at 04.00 P.M.
Price Bid Opening Date : 13-01-2026 at 04:30 P.M.

Ph: 9849905838

Sd/-
**Commissioner,**
**Macherla Municipality**

# బాపట్ల జిల్లా వార్త



## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఒక అర్జీ

**కాకుమాను డిసెంబర్ 29(ప్రభాతవార్త):** స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఒక అర్జీ అందినట్లు గ్రీవెన్స్ ఇంచార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. ఉషారాణి మీడియాకు తెలిపారు. అర్జీను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపి సత్వరమే అర్జీను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా రచయితల సంఘం కార్యదర్శి బుర్రి కుమార్ రాజుకు ఘన సత్కారం

**గుంటూరు కల్చరల్,డిసెంబరు 29,ప్రభాతవార్త :** ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ విశాఖపట్నంలో విశాఖ పుస్తక మహోత్సవం సందర్భంగా శ్రీశ్రీ సాహిత్య వేదికగా శ్రమ కవచం పై నిర్వహించిన శతాధిక కవి సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ శర్మ,తెలకపల్లి రవి,గంటేడ గౌరు నాయుడు,నల్లి ధర్మారావు పాల్గొని కవి రచయిత,జిల్లా గ్రంధాలయ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు "శ్రమే నా ఆయుధం" అంటూ కవితాగానం చేసిన సభికుల ప్రశంసలందుకున్న కవి కుమార్ రాజు మాజీ ఎమ్మెల్సీ శర్మ చేతుల మీదుగా జ్ఞాపిక,ప్రశంసాపత్రం తో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు కవులు ప్రశంస లందుకున్నారు.



## జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న వివిధ రకాల పనులను వెంటనే పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

**బాపట్ల,డిసెంబర్29,ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల పనులను వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా



కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న వివిధ రకాల పనుల పురోగతి,90 రోజుల గృహ నిర్మాణం,గోకుల షెడ్యూలు మరియు గ్రామ పంచాయతీ కార్యాలయాల నిర్మాణాల,పై సంబంధిత శాఖల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల పనులను వేగవంతం గా పూర్తి చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. జల్ శక్తి అభియాన్ వర్షపు నీటిని ఒడిసి పట్టు పనుల సంబంధించి మొక్కలు పెంపకం,పాంఫౌండు,ఇంకుడు గుంతలు గోకుల షెడ్యూలు కొన్ని మండలంలో పనులు తక్కువగా చేయుటకు గల కారణాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జల్ సంచార్ జెన్ భాగీరథి పనులకు సంబంధించి మండలలో పనులు పూర్తి చేయవలసి ఉందని, పూర్తిచేసిన పనులకు సంబంధించి జెల్జెబీ పోర్టల్ లో ఫోటోలు అప్ లోడ్ చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర విజన్ 2047 సంబంధించి కెపిఐల పైసమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల పురోగతిపై ప్రతి సోమవారం సమీక్ష నిర్వహిస్తానమని పనుల పురోగతి పెరగలన్నారు. రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ క్రింద జిల్లాలోని మండలాలలో నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినప్పటికీ 9 భవనాలను మాత్రమే గ్రౌండ్ చేయుటకు గల కారణాల తెలియజేయాలన్నారు. మిగిలిన భవనాల పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత కంపోస్ట్ గుంతల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని డ్వామా పి డి ని ఆదేశించారు. జిల్లాలో రామాపురం, సూర్యలంక, ఒడరేవు, పొట్ల సుబ్బయ్య పాలెం బీచ్ల వద్ద గల నివాస ప్రాంతాలలో కంపోస్ట్ గుంతలు, వ్యక్తిగత సోక్ పిట్స్, ఐ హెచ్ హెచ్, బీటీ రోడ్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, గ్రామ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సాధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడి కెనాల్ ప్లాంటేషన్ లో కొబ్బరి చెట్లను నాటాలని వాటి వలన కెనాల్ అందంగా, సుందరీకరణగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయలక్ష్మి పశుసంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, అన్ని మండల యం పి డి ఓ లు, ఏపీవోలు, హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం : ఆర్డీఓ

**రేపల్లె, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నాలుగు అర్జీలు అందాయని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఎన్.రామలక్ష్మి చెప్పారు.సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రజల అర్జీలను పరిశీలించి పరిష్కిస్తామన్నారు.నగరం మండలంలోని బోరమాదిగపల్లికి చెందిన పమిడిపాముల వీరయ్య తన భూమిని 22(ఎ) నుంచి తొలగించాలని అర్జీ అందజేశారని ఆమె పేర్కొన్నారు.చెరుకుపల్లి మండలంలోని తూర్పుపాలెంకు చెందిన వి.రాంబాబు నగరం మండలంలోని బోరమాదిగపల్లిలో గల తన భూమిని 22(ఎ) జాబితా నుంచి తొలగించాలని అర్జీ అందజేశారని చెప్పారు.కొల్లూరు మండలంలోని పోతార్లంకకు చెందిన రావి నాంచారమ్మ తనకు సంబంధించిన భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అర్జీ సమర్పించారని ఆర్డీఓ రామలక్ష్మి తెలిపారు.రేపల్లె మండలంలోని పేటేరుకు చెందిన షేక్ పారేగొస్ అబ్దుల్ గ్రామంలోని ముస్లిం



స్మశానానికి సర్వే చేయించాలని అర్జీ అందజేసినట్లు ఆమె వివరించారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రేపల్లె, డిసెంబరు 29, ప్రభాతవార్త:పురపాలక సంఘంలోని కార్మికులకు సబంధించిన సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని



ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ కోరారు. సోమ వారం రేపల్లె మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివ రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించ కుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించ ారు.కార్మికుల పనికి సంబంధించి 8 గంటల నుంచి 10 గంటలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికులు శారీర కంగా మానసికంగా సమస్య లను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సింగరకొండ,సిపిఐ నాయకులు సింగం వాణిశ్రీ, కోన శ్రీనివాసరావు,జాలయ్య,బిక్షాలు,టి.శ్రీనివాసరావు, నంబూరు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పోరాటంతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం

**రేపల్లె, డిసెంబరు 29, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల సమస్యలపై పోరాటం కొనసాగిస్తుంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ చెప్పారు.సోమవారం భారత



కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ వార్షికోత్స వాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీతి నిజాయితీలతో కూడిన సమాజం ఏర్పడే వరకూ ఉద్యమాలు తప్పవన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిసామని ఆయన చెప్పారు.కార్మిక,కర్షక రాజ్యం కోసం ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. భారత దేశం నుంచి బ్రిటీష్ వారిని తరిమికొట్టి స్వాతంత్ర్యం సాధించడంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని సింగరకొండ చెప్పారు.దున్నేవాడికే భూమి కావాలని,బ్యాంకుల జాతీయ కరణ,ప్రాజెక్టుల నిర్మాణం,18 సంవత్సరాల ఓటు హక్కు,మహిళా బిల్లును చట్టసభలలో ప్రవేశ పెట్టడం వంటి విషయాలలో సిపిఐ అలుపెరగని పోరాటం చేసిందని ఆయన వివరించారు. అవినీతి, అన్యాయం వంటి దోపిడీ ఉన్నంత కాలం సిపిఐ ఉద్యమాలు చేస్తూనే ఉంటుందని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నంబూరు సత్యం, జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకుల కోసం ఆర్టీసీ బస్సులు బయలుదేరే వేళలు

రేపల్లె-ప్రభాతవార్త



రేపల్లె ఆర్టీసీ డిపో నుంచి విజయవాడ,గుంటూరు, మచిలీపట్నం, అవనిగడ్డ,చీరాల,హైద్రాబాద్ తదితర ప్రాంతాలకు బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి.ఆయా ప్రాంతాలకు సంబంధించి రేపల్లె ఆర్టీసీ డిపో నుండి బస్సులు బయల్దేరే సమయాలు ఈ విధంగా ఉన్నాయి. హైద్రాబాద్ బిహెచ్ఇఎల్‌కు రాత్రి 7.30(వయా నగరం,తెనాలి,విజయవాడ), రాత్రి 7.45(వయా ఓలేరు,తెనాలి,విజయవాడ),రాత్రి 8.30 గంటలకు(వయాభట్టి ప్రోలు,తెనాలి,విజయవాడ) బయల్దేరు తున్నాయి. రేపల్లె-గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఉదయం4.40,5.30, 6.20,7.10, 8.00,8.50,9.40, 10.30,11.20, 12.25, మధ్యాహ్నం 1.15,2.05,2.55, 3.45,సాయంత్రం 4.35, 5.25, రాత్రి 7.00,8.30 గంటలకు బయల్దేరుతున్నాయి. రేపల్లె-గుంటూరు పల్లెవెలుగు(వయా భట్టి ప్రోలు) ఉదయం 5.45,8.15,9.15,11.50,మధ్యాహ్నం 2.35,3.30, సాయంత్రం 6.30 గంటలకు, ంపల్లె-గుంటూరు(వయా ధూళిపూడి) ఉదయం 6.20,9.45,మధ్యాహ్నం 1.00, సాయంత్రం 5 గంటలకు, రేపల్లె-గుంటూరు (వయా కూచినపూడి)ఉదయం 6.30,10.00 గంటలకు బయల్దేరు తున్నాయి.రేపల్లె-అవనిగడ్డ పల్లెవెలుగు ఉదయం 6.00,8.50, మధ్యాహ్నం 12.40,3.10, సాయంత్రం 5.30,రాత్రి 9 గంటలకు బయల్దేరుతున్నాయి,ేపల్లె- మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ ఉదయం 11.30,రాత్రి 7.30 గంటలకు,రేపల్లె-మచిలీపట్నం (పల్లెవెలుగు) ఉదయం 9.15,మధ్యాహ్నం 1.10,సాయంత్రం 4.30, 5 గంటలకు బయల్దేరి వెళుతున్నాయి. రేపల్లె-విజయవాడ కరకట్ట ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉదయం 5.00,5.45,6.30,7.15, 8.00,8.45,9.30,10.15,11.00,11.45, మధ్యాహ్నం 12.30,1.15,2.00,2.45,3.15,4.00,4.45,సాయంత్రం 5.30,6.15,రాత్రి 7.00,8 గంటలకు బయల్దేరుతున్నాయి. రేపల్లె-విజయవాడ పల్లెవెలుగు(వయా భట్టిప్రోలు) ఉదయం 5.45,7.15,8.30,9.30,10.30,11.00,మధ్యాహ్నం 12.30,2.00,4.45,6.30,రాత్రి 7.15,వయా ఓలేరు మీదుగా ఉదయం 5.00,6.30,8.00,9.00,10.00,11.20,మధ్యాహ్నం 12.00,1.15,3.00,సాయంత్రం 4.00,5.45,రాత్రి 8 గంటలకు,వయా ధూళిపూడి మీదుగా ఉదయం 6.00,మధ్యాహ్నం 1.30 గంటలకు బయల్దేరుతున్నాయి. రేపల్లె-తెనాలి పల్లెవెలుగు(వయా చావలి,పెరవలి) ఉదయం 5.15,6.15,7.15,8.15,9.15,10.15,11.15,మధ్యాహ్నం 12.15,1.45,2.45,3.45,సాయంత్రం 4.45,5.45,6.45,రాత్రి 7.45,9 గంటలకు బయల్దేరుతున్నాయి. రేపల్లె-దిండి పల్లెవెలుగు ఉదయం 6.30,సాయంత్రం 5.30 గంటలకు,రేపల్లె-కొత్తపాలెం పల్లెవెలుగు(వయా మంత్రిపాలెం) ఉదయం 6.15,మధ్యాహ్నం 3.30,సాయంత్రం 6.00,రాత్రి 9.15 గంటలకు,వయా కూచినపూడి మీదుగా ఉదయం 6.20,మధ్యాహ్నం 2.00(అడవులదీవి),వయా పాతూరు మీదుగా ఉదయం 6.40 గంటలకు వెళుతున్నాయి. రేపల్లె-కళ్ళిఫలం పల్లెవెలుగు బస్సు ఉదయం 5.45,సాయంత్రం 4.30,6.40 గంటలకు,రేపల్లె-లంకెవానిదిబ్బ పల్లెవెలుగు బస్సు(వయా తుమ్మల) ఉదయం 6.30,10.30, మధ్యాహ్నం 2.30,సాయంత్రం 6.30,వయా గంగడిపాలెం మీదుగా రాత్రి 9.30,వయా పెనుమూడి మీదుగా ఉదయం 5.30,9.30,సాయంత్రం 6.10,రేపల్లె-నిజాంపట్నం పల్లెవెలుగు బస్సు ఉదయం 6.00,9.15, సాయంత్రం 4.30,6.00,8.10 గంటలకు బయలుదేరుతున్నాయి.చీరాల ఎక్స్‌ప్రెస్ ఉదయం 6.30,మధ్యాహ్నం 2.15 గంటలకు,చీరాల(వయా భట్టిప్రోలు-పల్లెవెలుగు) ఉదయం 4.45,5.30,6.15,7.15, 8.00,9.00, 9.30,10.30,11.30, మధ్యాహ్నం 12.30,1.30, 2.30,3.30,వయా నగరం మీదుగా ఉదయం 4.30,5.15, 6.30,7.15, 8.00 ,8.45,9.30,10.15,11.00, మధ్యాహ్నం 12.15,1.00 ,1.45,2.30 ,3.15, సాయంత్రం 4.00,4.45,5.45,6.30, రాత్రి 7.15,8.00, 8.45 గంటలకు బస్సులు బయల్దేరుతున్నాయి.

## మహిళల భద్రత,రోడ్డు భద్రతలపై ప్రత్యేక దృష్టి

### జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్


**బాపట్ల,డిసెంబర్29,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధానంగా చేపట్టిన మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం మరింత దృష్టి సారించిందని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు.బాపట్ల జిల్లా వార్షిక నేర నివేదిక పై స్థానిక జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. 2025 సంవత్సరానికి సంబంధించిన నేరాలు, వాటి పురోగతిని మీడియా ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో



బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించడం, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, మహిళల రక్షణలో ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. దీనికి ప్రధాన కారణం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడమేనన్నారు.వ్యవస్థను బలోపేతం చేయడం, రౌడీలకు కౌన్సిలింగ్ నిర్వహించడం, గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, మండలస్థాయి అధికారులతో పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించడం, నేరాలు నమోదు అయిన వెంటనే వేగవంతమైన దర్యాప్తు చేసి చార్జ్‌షీట్లు దాఖలు చేయడం, రౌడీల కదలికలపై సమీక్షలు నిర్వహించడం వంటివి చేపట్టామన్నారు.ప్రభుత్వ ప్రాధాన్య అంశాలైన మహిళల భద్రత, రోడ్డు భద్రత, గంజాయి నిర్మూలన, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాల వినియోగం, బైండోవర్ కేసులు, కౌన్సిలింగ్, చెడు నడత కలిగిన వారిపై నిఘా కారణంగా నేరాల తీవ్రత తగ్గిందన్నారు.2025 సంవత్సరంలో మహిళలపై జరిగే నేరాలు గతేడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గాయని, మహిళల భద్రత కోసం 5 ప్రత్యేక శక్తి బృందాలను ఏర్పాటు చేసి 2611 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 66,000 పైగా శక్తి యాప్ డౌన్‌లోడ్లు చేశామన్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వారికి శిక్షణ అందించామని, ఈ బృందాల్లో హైవే పోలీసులు, రవాణా శాఖ అధికారులు, టోల్ ప్లాజా సిబ్బంది సంయుక్తంగా పనిచేస్తూ అవగాహన, ఎన్ఫోర్స్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నార న్నారు. ప్రతి శనివారం "నో యాక్సిడెంట్ డే"గా 19 పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిర్వహిస్తున్నామని తెలిపారు.హెల్మెట్ అవసరంపై 640 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, కర్నూలు బస్సు ప్రమాదం తర్వాత ట్రావెల్స్ బస్సులు, భారీ వాహనాలపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. అవసరమైతే డ్రైవర్లతో పాటు యాజమాన్యాలపై కూడా కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు.సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక బృందాలతో పనిచేస్తూ, డిజిటల్ అరెస్ట్, ఫేక్ వెబ్‌సైట్ల ద్వారా మోసాలకు పాల్పడిన ముద్దాయిలను ఇతర రాష్ట్రాల్లో అరెస్టు చేశామని తెలిపారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచి, ట్రయల్ మానిటరింగ్ ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నామన్నారు.13 కేసుల్లో కఠిన శిక్షలు విధించగా, 7 కేసుల్లో జీవిత ఖైదు, 2 కేసుల్లో 20 సంవత్సరాల జైలు శిక్షలు విధించారన్నారు.గంజాయి వినియోగం, రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, 228 మంది వినియోగదారులపై కేసులు నమోదు చేశామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ముంత తుఫాను సమయంలో జిల్లా పోలీస్ యంత్రాంగం రాత్రింబవళ్ళు విధులు నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడిందని, రిహాబిలిటేషన్ సెంటర్ల నిర్వహణ, చెట్లు, విద్యుత్ స్తంభాల తొలగింపులో అద్భుతంగా స్పందించారని వివరించారు.2025లో 5285 కేసులు నమోదు కాగా, ఇది గతేడాదితో పోలిస్తే 15 తగ్గుదల, తీవ్ర నేరాలు 19 , దొంగతనాలు 7 తగ్గాయి. దొంగిలించబడిన ప్రాపర్టీలో 68 రికవరీ సాధించామని తెలిపారు. పోక్సో కేసులు 30 తగ్గాయి. సైబర్ నేరాలు 37 తగ్గాయి. కోర్టు పరిష్కారాల్లో 199 పురోగతి సాధించామని 1319 మందికి జైలు శిక్ష విచ్చే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ప్రాపర్టీ కేసుల్లో రూ.3.62 కోట్ల రికవరీ చేయడంతో పాటు, ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో రూ.40 లక్షల విలువైన 60 బైకులను రికవరీ చేసి ముద్దాయిలను జైలుకు పంపినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, రేపల్లె డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు, చీరాల డీఎస్పీ ఎండి.మోయిన్, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## తమలపాకుల సుష్మ ను సన్మానించిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి

**పిట్టలవానిపాలెం,డిసెంబర్29,ప్రభాతవార్త:** మండలం పరిదిలోని సంగుపాలెం గ్రామంలో నివాసం ఉంటున్న ఆనంద్ డాక్టర్ ఆర్.ఎం.పి కుమార్తె కుమారి తమలపాకులు సుష్మ ఎన్నారై



ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ విశాఖపట్నం నందు ఎంబీబీఎస్ చదువుతూ మైక్రో బయాలజీ విభాగము నందు జరిగిన పోటీలో ఎక్కువ మార్కులు సాధించిన సుష్మాను ఈరోజు జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ గ్లోరి యానెట్ సోమవారం తమ ఇంటి వద్ద ఘనంగా సన్మానించా రు.ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి ఎంబీబీఎస్ సీటు సాధించటం తన గ్రామానికి తన మండలానికి ఎంతో గర్వకారణం అన్నారు. ఎంబిబిఎస్ చదువు పూర్తయిన తర్వాత సామాజిక సేవగా మీ వృత్తిని భావించి అందరికీ అందుబాటులో వైద్యం అందించాలని, గ్రామీణ ప్రాంతాలలో మంచి వైద్యం అందించాలని కోరారు. ఇంకా మెడిసిన్ నందు వివిధ విభాగాలలో ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరఫున ఏమైనా అవసరమైతే శాసనసభ్యులు నరేంద్ర వర్మ తో మాట్లాడి మీకు అవసరమైన మేర సహకారం అందిస్తామని ప్రభుత్వం మీకు పూర్తిగా అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా కుమారి సుష్మ మాట్లాడుతూ చదువు పూర్తి అయిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తానని సామాజిక సేవే బాధ్యతగా నా వృత్తిని నిర్వహిస్తానని గవర్నమెంట్ పాఠశాలలు గురుకుల పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చిన నేను అందరికీ అందుబాటులో ఉండి వైద్యాన్ని అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేసింది.

## ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుని మృతి

**భట్టి ప్రోలు(రేపల్లె),డిసెంబరు 29, ప్రభాతవార్త:** భట్టిప్రోలు మండలంలోని ఐలవరం-కనగాల మధ్యన 216 జాతీయ రహదారిలో జరిగిన ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందాడు.పోలీసుల కథనం ప్రకారం ఆదివారం రాత్రి ఐలవరం గ్రామానికి చెందిన వీరంకి సాంబశివరావు(75) భోజనం చేసి జాతీయ రహదారిపైకి రాగానే వెనుక వైపు నుంచి వచ్చిన ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టాడు.దీంతో సాంబశివరావు నుదుటిపై,ఎడమ కాలుకి తీవ్ర గాయాలయ్యాయి. సాంబశివరావు అక్కడిక్కడే మృతి చెందాడు.

## రూ.74లక్షల60వేల విలువైన 373 పోనులు స్వాదీనం

**బావట్ల,డిసెంబర్29,ప్రభాతవార్త:** ఎవరైనా ఎక్కువ విలువ గల మొబైల్ ఫోన్ లను తక్కువ ధరకు సెకండ్ హ్యాండ్ రూపంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తే, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి ఫోన్లను కొనవద్దని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర హెచ్చరించారు .ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నప్పటి నుండి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సుమారు రూ.74,60,000/ విలువ గల 373 మొబైల్ ఫోన్ లను బాధితులకు జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయం లో సోమవారం ఎస్పీ స్వయంగా



అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత మన నిత్య జీవన విధానంలో మొబైల్ ఫోన్ అనేది ఒక భాగంగా మారిందన్నారు. మొబైల్ ఫోన్ పోతే దానిలో ఉన్న సమాచారం కోల్పోవడం జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్ యొక్క ప్రాధాన్యత దృష్టిలో ఉంచుకొని మిస్సింగ్ మొబైల్ ఫోన్లను ట్రేస్ చేయుటకు జిల్లాలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొబైల్ ట్రేసింగ్ ద్వారా గత 3 నెలల కాలంలో రూ.74,60,000/ విలువ గల 373 మొబైల్ ఫోన్ లను రికవరీ చెయ్యడం జరిగిందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వేగంగా మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం రూ.7,17,80,000/ విలువ కలిగిన 3301 మొబైల్ ఫోన్ లను రికవరీ చేశామని ఆయన తెలిపారు.. ఈ మొబైల్ ఫోన్లను మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా గుర్తించి సంబంధిత బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. మొబైల్ ఫోన్ లలో వ్యక్తిగత సమాచారంతో పాటు విలువైన డేటా నిల్వ ఉంచుకుంటున్నారన్నారు. అందువల్ల మొబైల్ ఫోన్ పోతే తిరిగి ఆ డేటాను రికవరీ చేయడం చాలా కష్టతరంగా ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు గత మూడు నెలల కాలంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు.గత 15 రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 253 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందిని ఆయన తెలిపారు.

ప్రజలు తమ మొబైల్ ఫోన్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకవేళ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే, మొబైల్ యొక్క ఈఎంఐ నెంబర్లు, దానికి సంబంధించిన బిల్లుతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. లేదా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఈఐఆర్ పోర్టల్ లో స్వయంగా ఫిర్యాదు నమోదు చేయవచ్చునన్నారు.ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అందించడంలో విశేషంగా కృషి చేసిన ప్రత్యేక బృందాన్ని,జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**రేపల్లె, డిసెంబరు 29, ప్రభాతవార్త:** వివాహాల వ్యవహారంలో నిబంధనలు పాటించాలని,బాల్య వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమని రేపల్లె మండల న్యాయసేవ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ ఆర్.శ్రీనివాసరావు అన్నారు.సోమవారం పురపాలక సంఘంలోని 4వ వార్డు గోవాడ వారి వీధిలో రా ష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు బాల్య



వివాహాలు నిషేధం,చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 100 రోజుల పాటు ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు చెప్పారు.18 సంవత్సరాలు నిండిన బాలికలు 21 సంవత్సరాలు నిండిన బాలురకు మాత్రమే వివాహం చేయాలని ఆయన సూచించారు.ముఖ్యంగా మహిళలలో చైతన్యం తీసుకు వస్తున్నామన్నారు.మైనర్లకు వివాహం చేస్తే విద్యకు దూరమవుతారని,సంసార జీవితంలో ఒడుదుడుకులు వస్తాయని,కుటుంబ భారం తదితర నష్టాల గురించి వివరిస్తున్నామని ఆయన తెలియజేశారు.పరిసరాల పరిశుభ్రత వలన ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించవచ్చునని తెలుసుకోవాలన్నారు.పారా లీగల్ వాలంటీర్ సయ్యద్ తాహిర్ అహ్మద్ ప్రసంగిస్తూ వాతావరణ కాలుష్యం వలన ప్రజలకు కలిగే నష్టాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**రేపల్లె, డిసెంబరు 29, ప్రభాతవార్త:** పట్టణంలోని 11 కెవి, 4వ ఫీడర్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతారయమేర్పడుతుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఇఇ డి.శ్యామ్ సుధాకర్ సోమవారం తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 5వ వార్డు,రెడ్డి రైస్ మిల్లు నుంచి పల్స్ హాస్పిటల్ వరకు,దొంక రోడ్డు,ఆర్‌కె మోడల్ స్కూల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన చెప్పారు.విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



## సమగ్ర భూమి రీ సర్వే చేయించుకోవాలి

భట్టి ప్రోలు(రేపల్లె),డిసెంబరు 29, ప్రభాతవార్త:రైతులు సమగ్ర భూ రీ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.సోమవారం మండలంలోని అద్దేపల్లి రెవెన్యూ గ్రామంలో రైతుల భూముల రీ సర్వేకి సంబంధించిన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా వ్యవహరిస్తున్నదన్నారు. రెవెన్యూ అధికారుల సహకారంతో రీ సర్వే పూర్తి చేయించుకోవాలని రైతులను సాయిబాబా కోరారు.మండల తహశీల్దార్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ 1923-24 సంవత్సరంలో బ్రిటీష్ వారు నిర్వహించిన సర్వే ఫీల్డ్ మ్యాపుల ఆధారంగా ప్రస్తుత రెవెన్యూ రికార్డు ఉందన్నారు. ఆ రికార్డులలో రైతుల భూ కమతాలు ఒకరి సర్వే నెంబరు మరొకరికి మారినందున రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు.కొందరి రైతుల భూములు పొరపాటుగా 22(ఎ) లిస్టులో నమోదవటం జరిగిందన్నారు.ఈ సమగ్ర రీ సర్వేలో సరిచేసుకోవచ్చని ఆయన తెలిపారు.రీ సర్వే విధి విధానాలలో భాగంగా సమస్యలు వచ్చిన వెంటనే రైతులు అప్పీల్ చేసుకునే అధికారం ఉంటుందని శ్రీనివాసరావు చెప్పారు.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీపాల శివప్రసాద్,మాచర్ల నాగరాజు,విఆర్ఓ ఎన్.లక్ష్మి,రైతులు పాల్గొన్నారు.



# మహారాష్ట్రలో పవార్ గ్రూపులు ఒకే బాట!

## స్థానిక ఎన్నికల్లో కలిసే పోటీ అంటున్న నేతలు

**ముంబయి, డిసెంబరు 29:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండేండ్ల క్రితం విడిపోయిన పవార్ల కుటుంబం స్థానిక ఎన్నికల వేళ కలిసిపోయింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్, శరద్ పవార్ ఒక్కటయ్యారు. త్వరలో జరగబోయే పింప్రిచించ్‌వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్‌సీపీ (ఎస్పీ)ఎన్‌సీపీ కలిసి పోటీ చేయనున్నాయి. ఈ విషయాన్ని అజిత్ పవార్ స్వయంగా ప్రకటించారు. పవార్ పరివార్ (కుటుంబం) మళ్లీ కలిసింది అని ప్రకటించారు. జనవరి 15న జరగబోయే ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం సీట్ల సర్దుబాటు జరుగుతోందని తెలిపారు. త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టాలని సూచించారు. ఇప్పటికే ఠాక్రే సోదరులు కలిసిపోయిన విషయం తెలిసిందే. సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఠాక్రే సోదరులు ఏకమయ్యారు. విభేదాలతో విడిపోయిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ ఠాక్రే బుధవారం ఒకే వేదికపై కన్పించారు. వచ్చే నెలలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇద్దరూ కలిసి పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పుడు పవార్ ఫ్యామిలీ కూడా ఒక్కటి కావడంతో మహా రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. మహారాష్ట్రలో తమ పట్టును నిరూపించుకోవడం కోసమే అటు పవార్ కుటుంబ ఇటు ఠాక్రే కుటుంబాలు ఒక్కటి అయ్యాయి. నిజానికి ముంబయి మున్సిపల్ ఎన్నికలే కాకుండా మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో శివసేనకు మంచి పట్టు ఉన్న సంగతి తెలిసిందే. శివసేన చీలిపోయిన తర్వాత మహారాష్ట్ర సీఎంగా ఏక్‌నాథ్‌షిండే రావడం తదనంతరం ఎన్సీపీని చీల్చి అజిత్‌పవార్ బిజెపికి మద్దతు పలికి ఉప ముఖ్యమంత్రిపోస్టు రాబట్టుకోవడం వంటిపరిణామాలనేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో అనిశ్చితి నెలకొంది. మరోపక్క బిజెపి బలపడుతున్నదని గ్రహించిన ఈరెండు పార్టీలు తమ మద్దతులేకుండా గెలిచే అవకాశం వారికి ఇవ్వకుండా ఉండేందుకే మళ్లీ ఈ గ్రూపులన్నీ ఒక్కటి అవుతున్నట్లు కనిపిస్తోంది. ఇక కాంగ్రెస్ పరిస్థితి చెప్పాల్సివస్తే ఇప్పటికీ ఆ పార్టీకి మరింతగా ఆక్సిజన్ అందాల్సి ఉంది. స్థానిక ఎన్నికల్లో పట్టును నిలుపుకుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికలనాటికి కొంత మెరుగుపడుతుందన్న భావన ఆపార్టీ కేడర్‌లోనే వ్యక్తం అవుతోంది.

# సుప్రీంకోర్టు మాజీ సిజెఐ పేరు చెప్పి ఆన్‌లైన్‌లో నకిలీ విచారణ..

## ఏకంగా రూ.3.7 కోట్లు కాజేసిన కేటుగాళ్లు

**ముంబయి, డిసెంబర్ 29:** డిజిటల్ అరెస్ట్.. ఈ మధ్య చాలా మందిని భయపెడుతోన్న తీవ్ర సమస్య ఇది. దీనిపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నప్పటికీ అనేక మంది ఈ తరహా సైబర్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. తాజాగా ముంబయిలోనూ మరో ఘటన వెలుగుచూసింది. డిజిటల్ అరెస్ట్ అంటూ ఓ మహిళను భయపెట్టిన కేటుగాళ్లు ఏకంగా సుప్రీంకోర్టు మాజీ సిజెఐ పేరు చెప్పి ఆన్‌లైన్‌లో నకిలీ విచారణ చేపట్టారు. ఆమె నుంచి రూ.3.7 కోట్లు కాజేశారు. వివరాల్లోకి వెళితే ముంబయిలోని అంధేరీ వెస్ట్ ప్రాంతంలో నివాసముంటున్న 68 ఏళ్ల మహిళకు ఈ ఏడాది ఆగస్టులో ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఆ తర్వాత నుంచి వరుసగా పోలీసులు, సిబిఐ అధికారులంటూ పలువురు ఆమెకు వాట్సప్, వీడియో కాల్స్ చేశారు. ఆమె ఆధార్‌కార్డును ఉపయోగించి ఓ బ్యాంకు ఖాతా తెరిచినట్లు నిందితులు తెలిపారు. ఆ ఖాతాతో రూ.6 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిపినట్లు చెప్పారు. దీనిపై కేసు నమోదైందంటూ ఓ డిజిటల్ కాపీని పంపించారు. అందులో సిబిఐ లోగో, ఇతరత్రా వివరాలు ఉండటంతో నిజమేనని నమ్మిన బాధితురాలు వారు అడిగినట్లుగా తన సొంత బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర ఆస్తుల గురించి చెప్పారు. ఈ కేసులో డిజిటల్ అరెస్టు చేశామని నమ్మించిన నిందితులు ఆన్‌లైన్‌లో విచారణకు హాజరవ్వాలని బెదిరించారు. కొన్ని రోజుల తర్వాత సుప్రీంకోర్టు మాజీ సిజెఐ పేరుతో ఓ వ్యక్తి ఆమెను విచారించి ఈ కేసులో బెయిల్ నిరాకరిస్తున్నట్లు చెప్పాడు. అంతేకాదు వెరిఫికేషన్ కోసం తన వద్ద ఉన్న డబ్బంతా సిబిఐకి డిపాజిట్ చేయాలని న్యాయమూర్తిగా నటించిన వ్యక్తి ఆదేశించాడు. బాధితురాలు చేసేది లేక పలు బ్యాంకు ఖాతాలకు డబ్బు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇలా ఈ ఏడాది అక్టోబర్ వరకు పలు దఫాలుగా దాదాపు 3.71 కోట్ల వరకు బదిలీ చేశారు. ఆ మొత్తాన్ని వెరిఫై చేసి తిరిగి అప్పగిస్తామని ఆమెను నమ్మించిన కేటుగాళ్లు ఆ తర్వాత కాంటాక్ట్ కట్ చేశారు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతోకేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గుజరాత్‌లోని ఓ వ్యక్తి ఈ పనిచేసినట్లు గుర్తించిన పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

## చికెన్‌నెక్ పొరపాటును సరిచేయాల్సిందే!



### ఈశా ఫౌండేషన్ సద్గురు జగ్గీవాసుదేవ్

**బెంగళూరు,డిసెంబరు 29:** దేశ విభజన సమయంలో ఏర్పడిన సిలిగురి కారిడార్(చికెన్‌నెక్) 78 ఏళ్ల నాటి ఒక అసాధారణ పొరపాటు అని, దశాబ్దాల క్రితమే దాన్ని సరిదిద్దాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. బెంగళూరులోని సద్గురు సన్నిధిలో జరిగిన ఒక సత్సంగ్‌లో, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం సిలిగురి కారిడార్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియోను ఆయన సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. దేశ సార్వభౌమాధికారానికి బహిరంగ ముప్పు పొంచి ఉన్నందున, ఆ చికెన్‌నెక్‌ను పోషించి ఏనుగుగా మార్చాల్సిన సమయం వచ్చిందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. 1971 బంగ్లాదేశ్ విమోచన యుద్ధం తర్వాత వచ్చిన అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకోలేకపోయిందని సద్గురు పేర్కొన్నారు. 1946-47లో మనకు ఆ అధికారం లేకపోయి ఉండొచ్చు, కానీ 1972లో మనకు పూర్తి అధికారం ఉంది. అయినా మనం ఆ పని చేయలేదని ఆయన గుర్తుచేశారు. దేశ ప్రాదేశిక సమగ్రతను బలోపేతం చేయడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాలు బలహీనంగా ఉంటే నిలబడలేవు. కోడిలా ఉంటే సరిపోదు, ఏనుగులా ఎదగాలి. దానికి పోషణ అవసరం కావచ్చు, కొన్నిసార్లు స్టెరాయిడ్లు కూడా అవసరం కావచ్చు. ఏది అవసరమైతే అది చేయాలని సద్గురు వ్యాఖ్యానించారు. ప్రపంచంలో సరిహద్దులు లేకపోవడం ఒక ఆదర్శమే అయినా, ప్రస్తుత పరిస్థితుల్లో అది ఆచరణ సాధ్యం కాదని ఆయన అన్నారు. ఈ పొరపాటుకు తగిన దిద్దుబాటు చర్యలు జరగాలని ఆయన స్పష్టం చేశారు.

# ఆరావళి.. పాత ఉత్తర్వులపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** ఆరావళి పర్వతాలకు సంబంధించి గతంలో జారీ చేసిన ఆదేశాలను సుప్రీంకోర్టు సోమవారం నిలిపివేసింది. స్థానిక భూమి ఉపరితలం నుంచి 100 మీటర్లు లేదా అంతకుమించి ఎత్తున ఉన్నవి మాత్రమే ఆరావళి పర్వతాలుగా పరిగణించబడతాయని, అంతకన్నా తక్కువ ఎత్తున ఉన్నవి ఆరావళి పర్వత శ్రేణుల పరిధిలోకి రావంటూ గతనెల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా నిరసనలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం ధర్మాసనం.. గత నెల ఇచ్చిన తన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జె.కె. మహేశ్వరి, ఎ.జి. మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఆరావళి పర్వతాలకు సంబంధించి నిపుణుల కమిటీ నివేదికతోపాటు సుప్రీంకోర్టు పరిశీలనలను తప్పుగా అర్థం చేసుకుంటున్నారని గమనించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం, సిఫార్సులు లేదా న్యాయపరమైన ఆదేశాలను అమలు చేయడానికి ముందు మరింత స్పష్టత అవసరమని పేర్కొంది. పర్యావరణ కార్యదర్శి నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశించింది.

నాలుగు రాష్ట్రాల సిఎస్‌లను ఈ కమిటీలో సభ్యులుగా నియమించుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ ముప్పునకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ధర్మాసనం సూచించింది. కొత్త కమిటీ నివేదిక వచ్చే వరకు

> పర్యావరణ కార్యదర్శి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
> సభ్యులుగా ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల సిఎస్‌లు
> త్రిసభ్య ధర్మాసనం ఆదేశాలు
> కేంద్రం, 4 రాష్ట్రాలకు నోటీసులు
> విచారణ జనవరి 21కి వాయిదా



నవంబరు 20న ఇచ్చిన తీర్పును నిలిపివేస్తున్నట్లు సర్వోన్నత న్యాయ స్థానం స్పష్టం చేసింది. ఈ అంశంపై తగిన వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంతోపాటు, ఢిల్లీ, రాజస్థాన్, గుజరాత్, హర్యానాల రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసఇంది. ఈ "కమిటీ సిఫార్సులు, ఈ కోర్టు ఆదేశాలను నిలిపి వేయడం అవసరమని తాము భావిస్తున్నాం. ఈ కొత్త కమిటిని ఏర్పాటు చేసే వరకు ఈ స్టే అమలులో ఉంటుంది" అని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ ఎజి మసిహ్ సభ్యులుగా ఉన్న త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి 21కి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు తాజా తీర్పును కేంద్ర ప్రభుత్వం స్వాగతించింది. ఆరావళి పర్వతాల పరిరక్షణకు కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ పునరుద్ఘాటించారు.

ఆరావళి పర్వతాల సమస్యను అధ్యయనం చేసేందుకు కొత్త కమిటీని నియమించడాన్ని ఆయన స్వాగతించారు.

సుప్రీం నిర్ణయంపై అటు కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని

రాజస్థాన్ మాజీ సిఎం అశోక్ గెహ్లాట్, ఎంపి జైరాం రమేష్ తెలిపారు.

# భారత ప్రభుత్వానికి లలిత్‌మోడీ క్షమాపణలు..



**న్యూఢిల్లీ, డిసెంబర్ 29:** మనీలాండరింగ్ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ బ్రిటన్‌కు పరారైన ఐపిఎల్ ఫౌండర్ లలిత్ మోడీ భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పారు. ఇటీవల విజయ్ మాల్యాతో కలిసి చేసుకున్న పార్టీలో లలిత్ మోడీ మాట్లాడుతూ తాము అతిపెద్ద పలాయన వాదులమంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. దీంతో లలిత్‌మోడీ, విజయ్‌మాల్యా దేశాన్ని మోసం చేసి, పారిపోవడమే కాకుండా విదేశాల్లో భారత్‌ను బహిరంగంగా అపహాస్యం చేస్తున్నారని నెటిజన్లు మండిపడ్డారు. దీనిపై లలిత్‌మోడీ స్పందిస్తూ తాను ఎవరి మనోభావాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదన్నారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని తనకు భారత ప్రభుత్వం అంటే చాలా గౌరవం ఉందని పేర్కొన్నారు. కాగా బ్యాంకులను మోసం చేసిన కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ దేశం నుంచి పరారై లండన్‌లో ఉంటున్న విజయ్ మాల్యా 70వ పుట్టినరోజు ఇటీవల జరిగింది. దీనికి హాజరైనా లలిత్ మోడీ మాల్యాతో వీడియో తీసుకుంటూ తాము అతిపెద్ద పలాయనవాదులుగా నిలిచామని వ్యాఖ్యానించారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ 'లెట్స్ బ్రేక్ ద ఇంటర్నెట్ డౌన్ ఇన్ ఇండియా ఎగెయిన్' అని క్యాప్షన్ పెట్టారు. లలిత్ మోడీ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

# సెంగార్‌ను విడుదల చేయొద్దు

## ఉన్నావ్ అత్యాచార కేసులో ఢిల్లీ హైకోర్టు - ఉత్తర్వులపై సుప్రీం స్టే

### - అతడికి మరణశిక్ష విధించాలని బాధితురాలి డిమాండ్




**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** 2017 ఉన్నావ్ అత్యాచారం కేసులో కుల్దీప్ సింగ్ సెంగార్‌కు జీవిత ఖైదును నిలిపివేసి, బెయిల్ మంజూరు చేస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు సోమవారం స్టే విధించింది. 'ఒక దోషి లేదా విచారణలో ఉన్న వ్యక్తిని విడుదల చేసేటప్పుడు, ఆ వ్యక్తులను విచారించకుండా ఈ కోర్టు సాధారణంగా అటువంటి ఉత్వర్వులను నిలిపివేయదని తమకు తెలుసు. కానీ, ప్రత్యేక నేరానికి దోషిగా తేలిన వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని, ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను నిలిపివేస్తున్నాం" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. సిబిఐ పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలంటూ కుల్దీప్ సెంగార్‌కు నోటీసు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. వివాదాస్పద ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సెంగార్ కస్టడీలోనే ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విడుదల చేయకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సెంగార్‌కు మరణశిక్ష విధించాలి: అత్యాచార బాధితురాలు ఉన్నావ్ అత్యాచార కేసులో దోషిగా తేలిన ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగార్‌కు మరణశిక్ష విధించాలని అత్యాచార బాధితురాలు డిమాండ్ చేశారు. అప్పుడే తన తండ్రికి న్యాయం జరుగుతుందని అన్నారు.

ఇప్పటి వరకు తన తండ్రికి అంత్యక్రియల తంతు నిర్వహించలేదని చెప్పారు. సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌పై సుప్రీంకోర్టు స్టే విధించిన అనంతరం బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ... 'నా తండ్రి 2018లో చంపబడ్డారు, అప్పటి నుంచి ఆయన ఆత్మకు శాంతి లభించలేదు. హంతకులను, అత్యాచారానికి పాల్పడిన వారిని ఉరితీసినప్పుడే నా తండ్రి ఆత్మకు శాంతి లభిస్తుంది. అప్పుడే నా తండ్రికి న్యాయం జరుగుతుంది' అని ఆమె అన్నారు. తనకు సుప్రీంకోర్టుపై నమ్మకం ఉంది, న్యాయం చేస్తుందని నమ్ముతున్నానని పేర్కొన్నారు.

# మెక్సికోలో పట్టాలు తప్పిన ప్యాసింజర్

## 13 మంది మృతి, 98 మందికి తీవ్రగాయాలు



**మెక్సికోసిటీ, డిసెంబరు 29:** మెక్సికోలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఒక్సాకాలో ఇంటర్‌ఓషియానిక్ ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో 13 మంది దుర్మరణం చెందారు. మరో 98 మంది ప్రయాణికులు గాయపడ్డారు. సుమారు 250 మంది ప్రయాణికులు, 9 మంది సిబ్బందితో ఆదివారం బయల్దేరిన రైలు ఆసెన్సియాన్ ఎల్‌క్సాస్టెల్ సమీపంలోని నిజాండా వద్ద పట్టాలు తప్పిందని అధికారులు వెల్లడించారు. రైలు పట్టాలు తప్పిందని సమాచారం అందుకున్న మెక్సికన్ ఆర్మీ, సివిల్ ప్రొటెక్షన్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న ప్రయాణికులను వెలికితీశారు. వారిలో 139 మంది సురక్షితంగా బయటపడ్డారని, 98 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. కాగా, రైలు ప్రమాదంపై మెక్సికో ప్రెసిడెంట్ క్లాడియా షిన్బామ్ పార్డో విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. బాధిత కుటుంబాలకు సహాయం చేసేందుకు ఉన్నతాధికారులను ఘటనాస్థలికి పంపించినట్లు పేర్కొన్నారు. రైలు ప్రమాదంపై ఒక్సాకా గవర్నర్ సాలోమన్ జారా క్రూజ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఫెడరల్ ఏజెన్సీలతో కలిసి సహాయక చర్యలు, వైద్య సేవలు సమన్వయం చేసుకుంటామని తెలిపారు. రైలు ప్రమాదంపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. రైలు పట్టాలు తప్పడానికి గల కారణాలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని మెక్సికో అటార్నీ జనరల్ ఎర్నెస్టినా గోడోయ్ రామోస్ తెలిపారు.

## హిందీలో మాట్లాడుతోందని కన్నకూతుర్ని హత్య చేసిన తల్లి

**ముంబై, డిసెంబరు 29:** మాతృభాషలో కాకుండా హిందీలో కుమార్తె మాట్లాడటంపై తల్లి ఆగ్రహించి ఆ చిన్నారి గొంతునొక్కి హత్య చేసింది. తొలుత గుండెపోటుతో ఆ బాలిక మరణించినట్లుగా నమ్మించేందుకు తల్లి ప్రయత్నించింది. మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ గురుసంకల్ప్ హౌసింగ్ సొసైటీలో నివసిస్తున్న 30 ఏళ్ల మహిళకు ఆరేళ్ల కుమార్తె ఉన్నది. ఆ చిన్నారికి చిన్నప్పటి నుంచి మాటలకు సంబంధించిన సమస్య ఉన్నది. ఈ నేపథ్యంలో ఆ బాలిక మరాఠీ బదులు ఎక్కువగా హిందీలో మాట్లాడుతున్నది. బాలిక తల్లి దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసింది. పలుమార్లు భర్తకు ఫిర్యాదు చేసింది. అయితే మరాఠీ బదులు ఎక్కువగా హిందీలో మాట్లాడుతున్నదన్న కోపంతో కుమార్తెను హత్య చేసేందుకు ఆమె ప్లాన్ వేసింది. ఈనెల 23న రాత్రి వేళ గొంతునొక్కి చంపింది. పని నుంచి ఇంటికి తిరిగి వచ్చిన మహిళ భర్త కుమార్తె అచేతనంగా ఉండటాన్ని గమనించాడు. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ బాలిక అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. గుండెపోటు కారణం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు పోలీసులకు

ఈ సమాచారం తెలిసింది. అయితే చిన్నారి మరణంపై పోలీస్ అధికారికి అనుమానం కలిగింది. దీంతో ప్రత్యేక పోస్ట్‌మార్టం పరీక్షకు ఆదేశించారు. ఊపిరాడకపోవడంతో ఆ బాలిక మరణించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఆ చిన్నారి తల్లిదండ్రులను పోలీసులు ప్రశ్నించారు. ఆరు గంటల పాటు విచారణ తర్వాత కుమార్తెను హత్య చేసినట్లు తల్లి అంగీకరించిందని,

ఆమెను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఆ మహిళ మానసిక చికిత్స పొందుతున్నట్లు తెలిసిందని వెల్లడించారు.

# సంక్షిప్తంగా..

## బంగ్లా చొరబాటుదారులు ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్ షా



**న్యూఢిల్లీ, డిసెంబర్ 29:** బంగ్లాదేశ్ చొరబాటుదారులు అస్సాంలోనే కాకుండా దేశంలో ఎక్కడున్నా పంపించేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. అస్సాంలో నిర్వహించిన బహిరంగ ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ పొరుగుదేశం నుంచి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అటువంటి వారిని కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా భావిస్తోందన్నారు. ఆ ఓటుబ్యాంకును రక్షించుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణను వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. అస్సాంలో కాంగ్రెస్ ఎన్నో ఏళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటమే కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపైనా దృష్టి పెట్టారన్నారు.

## చైనా - తైవాన్ మధ్య ఉద్రిక్తతలు..



**బీజింగ్, డిసెంబరు 29:** తైవాన్‌ను రక్షించేందుకు అవసరమైతే తాము రంగంలోకి దిగుతామని జపాన్ ప్రధాని సనాయె తకాయిచి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఉద్రిక్తతలను రాజేశాయి. తాజాగా చైనా దళాలు తైవాన్‌ను చుట్టుముట్టి భారీ ఎత్తున యుద్ధ విన్యాసాలు చేయనున్నట్లు ప్రకటించాయి. ఇప్పటికే ఆ దేశ వాయుసేన, నేవీ, రాకెట్ ఫోర్స్ దళాలు తైవాన్ సమీపంలోకి తరలించే పనిలో బీజింగ్ నిమగ్నమైంది. తాజాగా చైనాకు చెందిన పిఎల్‌ఎ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ సీనియర్ కర్నల్ షి యీ మాట్లాడుతూ తాము 'జస్టిసన మిషన్ 2025' పేరిట తైవాన్ జలసంధిలో యుద్ధ విన్యాసాలు చేయనున్నట్లు ప్రకటించారు. సముద్ర, గగనతల యుద్ధ సన్నద్ధతను పరీక్షించుకోవడం, ద్వీప సమూహాల బయట బ్లాకేడ్స్ నిర్వహించడం వంటివి చేయనున్నట్లు చెప్పారు.

## కువైట్‌లో వీసా, రెసిడెన్సీ అనుమతుల కోసం ఇ సర్వీస్ ప్రారంభం



**కువైట్ సిటీ, డిసెంబరు 29:** విదేశీ కార్మికులకు వీసా, నివాస విధానాలను సరళీకృతం చేయడానికి కువైట్ కొత్త ఎలక్ట్రానిక్ సేవలను ప్రారంభించింది. విదేశీ ఉద్యోగులకు త్వరిత, మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నట్లు ఆ దేశ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇకపై వీసా పునరుద్ధరణ, రెసిడెన్సీ పర్మిట్ల బదలీ వంటి సేవల కోసం విదేశీయులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా.. అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే పొందవచ్చని తెలియజేసింది. జనరల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెసిడెన్సీ సమన్వయంతో ఈ సేవలను అభివృద్ధి చేసినట్లు జనరల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ అధికారులు పేర్కొన్నారు. ఈ నూతన సంస్కరణలను కువైట్ ఇమిగ్రేషన్ వ్యవస్థ పరిశీలిస్తోందన్నారు.

## రేబిస్ భయంతో 200 మందికి టీకాలు!




**లక్నో, డిసెంబర్ 29:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బుదౌన్ జిల్లాలో రేబిస్ వ్యాధి కలకలం సృష్టించింది. పిప్రౌలి గ్రామంలో రేబిస్ వ్యాధితో ఓ గేదె మృతిచెందడం భయాందోళనలకు గురిచేసింది. దీంతో ముందు జాగ్రత్తగా ఆ గ్రామంలోని 200 మందికి యాంటీ రేబిస్ టీకాలు వేశారు. పిప్రౌలి గ్రామంలో ఈనెల 23వ తేదీన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులకు భోజనంలో రైతా వడ్డించారు. అయితే ఆ రైతా తయారీకి వాడిన పాలు మొత్తం అదే గ్రామానికి చెందిన ఓ గేదెవి. ఆ గేదెను కొద్దిరోజుల ముందు ఓ కుక్క కరిచింది. ఈ క్రమంలోనే ఈనెల 26వ తేదీన ఆ గేదె అకస్మాత్తుగా మరణించింది. అయితే గేదె మరణించడానికి ముందు దానిలో రేబిస్ లక్షణాలు కనిపించడంతో గ్రామస్తుల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గ్రామంలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించారు.

# బలోచ్ వేర్పాటు గ్రూపుల దాడుల్లో 15 మంది పాక్ సైనికులు మృతి

**రావల్పిండి, డిసెంబరు 29:** పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు పెరుగుతున్నాయి. బలోచ్ వేర్పాటువాద సాయుధ గ్రూపులు జరిపిన వరుస దాడుల్లో కనీసం 15 మంది పాకిస్థానీ సైనికులు మరణించారు. ప్రావిన్స్‌లోని కెచ్, పంజ్‌గూర్, తుర్బాత్, సురబ్, నసీరాబాద్ వంటి పలు ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయి. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ), బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్‌ఎఫ్), బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) అనే మూడు సంస్థలు ఈ దాడులకు బాధ్యత వహిస్తున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈనెల 23న కెచ్ జిల్లాలోని తేజాబన్ ప్రాంతంలో పాక్ ఆర్మీ పోస్టుపై తమ ఫైటర్లు దాడి చేసి ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్‌ఏ ప్రతినిధి జీయంద్ బలోచ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోమేటిక్ ఆయుధాలు, గ్రెనేడ్ లాంచర్లతో ఈ దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. మరోసారి ఈనెల 25న చైనాపాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్) మార్గంలో సైనిక వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని రిమోట్ కంట్రోల్ బాంబును పేల్చినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు చనిపోగా, మరో నలుగురు గాయపడ్డారని వెల్లడించారు. అలాగే, తుర్బాత్‌లో పాక్ సైన్యం వినియోగిస్తున్న కమ్యూనికేషన్ టవర్‌ను ఆదివారం పేల్చివేసినట్లు ది బలూచిస్థాన్ పోస్ట్ పేర్కొంది. మరోవైపు, ఈనెల 27న సురబ్ జిల్లాలోని ఆర్‌సీడీ హైవేపై వాహనాలను అడ్డగించి, సైందక్ మైనింగ్ ప్రాజెక్టుకు చెందిన ట్రక్కులకు భద్రతగా వస్తున్న కాన్వాయ్‌పై దాడి చేసినట్లు బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్‌ఎఫ్) ప్రకటించింది. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు మరణించినట్లు ఆ సంస్థ ప్రతినిధి మేజర్ గ్వాహ్రామ్ బలోచ్ తెలిపారు. నసీరాబాద్ జిల్లాలో పాక్ సైనిక కాన్వాయ్‌తో తమ ఫైటర్లకు గంటపాటు ఎదురుకాల్పులు జరిగాయని, ఈ ఘటనలో ఇద్దరు సైనికులు మరణించారని బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) ప్రకటించింది. బలూచిస్థాన్ స్వాతంత్రం వచ్చేవరకు ఇలాంటి దాడులు కొనసాగిస్తామని ఆ సంస్థ స్పష్టం చేసింది.



## ఢిల్లీ హైకోర్టుకు కృతజ్ఞతలు తెలిపిన జూనియర్ ఎన్టీఆర్

విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ఢిల్లీ హైకోర్టుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో తన వ్యక్తిగత హక్కులను (పర్సనాలిటీ రైట్స్) కాపాడుతూ న్యాయస్థానం ఇచ్చిన రక్షణ ఉత్తర్వులపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. ఇటీవల జూనియర్ ఎన్టీఆర్‌కు సంబంధించిన పర్సనాలిటీ హక్కుల పరిరక్షణ కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆయన అనుమతి లేకుండా ఆయన పేరు, చిత్రం, వాయిస్ వంటివాటిని వాణిజ్యపరంగా గానీ, ఇతర అవసరాలకు గానీ దుర్వినియోగం చేయకుండా ఈ ఉత్తర్వులు నిరోధిస్తాయి. ఈ న్యాయపోరాటంలో తనకు మద్దతుగా నిలిచిన సుప్రీంకోర్టు న్యాయవాదులు డాక్టర్ బాలజానకి శ్రీనివాసన్, డాక్టర్ అల్కా దాకర్‌లతో పాటు రైట్స్ అండ్ మార్క్స్ సంస్థకు చెందిన రాజేందర్, ఆయన బృందానికి కూడా ఎన్టీఆర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి నిరంతర మద్దతుకు తాను ఎంతో రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

### ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై

## నోడల్ ఏజెన్సీ సమావేశం

### పలువురు హెచ్ఓడిలు గైర్హాజరు

### మంత్రి డిఎస్ బివి స్వామి ఆగ్రహం

సచివాలయం, డిసెంబరు 29 ప్రభాతవార్త: షెడ్యూల్డ్ కులాల సప్లయి నిధుల వినియోగంపై సోమవారం వెలగపూడి సచివాలయంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి దూల బాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. హెచ్ఓడిలు సమావేశానికి రాకపోవడం బలహీన వర్గాల ప్రజల పట్ల వారికున్న నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. హెచ్ఓడిలు సమావేశానికి ఎందుకు రారు? సాంఘీక సంక్షేమ శాఖ అంటే అధికారులకు అంత చిన్న చూపా? హెచ్ఓడిలు తప్పనిసరిగా నోడల్ ఏజెన్సీ సమావేశానికి హాజరు కావాలి. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 100శాతం ఖర్చు చేయాలి, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు. గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. దళితవాడలో సబ్ ప్లాన్ నిధుల సక్రమంగా వినియోగం జరగాలని ఈ విషయాలపై ఆయా జిల్లా కలెక్టర్లకు సంబంధం అధికారులు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీల అభివృద్ధి కోసం కోట్లాది నిధులు కేటాయిస్తుంటే ఖర్చు చేయడంలో కొన్ని శాఖల నుండి ఆ నిధులు రాబట్టటంలో సంబంధిత శాఖాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని దానికి ఉన్నతాధికారులు బాధ్యత వహించాలని సూచించారు.

# 2025లో కూటమి ప్రభుత్వ విజయాలెన్నో!

● సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ ● వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ ● అమరావతి మహానగర నిర్మాణంలో కీలక అడుగులు ● స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్ ● గాడిన పడిన విద్యుత్ రంగం ● క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌కు రంగం సిద్ధం ● విశాఖ ఐఐసి సదస్సులో పెట్టుబడుల వరద ● అద్భుతాలను సాధిస్తున్న ప్రభుత్వం




విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025లో అద్భుత విజయాలను సాధించింది. చేసిన ప్రతివాగ్దానాన్ని కార్యచరణలోకి తీసుకుని వచ్చి ప్రగతి పథంలో ముందుకు సాగిపోతుంది. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీటను వేస్తూ. ఆర్థికంగా విధ్వంస స్థితిలో ఉన్న వ్యవస్థను వికాసం వైపుకు నడిపిస్తుంది. ఎన్నికల ప్రణాళిక చేసిన వాగ్దానం మేరకు ఈ ఏడాదిలో సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ చేసింది.




### కూటమి ప్రభుత్వ విజయాల పరంపర...

1. సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్
2. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం
3. స్త్రీ శక్తి : ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం.
4. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం
5. అన్నదాత సుఖీభవ : 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ
6. దీపం-2 : ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ
7. ఎన్టీఆర్ భరోసా : ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం... ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు
8. మత్స్యకార భరోసా : ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు
9. నేతన్నలకు ఉచిత విద్యుత్ : మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
10. ఆటో డ్రైవర్ల సేవలో : ఏడాదికి రూ.15,000... రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ది
11. అన్నా క్యాంటిన్ : 204 అన్నా క్యాంటిన్లు. ఇప్పటి వరకు 4 కోట్ల భోజనాలు
12. గీత కార్మికులకు 10శాతం మద్యం షాపుల కేటాయింపు
13. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు
14. ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం.
15. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు
16. ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మోజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు
17. పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు
18. జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ
19. మెగా డీఎస్సీ... ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ
20. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి, రూ.4,500 నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంపు
21. అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు – బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు
22. దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు. ప్రతీ నెల స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర. డోర్ టు డోర్ కలెక్షన్
23. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం
24. కొత్తగా 23 పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలు
25. సీఐఐ సమ్మిట్ 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు
26. 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలు
27. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్
28. విశాఖ ఐటీ హబ్, గూగుల్ – రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన
29. క్వాంటం వ్యాలీకి తొలి అడుగు, అమరావతి పనులు వేగవంతం
30. తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు, 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు
31. విశాఖలో యోగాంధ్ర నిర్వహణ.., కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ సక్సెస్
32. పీపీపీ విధానంలో పేద విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు
33. గాడిలో పంచాయతీరాజ్ వ్యవస్థ. పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం
34. రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం




35. అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4జీ నెట్వర్క్
36. పంచాయతీ రాజ్ వ్యవస్థలో పదోన్నతులు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల, 95 సీఎస్ఎస్ పథకాల పునరుద్దరణ
37. రాష్ట్రానికి కుంకీ ఏనుగులు. ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు. రూ.3,050 కోట్లతో ప్రాజెక్ట్‌కు రూపకల్పన, 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యం.
38. 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ చెరువులు, ప్రాజెక్టులు నింపి రాయలసీమకు సాగునీరు
39. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు
40. పోలవరం పనుల్లో పురోగతి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు వేగంగా వెలిగొండ పనులు
41. రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో జమ. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ, 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ
42. మార్కెట్ ఇంటర్వెన్షన్ పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం
43. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతం.... పెరిగిన మూలధన వ్యయం
44. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు, రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు, నాలా చట్టం రద్దు
45. ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణ పూర్తి
46. గేట్స్ ఫౌండేషన్, టాటా సంజీవనితో... డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ
47. విద్యా వ్యవస్థలో పెనుమార్పులు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్
48. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా బదిలీలు
49. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 75 లక్షల విద్యార్థులకు హెల్త్ చెకప్, విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచేలా ముస్తాబు కార్యక్రమం
50. గాడిన పడిన విద్యుత్ రంగం: ట్రూ డౌన్ కు అంకురార్పణ. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా కార్యాచరణ... ప్రస్తుతం ఉన్న యూనిట్ ధర రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గేలా చర్యలు
51. క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల స్థాపనకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు.
52. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్, బీసీలకు రూ.20 వేల అదనపు సాయం
53. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి/డ్రగ్స్ అరికట్టాం, ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
54. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ, పీ4
55. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధి
56. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి దక్కిన చోటు విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు
57. కేంద్రంతో సమన్వయం, దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్దరణ, మోదీ గారి సహకారం
58. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు, స్టీల్ ప్లాంట్‌కు రూ. 11440 కోట్లతో కేంద్ర ఊతం
59. లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు.
60. కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం, 26 నుంచి 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య

ఇవన్నీ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు. మొత్తం 18 నెలల పాలనలో ప్రభుత్వం అద్భుతాలనే చేసింది. అమరావతి మహానగరాన్ని శరవేగంతో నిర్మిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టును నిర్దిష్ట వ్యవధిలో ముందుకు నడుస్తోంది. డిప్యూటీ పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌తో కలిసి సమిష్టిగా రాష్ట్రాభివృద్ధి వ్యూహాత్మకం సిఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు.



## నేడు రామతీర్థంలో ఉత్తర ద్వార దర్శనం

### సాధు పరిషత్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ

నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), డిసెంబరు 29 ప్రభాత వార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 30వ తేదీ మంగళవారం భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు దేవస్థానం అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించి ఉత్తర ద్వారం బయట, లోపల క్యూలైన్లకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఉత్తర ద్వారం గుండా సీతారాములను దర్శనం చేసుకునేందుకు మంగళవారం ఉదయం భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం ఐదున్నర గంటల నుంచి ఏడున్నర గంటల వరకు సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఉత్తర ద్వారం వద్ద పల్లకిలో ఉంచనున్నారు. ఆ సమయంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని గర్భగుడి దర్శనానికి వెళ్ళవచ్చు. ఏడున్నర గంటల తర్వాత ఆ ఉత్సవ విగ్రహాలను అర్చకులు ఊరేగింపు చేస్తారు. అలాగే బోడికొండ మెట్ల వద్ద మెట్ల ఉత్సవం కూడా జరగనున్నది. మెట్ల ఉత్సవానంతరం సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద సరస్వతి ఆధ్వర్యంలో వేలాదిమందితో బోడికొండ గిరిప్రదక్షిణ జరగనున్నది. దేవస్థాన అధికారులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, సాధు పరిషత్ సభ్యులు, భక్తులు మెట్ల ఉత్సవంలో భాగంగా బోడికొండ మెట్లకు పూజ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, లోకం ప్రసాద్ దంపతులతో పాటు సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద, దేవస్థానం ఈవో వై.శ్రీనివాసరావు, అర్చకులు, అధికార విపక్ష రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు హాజరు కానున్నారు. సుమారు 9 కిలోమీటర్ల దూరం ఉన్న గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులు కాలినట్టు పయనించి తిరిగి దేవాలయానికి చేరుకొని సీతారాములను దర్శించుకుంటారు. గిరిప్రదక్షిణ ఊరేగింపులో భాగంగా పలు సంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అనంతరం మధ్యాహ్నం దేవస్థానం వెనుక వైపున ఖాళీ ఆవరణలో భక్తులకు ఉచిత భోజన సదుపాయం కల్పించేందుకు అధికారులు రామతీర్థం సేవ పరిషత్, సేవా సంఘం ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలతో పాటు, గిరిప్రదక్షిణ కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. భోగాపురం రూరల్ సీఐ బి.రామకృష్ణ పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ బందోబస్తు ఏర్పాట్లను చేశారు.



## టిడిపి నేత సాయిబాబా కుటుంబ సభ్యులకు చంద్రబాబు పరామర్శ

విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి సీనియర్ నేత, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. సాయిబాబా మృతి పార్టీకి... వ్యక్తిగతంగా తనకు తీరని లోటని అన్నారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు సోమవారం సీఎం చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్టీఆర్‌తో, తనతో సాయిబాబాకు ఉన్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య అధ్యక్షులుగా సాయిబాబా అందరికీ సుపరిచితులని సిఎం కొనియాడారు. ఎన్టీఆర్ భవన్‌కు వెళ్లిన సమయంలో ముందుగా వచ్చి స్వాగతం పలుకుతారని, అటువంటి నేతను కోల్పోవడం బాధాకరమని అన్నారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపిన సిఎం... అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అభిమానులు, బంధుమిత్రులు అశ్రునయనాల మధ్య సాయిబాబా అంత్యక్రియలు ముగిశాయి. సాయిబాబా పాడెను దివంగత ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ మోసారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కిన నర్సింహులు, తెలంగాణ టిడిపి నాయకులు, పార్టీ శ్రేణులు భారీగా హాజరై పిన్నమనేని సాయిబాబాకు నివాళి అర్పించారు.


సాయిబాబా పాడె మోస్తున్న ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, తదితరులు

## కల్తీ మద్యం కేసులో ముగిసిన నిందితుల కస్టడీ

● కన్ఫెషన్ ఫామ్‌లో సంతకం పెట్టడానికి నిరాకరించిన నిందితులు ● తర్జన భర్జన పడ్డ ఎక్సైజ్ అధికారులు



మదనపల్లెక్రైమ్, డిసెంబరు 29 ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులు జనార్ధన్ రావుతో పాటు జగన్మోహన్, శ్రీనివాసరావు, రమేష్, అష్రఫ్ ఆలీలను ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం కస్టడీకి తీసుకోవడం తెలిసిందే. మూడు రోజుల పాటు అనుమతి కోరుతూ కస్టడీ తీసుకోగా సోమవారం ఉదయం 10 గంటలకు కస్టడీ సమయం ముగిసింది. ఆ వెంటనే వారిని కోర్టులో హాజరు పరచాల్సి ఉంది.


ఈ కేసులో మొత్తం 33 మంది నిందితులు ఉండగా, ఇప్పటికే 25 మందికి కస్టడి విచారణ పూర్తి చేశారు. ప్రస్తుతం కస్టడీకి తీసుకున్న 5 మంది నిందితుల వద్ద స్టేట్‌మెంట్లు రికార్డు చేసిన అనంతరం తిరిగి వారిన సకాలంలో కోర్టులో హాజరు పరచి, సబ్ జైలుకు తరలించాల్సి ఉంది. అయితే ఎ1 నిందితుడు జనార్దనరావుతో సహ మరో నలుగురు నిందితులు స్టేట్‌మెంట్లలో సంతకాలు పెట్టడానికి నిరాకరించినట్లు తెలిసింది. దీంతో సోమవారం ఉదయం 10 గంటలకే కస్టడీ సమయం ముగిసినప్పటికీ మధ్యాహ్నం 12:30 గంటల వరకూ నిందితులు ఎక్సైజ్ స్టేషన్ లోనే ఉండుపోవాల్సి రావడంతో ఎక్సైజ్ పోలీసులు మల్ల గుల్లాలు పడ్డారు. ఎక్సైజ్ పోలీసులు వారికి ఇష్టం వచ్చినట్లు నివేదిక సిద్దం చేసుకోవడం, విచారణలో తాము చెప్పని విషయాలను కూడా నివేదికలో చేర్చడంతో సంతకం పెట్టడానికి నిందితులు నిరాకరించినట్లు సమాచారం. కస్టడీ సమయం ముగిసిపోవడం, జనార్ధనరావుతో పాటు మిగతా నిందితులు సంతకాలు పెట్టమని తిరగబడటంతో ఎక్సైజ్ పోలీసులకు ఏం చేయాలో దిక్కు తోచక తలలు పట్టుకున్నారు. తరువాత ఏమి చేసుకున్నారో ఏమో మధ్యాహ్నం 1గంట తరువాత నిందితులను ఆసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు అనంతరం కోర్టుకు తరలించారు.

## కోట్లు డ్రా చేసుకున్నారు... విచారణ జరిపించండి

● జిల్లా కలెక్టర్‌కు పెద్దారెడ్డి ఫిర్యాదు ● తాడిపత్రిలో ప్రభాకర్‌రెడ్డి పోలీస్‌ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చేశారని ఆరోపణ

అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త బ్యూరో: తాడిపత్రి నియోకవర్గంలో ఫోర్జరీ సంతకాలు చేసి కోట్లల్లో డ్రా చేసుకున్నారని, దీనిపై పూర్తి విచారణ జరిపించాలని వైసిపి నేత తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పలువురు ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియాతో కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ.. ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచుల ప్రమేయం ఎక్కడా లేకుండా ఒక్క తాడిపత్రి మండలంలోనే రూ.కోటి నుంచి రెండు కోట్ల వరకు ఇలా అక్రమంగా బిల్లులు చేసుకున్నారని తాడిపత్రి నియోజకవర్గం మొత్తం మీద రూ.5 కోట్ల వరకు బిల్లులు చేసుకున్నారని పెద్దారెడ్డి ఆరోపించారు. తాడిపత్రిలో ఒక ప్రత్యేక విధానం నడుస్తోందని, ప్రభాకర్‌రెడ్డి పోలీస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చి వేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిని ఒక దీవిగా ప్రకటిస్తారన్న అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కళాశాలల నిర్మాణాలను పిపిపి విధానంలో చేపడితే తాడిపత్రిలో మాత్రం జెసి ప్రభాకర్‌రెడ్డి కూడా అన్ని పిపిపి విధానంలోనే తీసుకొచ్చారని పెద్దారెడ్డి ఆరోపించారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఎంపిటిసిలకు, సర్పంచులకు తెలియకుండా నిధులు కాజేశారని ఆయన ఆరోపించారు. కొందరు ప్రైవేట్ వ్యక్తులను కూడా నియమించుకుని ఇష్టానుసారం నిధులను డ్రా చేశారని, పూర్తిస్థాయిలో విచారణ జరిపితే అక్రమాలన్నీ బయటికి వస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫోర్జరీ సంతకాలు చేసి బిల్లులు స్వాహా ఉదంతంపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.





## రెచ్చగొట్టినా... ఓర్పుగా వెళ్తాం

● వచ్చే ఎన్నికల్లో పరిటాల సునీతకు ఓటమి ఖాయం

● రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

● జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు

అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త బ్యూరో: రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం బి.యాలేరులో రౌడీ షీటర్ బండి పరుశురామ్‌ను రెచ్చగొడుతూ పరిటాల కుటుంబం పావుగా వాడుకుంటోందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం బి.యాలేరు బాధితులు, వైసిపి నాయకులతో కలిసి అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్‌లను కలిసి ఫిర్యాదు చేశారు. మజ్జిగ లింగ హత్య విషయం జిల్లా పాకిందని, రాజకీయంగా ఆశపడి నాగరాజు భూమిని లాక్కుని ఇప్పిస్తామని ఆశ కల్పించి బండి పరుశురామ్ దుర్మార్గంగా ఆరోపణలు చేస్తూ రెచ్చగొడుతున్నారని, ఎంత రెచ్చగొట్టినా తాము ఓర్పుగానే వెళ్తామన్నారు. పరిటాల కుటుంబం అరాచకం తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదని, తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సేవ కోసం వందల కోట్లు ఖర్చు చేసినట్లు ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత దౌర్జన్యాలు, ఆగడాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయన్నారు. ఆత్మకూరు మండలం సిద్దరాంపురంలో కురుబ బాలన్న మీద పరిటాల సునీత బంధువులు దాడి చేశారని ఆయన ఆరోపించారు.

శింగంపల్లిలో శేఖరప్ప మీద పరిటాల సునీత బంధువులు దాడి చేశారని, తోపుదుర్తిలోనూ కురుబ కులస్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో పరిటాల సునీత ఓటమి కోసం కురుబ కులస్తులంతా కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మమ్మల్ని ద్వేషించడానికి సమయం కేటాయించకుండా రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని, 70 శాతం పూర్తి అయిన పిఎబిఆర్ పైప్‌లైన్లు పూర్తి చేసి ఆత్మకూరు, అనంతపుం రూరల్ మండలాలకు తాగునీరు ఇప్పించాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అడ్వకేట్ నాగిరెడ్డి, న్యాయవాది నాగన్న, వైసిపి నాయకులు గోపాల్‌రెడ్డి, రాప్తాడు రామాంజినేయులు, ఆత్మకూరు, రాప్తాడు మండలాల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ రిజిస్ట్రేషన్ రద్దు చేసి,బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలి

మంగళగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త : తన తల్లి బుల్లా సామ్రాజ్యం ను మంగళగిరిలోని ఓ ప్రభుత్వ బ్యాంక్ కు చెందిన బ్రాంచ్ అధికారులు మోసగించి తమ భూమిని అక్రమంగా వేలం వేశారని ఏపీ ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు బుల్లా రాజారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం మంగళగిరిలోని



ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. బుల్లా రాజారావు మాట్లాడుతూ1969 లో తన తండ్రి బుల్లా బుచ్చయ్య మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద 55 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేశారని అన్నారు. 1970 జూన్ నెలలో తన తండ్రి మృతి చెందినట్లు పేర్కొన్నారు. 1969 లో తన తండ్రి బుచ్చయ్య సదరు ప్రభుత్వ బ్యాంకు నందు రూ. 34 వేల రుణం తీసుకున్నట్లు చెప్పారు. ఆయన మరణించే వరకు ప్రతి నెల వాయిదాల పద్ధతిలో అప్పు చెల్లిస్తూ వచ్చారని అన్నారు. కనీస సమాచారం లేకుండా 1975 లో పాత బస్టాండ్ వద్ద తన తండ్రి కొనుగోలు చేసిన స్థలానికి వేలం వేయవద్దంటూ తన తల్లి బుల్లా సామ్రాజ్యం బ్యాంక్ అధికారులను అప్పట్లో సంప్రదించగా, భారత్ జోన్ మిల్లు స్థలాన్ని వేలం వేయకుండా నిలిపి వేస్తాం వేరే ఆస్తి డాక్యుమెంట్లు ఇవ్వాలంటూ ఆ డాక్యుమెంట్లను తీసుకున్నారని చెప్పారు. ఆ ప్రకారం డాక్యుమెంట్లు తీసుకొని అక్రమంగా వేలం నిర్వహించారని ఆరోపించారు. ఇటీవల కాలంలో విజయవాడ కు చెందిన వెన్నెల సాంబశివరావు అనే వ్యక్తి వచ్చి పాత బస్టాండ్ వద్ద ఉన్న సదరు భూమిని రిజిస్టర్ చేయించుకున్నట్లు చెప్పారని తెలిపారు. సదరు ఆస్తి తమదని దీనికి సంబంధించి జరిగిన నకిలీ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రెవెన్యూ శాఖ మంత్రులను కలిసి విన్నవించినట్లు చెప్పారు. దీనిపై న్యాయ పరమైన పోరాటం చేస్తామని పేర్కొన్నారు.బుల్లా రాజేష్ మాట్లాడుతూ, తమ తాతయ్య బుల్లా బుచ్చయ్య కు చెందిన ఆస్తిని మార్టగేజ్ బదిలీ చేసే క్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ప్రాపర్టీ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ నిబంధనలను పాటించలేదని తెలిపారు. ఈ సమావేశంలో బుల్లా నతీష్, బుల్లా వినయ్ కుమార్, బుల్లా సుబ్బారావు, బుల్లా పవన్ పాల్గొన్నారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు : వ్యవసాయశాఖాధికారుల హెచ్చరిక

చేబ్రోలు(పొన్నూరు), డిసెంబర్ 29,ప్రభాతవార్త: కొంత మంది ఎరువులు, పురుగుమందులు, విత్తనాల షాపుల నిర్వాహకులు రైతులను దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇది సరైన విధానం కాదని, ఎవరైనా అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని కమిషనరేట్ నుంచి వచ్చిన అధికారులు హెచ్చరించారు. చేబ్రోలు మండల పరిధిలోని శేకూరు, వడ్లమూడి తదితర గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణానికి సంబంధించిన అనుమతి పత్రాలు, దుకాణంలో ఉన్నస్టాకు వివరాలను పరిశీలించారు. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువకు అమ్ముతున్నారా..? లేదా..? అనే విషయాలను పలువురు రైతులను అడిగి తెలుసుకొన్నారు. బిల్లులపై రైతుల సంతకాలు లేకపోవడంతో 85.4మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలిపివేశారు. ఈ ఎరువుల యొక్క విలువ రూ.15,19,870ఉంటుందన్నారు. రికార్డులు సక్రమంగా లేకపోవడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు



దుకాణదారులకు సంజాయితీ నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తనిఖీ బృందం అధికారి ఎం.సునీల్, బి.సురేష్‌బాబు, ఎడిఎ వి.రామకోటేశ్వరి, వ్యవసాయాధికారి పి.ప్రియదర్శిని తదితరులున్నారు.

# వైకాపా పై జనసేన ఫిర్యాదు

**-వైకాపాకు చెందిన బంగారాజు అనే వ్యక్తి పై సోషల్ మీడియాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత పోస్టు**

తాడేపల్లి,డిసెంబరు 29,ప్రభాతవార్త : బంగారాజు అనే వ్యక్తిపై తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన జనసేన నేతలు .సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరిన జనసేన



నాయకులు,ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ అధికారంలో కోల్పోయిన సరే తీరు మార్చుకోలేదు.నాగేశ్వరమ్మకు ఇచ్చిన మాట కోసం పవన్ కళ్యాణ్ అధికారంలోనికి రాగానే ఆమె ఇంటికి వస్తాను అని మాట ఇచ్చారు.ఆ మాట కోసం ఆమె పెద్ద కొడుకుగా ఆయన ఇప్పటం వచ్చారు.బంగారాజు అనే వ్యక్తి ఆ ఫోటో సోషల్ మీడియాలో పెట్టి వక్రీకరించారు.తల్లికొడుకుల తరిమేసిన జగన్‌కు తల్లి కొడుకుల అనుబంధం గురించి ఏమి తెలుస్తుందన్నారు.బంగారాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**-తాడేపల్లి సీఐ వీరేంద్ర కామెంట్స్**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై బంగారాజు అనే వ్యక్తి సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టు పెట్టారని జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు.ఇప్పటంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో నాగేశ్వరమ్మ అనే ఆమెను పరామర్శించారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరామర్శించే ఫోటోను వక్రీకరిస్తూ బంగారాజు అనే వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు చేయడం జరిగింది.జనసేన నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంగారాజు పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు జొన్న రాజేష్, ఎంటిఎంసి ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి శ్రీధర్, మండల కార్యదర్శి చాముండేశ్వరీ దేవి,ఇండ్ల జగదీష్,ఇప్పటం గ్రామ అధ్యక్షులు గాజుల రాంబాబు,జనసేన నాయకులు బెల్లంకొండ వెంకటనారాయణ,శంకర మల్లికార్జున రావు, మన్నెం రమేష్,తిరుమల శెట్టి రాము,ఇండ్ల పానయ్య పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరి నిబంధనల ఉల్లంఘనకు కఠిన చర్యలు

వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త: 2026 నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, చట్టబద్ధంగా నిర్వహించు కోవాలని సీఐ రామనాయక్ మండల ప్రజలకు సోమవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డిసెంబర్ 31రాత్రి పోలీసుల ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా



ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా విచ్చలవిడిగా మద్యం సేవించి వాహనాలు నడపడం, బైక్ సైలెన్సర్లు తొలగించి రేసులు చేయడం, పోలీసు అనుమతి లేకుండా పార్టీలు, డీజేలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. అలాగే కార్యక్రమాల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, అశ్లీలతను ప్రోత్సహించడం, వర్గాల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. డిసెంబర్ 31న నిర్వహించే ఏ చిన్న కార్యక్రమమైనా సరే డీఎస్పీ నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేసినట్లయితే వాటిని సీజ్ చేసి, సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుందన్నారు.కాబట్టి ప్రజలందరూ పోలీసు నిబంధనలు పాటిస్తూ చట్ట పరిధిలో ఉండి నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా, సురక్షి తంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుపేదలకు ఇళ్లస్థలాలకోసం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్29 (ప్రభాతవార్త): తెనాలి మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు యడ్ల లింగయ్య కాలనీలో నివాసం ఉంటున్న షెడ్యూల్ ట్రైబల్ వారికి ఇళ్ల స్థలాలు,ఆధార్ కార్డులు




రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం తెనాలి కమిటీ కార్యదర్శి కొల్లిపర బాబుప్రసాద్ మాట్లాడుతూ,యెన్నో యేళ్ళు గా యెడ్ల లింగయ్య కాలనీలో పేదలు పాలిథిన్ పట్టాలుపై కప్పు వేసుకుని గుడిసెలలో 30 కుటుంబాలు జీవిస్తున్నారని,చెత్త కాగితాలు అట్టలు ఏరుకుని వాటిని అమ్మిన సొమ్ముతో వారు జీవనం సాగిస్తున్నారని,వారి పిల్లలకు ఆధార్ కార్డులు లేనందున అంగన్వాడీ సెంటర్ లలో ఫీడ్ ఇవ్వటం లేదని పేర్కొన్నారు. రేషన్ కార్డులు లేనందున బియ్యం తదితర సరుకులు మార్కెట్లో అధిక ధరలకు తెచ్చుకొని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి ఇంచార్జిగా వచ్చిన ఎండిఓ కి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు.ఎండిఓ స్పందించి అర్జిలో వున్న అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని హామీఇచ్చారని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు షేక్.హుస్సేన్ వలి మాట్లాడుతూ, పేదలకు ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి ఆప్రాంతానికి వెళ్లి చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి అంక య్య, కోటగిరి నర్సమ్మ, కొమరగిరి చిన్న వెంకయ్య,షేక్ జూని బాషా,మునెమ్మ,ఈగ సూరమ్మ,శీమ, కీర్తిహిమ్ బిందు,పొన్నూరు శేషమ్మ, యెలుఊరి లక్ష్మి, వై.ప్రేమ కుమారి కత్తి నర్సింహా, కే.వెంకటేష్,ఈగ పొలమ్మ, వై.సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

# సినిమాటోగ్రఫీమంత్రి దుర్గేష్‌తో మా ఎపి అధ్యక్షుని భేటీ

తెనాలి టౌన్ డిసెంబర్29(ప్రభాతవార్త): రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తో జనవరి 11 న తెనాలిలో ప్రతిష్టాత్మకంగా ఖిమా ఏపి ఖినిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ వేడుకల ఏర్పాట్లుపై



సచివాలయంలో సోమవారం చర్చలు జరిపినట్లుగా మా ఏపి వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా పేర్కొన్నారు .రూరల్ మండలం పెదరావూరులోని ఫిలిం స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.ఇప్పటికే 150 పైగా ఎంట్రీలు పోటీలకు వచ్చాయని ఆయన తెలిపారు.ఎంట్రీలకు గడువు డ్సిశబర్ 31 వరకు సమయం ఉన్న నేపధ్యంలో ఎంట్రీల సంఖ్య మరింతగా పెరుగుతుందన్నారు.ఈ పోటీలు కేవ్నల ఆంధ్రప్రదేశ్ లో నివాసంఉంటున్నయువటాలెంట్స్ కి మాత్రమే కావడం వలన ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుండి ఎంట్రీలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.ఇతర రాష్ట్రాల ఎంట్రీలు పోటీలకు అనర్హతగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు.విజేతలకు నగదు బహుమతులుగా చెక్కులు కాకుండా డబ్బు అందిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.జనవరి 1 నుండి జ్యూరి సభ్యుల ప్రాథమిక పరిశీలన ప్రారంభం అవుతుందని,జనవరి 11న బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని దిలీప్ రాజా చెప్పారు.సినిమాటోగ్రఫీ మంత్రిని కలిసినవారిలో సహాయ దర్శకులు గాజులపల్లి రాముడు,నరేష్ దోనే, దానబోయిన అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాసే ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్29, ప్రభాతవార్త: కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ చలో విశాఖపట్నం



కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సిఐటియు అధ్యక్షులు లక్ష్మణరావు హాజరై మాట్లాడుతూ.. సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు ఈ నెల 31నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగనున్న సందర్భంగా కార్మిక ప్రదర్శన, భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా అవలంబిస్తున్న విధానాలను సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వివరించారు. ఎనిమిది గంటల పనివిధానం మార్పుచేసి గం.13లు పెంచడం సిఐటియు వ్యతిరేకిస్తుందని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తుంటే సిఐటియు చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. స్కీం వర్కర్లకు పెరిగిన ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల కార్మికులు, ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కోసం ఈ మహాసభల్లో చర్చించనున్నామని చెప్పారు. విశాఖపట్నం మహానగరంలో జరుగు కార్మిక ప్రదర్శన, భారీ బహిరంగ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి. నాగరాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కె.పద్మ, సిఐటియు మహిళా నేతలు నవనీతం, వి.ధనలక్ష్మి, ఎన్.నవరత్న మణి, గుడారమ్మ, అనురాధ, వెంకాయమ్మ, వట్టి చెరుకూరు ఐసిడిఎస్ సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనార్టీసెల్ ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్29, (ప్రభాతవార్త): రాష్ట్రప్రభుత్వం పాస్టర్లకు గౌరవవేతనం ప్రకటించినందుకు,హర్షం వ్యక్తం చేస్తూ,తెనాలి పట్టణ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో, మల్లవరపు విజయ్ కుమార్,కారుమూరు జక్రయ్య సారధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్,చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. సోమవారం స్థానిక బోస్ రోడ్డు స్వరాజ్ థియేటర్ సెంటర్లోని కూడలి వద్ద పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లవరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వేల మంది పాస్టర్లకు రు.50 కోట్లు నిధులను గౌరవవేతనాలుగా విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు మరియు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపినట్లుపేర్కొన్నారు.అలాగే అర్హులైన దైవసేవకులు చాలామంది గౌరవ వేతనం లేనివారు ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి పెద్ద మనసుతో అర్హులైన పాస్టర్లు అర్జీ పెట్టుకునే విధంగా జీవో విడుదల చేయాలని హృదయపూర్వకంగా కోరుతున్నట్లు తెలిపారు. కారుమూరి జకరయ్య మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వంలో పాస్టర్లకు గౌరవ వేతనం అందజేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు



తెలుపుతున్నట్లు చెప్పారు. రానున్న కాలంలో పాస్టర్లు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సాల్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఫణిదపు దుర్గ, పాస్టర్ పల్లె సామ్యేలు, పాస్టర్ రెడ్డిబోయిన అబ్రహం,పాస్టర్ చిట్టిబాబు,పాస్టర్ డి.పీటర్, పాస్టర్ ఇశ్రాయేలు,పాస్టర్ సంసోను,పాస్టర్ జానేషు, పాస్టర్ గంటా డేనియల్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ చేయించుకోవాలి

కొల్లిపర, డిసెంబరు 29, ప్రభాతవార్త:సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ చేయించుకొంటే భవిష్యత్తులో ఎటువంటి దుష్పరిణామాలు తలెత్తవని గైనకాలజిస్ట్ డాక్టర్ శారద



అన్నారు. సోమవారం మండలంలోని తూములూరులో శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూల్ ఆవరణలో బాలికలు,తల్లిదండ్రులకు సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాక్సిన వలన సర్వైకల్ క్యాన్సరే కాకుండా మరికొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించవచ్చున్నారు. మొదటి డోస్ వేసుకున్న 6 నెలల తర్వాత రెండో డోస్ వేయించుకోవాలని ఆమె సూచించారు.పిల్లలే కాకుండా 45 సంవత్సరాల వయసు లోపల ఉన్న మహిళలు ఈ వ్యాక్సిన్ వేయించుకోవచ్చునని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తూములూరు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కొల్లా సత్యనారాయణ,శ్రీహరి రెడ్డి,ఉమామహేశ్వర రెడ్డి,యతేంద్ర రెడ్డి, స్కూల్ కమిటీ సభ్యుడు వెంకటప్ప రెడ్డి

# జాతీయ ప్రకృతి వ్యవసాయ లక్ష్యాలపై అవగాహన

వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త : జాతీయస్థాయి పకృతి వ్యవసాయ కార్యక్రమాల లక్ష్యాలు, అమలు విధానాలపై మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో



సోమవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ..మన రాష్ట్రంలో అమలవుతున్న జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ సంస్థ (ఏపీసీన్ఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించటం జరిగిందన్నారు.జాతీయ స్థాయి ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల లక్ష్యాలు, అమలు విధానాలు, వివిధ శాఖల మధ్య సమన్వయం, అలాగే మండల స్థాయిలో చేపట్ట వలసిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. మండలంలో ఎన్ని క్లస్టర్లు, గ్రామ పంచాయతీలు, వీఓలలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు ఏ విధంగా ప్రారంభించ బడుతున్నాయనే అంశాలను రైతులందరికి వివరించారు. ప్రకృతి వ్యవసాయం ను మండల స్థాయిలో విస్తృతంగా ప్రోత్సహించడం, రసాయన రహిత వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం, ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచడం, అలాగే నేల, నీరు, పర్యావరణ సంరక్షణతో పాటు వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడమే ఈ సమావేశం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం విస్తరించే క్రమంలో మహిళా సంఘాల పూర్తిసహాయం అందజేస్తామని, సంఘ మీటింగ్ ల్లో ఎజెండా పెట్టి చర్చిస్తామని తెలియ జేశారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు, జిల్లా మరియు పశు సంవర్ధక శాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థ, వైద్యం, విద్య తదితర అనుబంధ ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేం దుకు అందరు కలిసి కట్టుగా పని చేయాలనీ సూచించారు. ఇప్పటికే మండలంలో పనిచేస్తున్న సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ రైతులు తమ వ్యవసాయ పద్ధతులను మరియు అనుభవాలను పంచుకున్నారు.మండల వ్యవసాయాధికారి సునీత మాట్లాడుతూ గ్రామ వీఓ స్థాయిలో వార్షిక ప్రణాళికపై అవగాహన, ప్రేరణ, ప్రచార కార్యక్రమాలు, రైతుల ర్యాలీలు, గ్రామ సభలు, ఇన్‌పుట్ తయారీ, రైతుల రిజిస్ట్రేషన్ వంటి అంశాలు వివరించారు. కార్యక్రమంలో పశు వైద్యులు కోటేశ్వరమ్మ, మండల సమాఖ్య ఈసీ సభ్యులు, విపిఏలు, వివోఏలు, సీసీలు మరియు ఎఫ్యంటి నాగరాజా, ఇతర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మూత్ర వ్యవస్థ పట్ల నిర్లక్ష్యం తగదు : యూరాలజిస్ట్ డాక్టర్ పి.రఘు శరత్

గుంటూరు కల్చరల్,డిసెంబరు 28,ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన ఆరోగ్యసభలో ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ పి.రఘు శరత్ ప్రధానవక్తగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా వయస్సు మీద పడే కొలది మూత్రనాళంపై ఒత్తిడి ఏర్పడి,మూత్రం సన్నగా రావడం,ఆగి ఆగి రావడం,పూర్తిగా మూత్ర విసర్జన అవకపోవడం లాంటి సమస్యలు తలెత్తుతాయన్నారు.ఆరోగ్య సభకు హాజరైన వారు కిడ్నీలు మూత్ర సంబంధిత సమస్యల గురించి లేవనెత్తిన సందేహాలను డాక్టర్ కె.రఘు శరత్ నివృత్తి చేశారు.ఆరోగ్యసభకు కోఆర్డినేటర్‌గా టి.వి.సాయిరామ్,సభలో అనవేమా ట్రస్ట్ అధ్యక్షులు చల్లా అంజిరెడ్డి,సీనియర్ న్యాయవాది ఎస్ఎం సుభాని,ఆదిత్య మెడికవర్ హాస్పటల్ పిఆర్వోలు రాఘవ,ఉమామహేశ్వరరావు లు పాల్గొని ప్రసంగించారు.

# టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

తెనాలి టౌన్ డిసెంబర్29(ప్రభాతవార్త): విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని




సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ అన్నారు.సోమవారం స్థానిక కొత్తపేటలోని దొడ్డపనేని ఇందిరా మునిసిపల్ బాలికోన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న151 మంది విద్యార్థినీ విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి మేకల లక్ష్మీనారాయణ,సాయి మంగ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ లు స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ సందర్భంగా ఎం.ఇ.ఓలక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్య వినయాన్ని సమాజంలో గౌరవాన్ని ఇస్తుందని విద్యార్థులు కృషి పట్టుదలతో విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు టి.రాఘవయ్య,వెల్ఫేర్ సొసైటీ సభ్యులు బి.సుధాకర్,సురేష్, రామకృష్ణారెడ్డి,ఓతుకోలు, మార్కండేయులు,అవధానుల సత్యదేవ్, సిహెచ్.వెంకట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అత్తోటలో నగల చోరీ

కొల్లిపర, డిసెంబరు 29, ప్రభాతవార్త: మండలంలోని అత్తోటలో యర్రు సువర్ణ ఇంట్లో బీరువా తాళాలు పగులగొట్టి ఆభరణాలు అపహరించిన సంఘటన ఇది.పోలీసుల కథనం ప్రకారం తన కుమారుడిని చూసేందుకు సువర్ణ ఖమ్మం వెళ్ళింది.సోమవారం ఇంటికి తిరిగివచ్చి చూసే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. బీరువా తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించి తెరచి చూడగా 10 గ్రాముల బంగారం,140 గ్రాముల వెండి అపహరణకు గురైనట్లు నిర్ధారించుకుంది. పోలీసులకు సువర్ణ ఫిర్యాదు చేసింది. దీంతో తెనాలి రూరల్ సిఐ నాయబ్‌రసూల్,ఎస్ఐ ప్రసాద్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

కొల్లిపర, డిసెంబరు 29, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నదని 104 జిల్లా మేనేజరు రాఘవకుమార్ చెప్పారు.



సోమవారం మండలంలోని అన్నవరం గౌడపాలెంలో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపు నిర్వహణపై తనిఖీ చేశారు.104 వాహనంలోని మందులు, రికార్డులను పరిశీలించి వైద్యాధికారులు,వైద్య సిబ్బందికి తగిన సూచనలిచ్చారు.ఈ సందర్భంగా రాఘవకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించేటప్పుడు విధిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రతి నెలలో నిర్వహించే ఎఫ్‌పిసి క్యాంపులో మంచంలో ఉన్న వారిని దృష్టిలో ఉంచుకుని వారి ఇంటికి వెళ్ళి వైద్యం అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నీహా,ఎంఎల్‌హెచ్‌పి జానీబేగమ్,డిఇఒ బొమ్ము కోటిరెడ్డి,ఎఎన్ఎం సునీత,ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి, రోజ్‌మేరీ పాల్గొన్నారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

కొల్లిపర, డిసెంబరు 29, ప్రభాతవార్త: మండలంలో మండలంలో ఎరువుల కృత్రిమ కొరతకు కారణమైన వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. సోమవారం కొల్లిపర, వల్లభాపురం, తూములూరు,మున్నంగి తదితర



గ్రామాలలోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా స్టాక్ నిల్వల సమాచారాన్ని విధిగా బోర్డులో పొందుపర్చాలన్నారు.ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందితే విచారణ జరిపి లైసెన్స్‌ను రద్దు చేస్తామని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.

# లౌడ్ స్పీకర్లు,డీజేలు వినియోగిస్తే చర్యలు : ఎస్ఐ ప్రసాద్

కొల్లిపర, డిసెంబరు 29, ప్రభాతవార్త: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గ్రామాల్లో లౌడ్ స్పీకర్లు,డీజేలు ఏర్పాటు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని కొల్లిపర ఎస్ఐ ప్రసాద్ హెచ్చరించారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ మద్యం సేవించడం,రహదారులపై కేక్ కటింగ్‌లు నిర్వహించడం వంటి వాటికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని చెప్పారు.రాత్రి 1 గంట



సమయం దాటిన తర్వాత ద్విచక్ర వాహనాలతో రోడ్లుపై తిరిగితే చర్యలు తీసుకుంటామని ప్రసాద్ స్పష్టం చేశారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వలన ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేసులు నమోదు చేస్తామన్నారు.ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

# పెద్ద ఎత్తున సభ్యులను చేర్పించాలి

## జిఎటి ఏరియా లీడర్ మూల్పూరి ఉపేంద్ర

పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త: లయన్స్‌క్లబ్ కమిటి సభ్యులు పెద్ద ఎత్తున లయన్స్‌క్లబ్‌లో సభ్యులుగా చేర్పించాలని, తద్వారా సేవా కార్యక్రమాలు చేసేందుకు వీలుగా ఉంటుందని జిఎటి ఏరియా లీడర్ మూల్పూరి ఉపేంద్ర సూచించారు. స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో లయన్స్‌క్లబ్ నూతన సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ పొన్నూరు క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగానిలుస్తుందన్నారు. క్లబ్ సభ్యులు కూడా సేవా కార్యక్రమాలు చేసి పదిమందికి చేయూత నివ్వాలన్నారు. గవర్నర్ సిహెచ్ హరిప్రసాదరావు నూతన సభ్యులతో




ప్రమాణం చేయించారు. సభకు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్ అధ్యక్షత వహించారు. లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళా అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీరాణి స్వాగతోపన్యాసం చేశారు. లయన్స్‌క్లబ్ ఫ్రెండ్లీ వాకర్స్ అధ్యక్షుడు సిఎస్ఆర్కే శర్మ మాట్లాడారు. సభలో సి.బాలస్వామి, కె.విజయచంద్, నామినేని మోహనరావు, ఆకుల సాంబశివరావు, పరాశరం రంగవల్లి, నరసింహాచారి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. బాలికా సంరక్షణ పథకము, స్వయం ఉపాధి పథకము, విద్యాభివృద్ధి పథకము లబ్ధిదారులకు లబ్ధిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సూరినేని ఆంజనేయులునాయుడు, కొల్లిపర సాంబశివరావు, సూరా రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆట

# సబలెంకా సంచలన ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ నెంబర్ వన్ అరియానా సబలెంకా ఓటమిపాలైంది. 50 సంవత్సరాల క్రితం మాజీ గ్రాండ్‌స్లామ్ విజేత బాబీ రిగ్స్‌పై బిల్లీ జీన్ కింగ్ సాధించిన ప్రసిద్ధ విజయానికి ఆధునిక పోటీగా అభివర్ణించబడిన బాటిల్ ఆఫ్ ది సెక్సెస్ మ్యాచ్‌లో నిక్ కిర్గియోస్ 6-3, 6-3 తేడాతో అరియానా సబలెంకాను ఓడించాడు. పాయింట్ కు ఒక సర్వ్ అనే నియమం అమలులో ఉండటంతో, ఇద్దరు ఆటగాళ్లు కీలకమైన క్షణాల్లో తమ డెలివరీలలో తడబడ్డారు. కిర్గియోస్ 4-3 ఆధిక్యం కోసం బ్రేక్ చేసి ప్రారంభ సెట్‌ను కైవసం చేసుకున్నాడు. రెండవ సెట్‌లో 1-3 తేడాతో వెనుకబడిన తర్వాత ఈ అసాధారణ ఆస్ట్రేలియన్ పట్టుదలతో ప్రయత్నించాడు. బెలారసియన్ సబలెంకా లాంగ్ షాట్ పంపిన తర్వాత అతను పట్టుదలతో 3-3తో స్కోరు సాధించాడు.

# టి 20ల్లో 8 వికెట్లు తీసిన తొలి బౌలర్ సోనమ్

**న్యూఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో ఎడమచేతి వాటం, మహిళా స్పిన్నర్ సోనమ్ యేషే తన పేరును లిఖించుకుంది, మహిళల, పురుషుల అంతర్జాతీయ లేదా ఇతర టీ20 మ్యాచ్‌లో 8 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచింది. మయన్మార్‌తో జరిగిన మూడో టీ20 సందర్భంగా 22 ఏళ్ల యెషే ఈ మైలురాయిని సాధించింది. సోనమ్ తన నాలుగు ఓవర్లలో ఏడు వికెట్లకు 8 పరుగులు ఇచ్చి, భూటాన్ 9 వికెట్లకు 127 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించగా, మయన్మార్‌ను కేవలం 45 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇక ఈ సిరీస్ చాలా ఏకపక్షంగా సాగింది, నాలుగు మ్యాచ్‌లలో సోనమ్ మొత్తం 12 వికెట్లు పడగొట్టింది. చివరి మ్యాచ్ సోమవారం జరగనుంది. మహిళల క్రికెట్‌లో, ఇండోనేషియాకు చెందిన రోహ్మలియా బెంచ్‌మార్క్‌గా మిగిలిపోయింది. ఆమె 2024లో మంగోలియాపై 0కి అసాధారణమైన 7 వికెట్లు పడగొట్టింది.



మహిళల టీ20లు మహిళల టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఫ్రెడెరిక్ ఓవర్‌డిజ్క్ (నెదర్లాండ్స్-ఫ్రాన్స్‌కు 7/3), అలిసన్ స్టాక్స్ (పెరూ-అర్జెంటీనాకు 7/3), మరియు సమంతి దునుకెడెనియా (చెక్ రిపబ్లిక్‌పై సైప్రస్‌కు 15/7) ఏడు వికెట్లు పడగొట్టారు, మొత్తం మీద మహిళల గి20 మ్యాచ్‌లలో ఇలాంటివి నాలుగు అదనంగా నమోదయ్యాయి. సోనమ్ ప్రదర్శనకు ముందు, పురుషుల టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 7 వికెట్లు రెండుసార్లు మాత్రమే రికార్డైంది. సయాజ్రుల్ ఇద్రస్ (2023లో చైనాపై మలేషియాకు 8 వికెట్లకు 7), అలీ దావూద్ (2025లో భూటాన్‌పై బహ్రెయిన్‌కు 19 వికెట్లకు 7) క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు పడగొట్టిన వారిగా నిలిచారు. అలాగే అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో కూడా 7 వికెట్లు కేవలం రెండుసార్లు మాత్రమే నమోదయ్యాయి. కాలిన్ అకెర్మాన్ (లీసెస్టర్‌షైర్ తరఫున 2019లో బర్మింగ్‌హామ్ బేర్స్‌పై 18కి 7) మరియు టాస్కిన్ అహ్మద్ (2025లో ఢాకా క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో దర్బార్ రాజ్‌షాహి తరఫున 19కి 7)గా రికార్డు చోటు చేసుకుంది.



# ప్రపంచ వేదికపై భారత్ జైత్ర యాత్ర

## క్రికెట్ నుంచి చెస్ వరకు విజయాలు 2025

**న్యూఢిల్లీ:** మరో 48 గంటల్లో ముగియనున్న 2025 సంవత్సరం భారత క్రీడా చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది. ఈ ఏడాదిలో వివిధ క్రీడల్లో మన యువ అథ్లెట్లు సాధించిన విజయాలు ప్రపంచ దేశాలను భారత్ వైపు తిరిగి చూసేలా చేస్తున్నాయి. క్రికెట్ మైదానంలో పరుగుల వర్షం కురిపించడం నుంచి, చదరంగం బోర్డుపై ప్రపంచ దిగ్గజాలను మట్టికరిపించడం వరకు భారత యువత తమ అజేయమైన ప్రతిభను చాటుతోంది. ఎంతోమంది యువ భారతీయ అథ్లెట్లు ప్రపంచ వేదికపై తమ ముద్ర వేయడమే కాకుండా, భారత క్రీడారంగం గురించి లోకం ఆలోచించే విధానాన్నే మార్చేశారు. క్రికెట్‌లో ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ, ఆయుశ్ మాత్రే తదితరులు సంచలన ఆటతీరుతో వార్తల్లో నిలిచారు. కేవలం 14 ఏళ్ల వయస్సులోనే ఐపీఎల్ వేలంలో కోట్లు పలికి చరిత్ర సృష్టించిన సూర్య ఇప్పుడు భారత అండర్ 19 జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో కూడా యువ బ్యాటర్లు తమదైన ముద్ర వేస్తున్నారు. దేశవాళీ క్రికెట్‌లో రాణించిన ఎంతోమంది కుర్రాళ్లు ఇప్పుడు జాతీయ జట్టులో కీలక ఆటగాళ్లుగా మారుతున్నారు. ఇక చెస్‌లో భారత్ ఇప్పుడు ప్రపంచ అగ్రగామిగా ఎదిగింది. భారత చెస్‌లో మరో సరికొత్త సంచలనం దివ్య దేశ్‌ముఖ్. గ్రాండ్ మాస్టర్ దివ్య మహిళల వరల్డ్ కప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించింది. ఫిడే మహిళల వరల్డ్‌కప్2025లో 19 ఏళ్ల ఈ యువతి అద్భుత విజయం సాధించి ఫైనల్లో సీనియర్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపిని ఓడించి టైటిల్ కైవసం చేసుకుంది. దీంతో కేవలం వరల్డ్‌కప్ గెలిచిన అత్యంత పిన్న చెస్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. గ్రాండ్‌మాస్టర్ హోదా పొందకముందే ఈ ఘనత సాధించిన అరుదైన ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పింది. ఆమె ఓవరాల్‌గా భారత్‌లో 88వ, మహిళల్లో 44వ గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచింది. అలాగే ఫిడే మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్2026కు అర్హత సాధించింది. ఇక గ్రాండ్‌మాస్టర్ డి. గుకేష్ సాధించిన విజయాలు అద్వితీయం. ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అతి పిన్న వయస్సులో సంచలనాలు సృష్టించిన గుకేష్, ప్రజ్ఞానంద వంటి వారు రష్యా, అమెరికా ఆధిపత్యానికి చరమగీతం పాడుతున్నారు. ఇతర క్రీడల్లో మెరుపులు: కేవలం క్రికెట్, చెస్ మాత్రమే కాదు, బ్యాడ్మింటన్, షూటింగ్, అథ్లెటిక్స్‌లో కూడా భారత యువత అద్భుతాలు చేస్తోంది. ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి నాకౌట్‌కు చేరిన ఇరిగేసి అర్జున్ రాపిడ్ రౌండ్ రాబిన్ దశలోనూ కార్ల్‌సన్‌కు ఓటమిని రుచి చూపించాడు. ఇక పారా ఆర్చర్ శీతల్ దేవి వరల్డ్ ఆర్చరీ పారా చాంపియన్‌షిప్స్ టైటిల్ గెలుచుకుంది. షూటర్ సామ్రాట్ రాణా ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ విభాగంలో విజయం సాధించి ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. పారా అథ్లెట్ సుమిత్ ఆంటిల్, అథ్లెట్ అనిమేశ్ కుజూర్ కూడా ఈ ఏడాది చెప్పుకోదగ్గ విజయాలు సాధించారు. అలాగే టీమ్ ఈవెంట్లలో భారత్ తొలిసారిగా మహిళల క్రికెట్ వన్డే వరల్డ్‌కప్ గెలిచింది. ఖోఖోలో పురుషులు, మహిళలు, కబడ్డీలో పురుషులు, మహిళల జట్లు చాంపియన్లుగా నిలిచాయి. మహిళల అంధుల క్రికెట్ జట్టు కూడా టీ20 వరల్డ్‌కప్ గెలిచి భారత క్రీడా వైభవాన్ని ప్రపంచానికి చాటింది.




# టాటా ఓపెన్ గోల్ఫ్‌లో ఒకే షాట్‌తో ఉత్కంఠ విజయం

## సంధుకు ఏడు టైటిళ్లు

**న్యూఢిల్లీ:** రెండు వారాల క్రితం సీజన్‌లో ఆరో విజయం తర్వాత 2025 పిజిటిఐ ఆర్డర్ ఆఫ్ మెరిట్ కిరీటాన్ని ఇప్పటికే పొందిన యువరాజ్ సంధు, టాటా ఓపెన్ 2025లో వన్‌స్ట్రోక్ విజయంతో మరో టైటిల్‌ను సాధించి సీజన్‌లో రికార్డు స్థాయిలో ఏడు టైటిళ్లను కైవసం చేసుకున్నాడు. బెల్దిహ్, గోల్మురి గోల్ఫ్ కోర్సులలో జరిగిన పిజిటిఐ సీజన్ ముగింపులో, ఓవర్‌నైట్ జాయింట్ లీడర్ అయిన 28 ఏళ్ల యువరాజ్ (67-64-68-65) చివరి రౌండ్ స్కోరును ఆరు అండర్ 65తో ముగించాడు. చివరి హోల్‌లో అతని మ్యాచ్ విన్నింగ్ బర్డీ ద్వారా ఈ వారం మొత్తం 20అండర్ 264తో హైలైట్ చేయబడింది. దీంతో ఒకే సీజన్‌లో అత్యధిక విజయాలు సాధించిన ఆటగాడిగా కొత్త రికార్డును నెలకొల్పాడు. రెండు వారాల క్రితం ఢిల్లీలో జరిగిన ఈ మ్యాచ్‌లో యువరాజ్ 2022 నుండి ఆరు విజయాల రికార్డును సమం చేశాడు. సంధుతో పాటు ఓవర్‌నైట్ జాయింట్ లీడర్‌గా ఉన్న 21 ఏళ్ల శుభమ్ జగ్లాన్ (68-66-65-66), రౌండ్ నాల్గవ భాగంలో బోగీ లేని ఐదు అండర్ 66తో వారం మొత్తం 19 అండర్ 265తో ముందుకు వచ్చాడు. ఈ టూర్‌లో అతని మూడవ ప్రదర్శనలోనే పిజిటిఐలో రెండవ రన్నరప్ స్థానాన్ని నమోదు చేశాడు. ఖలిన్ జోషి (66) మరియు వీర్ అహ్లావత్ (66) 14అండర్ 270తో మూడో స్థానంలో నిలిచారు.

## మహిళల హీరో హాకీ ఇండియా లీగ్‌లో

# పైపర్స్ విజయం

## 2-0 తేడాతో రాంచీ రాయల్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల హీరో హాకీ ఇండియా లీగ్ 2025-26 టోర్నీలో రాంచీ రాయల్స్‌పై 2-0 తేడాతో విజయం సాధించి ఎజీ పైపర్స్ తమ ప్రచారాన్ని ప్రారంభించింది. చివరి క్వార్టర్ ప్రారంభంలో టెరెసా వియానా సెకను జోడించి ఫలితాన్ని ఖరారు చేయడానికి ముందు, 27వ నిమిషంలో కెప్టెన్ నవనీత్ కౌర్ స్కోరింగ్‌ను ప్రారంభించింది. తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు ఒకదానిపై మరొకటి ఆధిక్యం కోసం పోరాడటంతో చివరి వరకూ ఏ జట్టూ ప్రారంభంలో పెనాల్టీ కార్నర్‌ను అంగీకరించలేదు. రాంచీ రాయల్స్ హన్నా కాటర్ ద్వారా గోల్ కోసం ప్రయత్నించగా, నవనీత్ కౌర్, దీపిక పైపర్స్ తరఫున ఆ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఈ మ్యాచ్‌లో రాయల్స్‌కు రుతుజా దాదాసో పిసల్ ద్వారా తొలి పెనాల్టీ కార్నర్ లభించింది. అయితే మరియా ఓర్టిజ్ డ్రాగ్‌ఫ్లిక్‌ను పైపర్స్ గోల్ కీపర్ తొలి ప్రయత్నాలు గోల్స్ కాకుండా నిరోధించే యత్నం చేసింది. నవనీత్ శక్తివంతమైన స్ట్రైక్‌తో పెనాల్టీ కార్నర్‌ను తొలి గోల్‌గా మార్చింది. మూడవ క్వార్టర్‌లో రాంచీ రాయల్స్ సమం చేసే ప్రయత్నంలో అనేక పెనాల్టీ కార్నర్‌లను సంపాదించింది, కానీ దానిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. చివరి క్వార్టర్ ప్రారంభంలో, టెరెసా వియానా గోల్ కీపర్‌ను దాటుకుని డ్రిబుల్ చేసింది మరియు ప్రశాంతంగా ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది.



# నష్టాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీలు




**ముంబయి, డిసెంబరు 29:** సెన్సెక్స్ నిఫ్టీలు వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టాలతో ముగిసాయి. సోమవారం ట్రేడింగ్‌లో ఐటీ, రియల్టీ, ఫార్మా, ఆటో షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనమయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 345.91 పాయింట్లు క్షీణించి 84,695.54 వద్ద స్థిరపడింది. మరోవైపు, నిఫ్టీ కూడా 100.20 పాయింట్లు నష్టపోయి 25,942.10 వద్ద ముగిసింది. నెలవారీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ ఓ) గడువు సమీపిస్తుండటంతో మార్కెట్లో ఒడుదొడుకులు పెరిగాయని విశ్లేషకులు తెలిపారు. నిఫ్టీ కీలకమైన 26,000 మార్కు దిగువకు పడిపోవడం ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తించింది. టెక్నికల్‌గా చూస్తే, అమ్మకాల ఒత్తిడి కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. నిఫ్టీ 25,900 స్థాయిని నిలబెట్టుకోలేకపోతే 25,800-25,700 స్థాయిల వరకు పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సెన్సెక్స్ షేర్లలో పవర్‌గ్రిడ్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, బీఈఎల్ వంటివి ప్రధానంగా నష్టపోయాయి. అయితే, టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించడంతో లాభాలతో ముగిశాయి. స్మాల్ మిడ్‌క్యాప్ మార్కెట్‌లోనూ అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.52 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.72 శాతం మేర క్షీణించాయి. రంగాలవారీగా నిఫ్టీ ఐటీ, రియల్టీ, ఆటో సూచీలు పతనం కాగా, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఎఫ్ఎంసీజీ సూచీలు స్వల్ప లాభాలను నమోదు చేశాయి. దేశీయంగా బలమైన ఆర్థిక ఫండమెంటల్స్ మార్కెట్‌కు కొంత మద్దతు ఇస్తున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్లు, భౌగోళిక రాజకీయాలపై నెలకొన్న అనిశ్చితులు ఇన్వెస్టర్లను అప్రమత్తం చేస్తున్నాయని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.

# వెండి ధరలు భారీగా పతనం

## రూ.21వేలు తగ్గుదల, పసిడి ధరల్లోను అదే తీరు

**ముంబయి, డిసెంబరు 29:** ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు భారీగా పతనం చవిచూసాయి. ఎంసీఎక్స్‌లో మార్చి కాంట్రాక్ట్ వెండి కిలో ధర ఒక్కసారిగా రూ.21 వేలు పడిపోయింది. సోమవారం రూ.2.54 లక్షలతో గరిష్ఠాన్ని తాకిన వెండి ఆ తర్వాత గంటలోనే 2.33 లక్షల కనిష్ఠాన్ని తాకింది. స్పాట్ మార్కెట్‌లో కూడా వెండి ధర తగ్గింది. హైదరాబాద్‌లో అంతకుముందు రూ.2.50 లక్షలు పలికిన వెండి కిలో ధర రూ.2.39 లక్షల స్థాయికి దిగి వచ్చింది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా ఇటీవల బంగారం, వెండి ధరలు దూసుకుపోయాయి. ముఖ్యంగా వెండి ధరలు ఎన్నడూ లేని రీతిలో పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో 50 డాలర్లకు దిగువనే ట్రేడవుతూ వచ్చిన వెండి ఇటీవల అనూహ్యంగా పెరిగింది. సోమవారం ఒక దశలో 80 డాలర్ల పైకి చేరుకుంది. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ధర కూడా సుమారు 2 శాతం పడిపోయింది. ఎంసీఎక్స్‌లో 10 గ్రాముల పసిడి రూ.1.37 లక్షల స్థాయికి పడిపోయింది. ఫ్యూచర్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పడిపోవడానికి వివిధ కారణాలు ఉన్నాయి. రష్యాఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం విషయంలో కీలక ముందడుగు పడింది. శాంతి ఒప్పందానికి




ఇరువురు దేశాధినేతలు సుముఖంగా ఉండటంతో యుద్ధానికి తెరపడుతుందన్న అంచనాలు వెండి ధర పడిపోవడానికి కారణమైంది. వెండి ఏడాదిలో 181 శాతం పెరిగింది. గరిష్ఠాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. ఉక్రెయిన్ రష్యా యుద్ధం, భారత్ అమెరికాల వాణిజ్య ఒప్పందంలో స్తంభన, ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లు, డాలర్ రూపాయి మారకం రేట్లు, ఈక్విటీల్లో అంతంతమాత్రమే రిటర్నులు వంటి కారణాలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి మార్గంగా పసిడి, వెండి ఖనిజాలపై పెట్టుబడులు పెంచుతూ పోయారు. అందుకే అటు గ్లోబల్ మార్కెట్‌లోను, స్పాట్ దేశీయ మార్కెట్, ఫ్యూచర్ మార్కెట్లలో కూడా ధరలు ఒక్కసారిగా పెరిగాయి.

# కృత్రిమ మేధతో పెరుగుతున్న లేఆఫ్‌ల భయం

## ఒక్క యేడాదిలోనే 1.22 లక్షలమంది తొలగింపు




**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** టెక్ రంగంలో అనిశ్చితి కొనసాగుతోంది. కృత్రిమ మేధ ప్రవేశం, దేశాల మధ్య అనిశ్చిత పరిస్థితులు వెరసి ప్రపంచ వ్యాప్తంగా ఐటీ సెక్టార్ ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. చిన్న కంపెనీల నుంచి మొదలుకొని దిగ్గజ టెక్ సంస్థల వరకు అన్నీ తమ కార్యకలాపాల్లో ఏఐని భాగం చేస్తూ మానవ వనరుల్ని క్రమంగా తగ్గించుకుంటున్నాయి. ఫలితంగా వేల సంఖ్యలో ఉద్యోగులు కొలువులను కోల్పోతున్నారు. ఈ ఏడాది ఐటీ కంపెనీలు లక్ష మందికిపైగా ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించినట్లు ఒక సర్వేలో తేలింది. ప్రపంచ వ్యాప్తంగా 551 టెక్ కంపెనీలు ఈ ఏడాది 1.22 లక్షల మందిని ఉద్యోగం నుంచి తొలగించాయి. టిసిఎస్‌తోపాటు అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్, సేల్స్‌ఫోర్స్, హెచ్‌పీ, యాపిల్, మెటా, గూగుల్ వంటి పెద్దపెద్ద సంస్థలు ఖర్చు తగ్గించుకునేందుకు భారీగా ఉద్యోగులను తొలగించాయి. అమెజాన్ ఈ ఏడాదిలో దాదాపు 14,000 మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. క్లౌడ్ సర్వీసెస్, డివైజెస్, రిటెయిల్, అడ్వర్టైజింగ్, గ్రాసరీస్ విభాగాల్లోని ఉద్యోగులు ప్రభావితమయ్యారు. వ్యయ నియంత్రణలో భాగంగా సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్‌లోనూ కోత పడింది. ఈ ఏడాదిలో 15 వేల మందికిపైగా ఉద్యోగులపై వేటు వేసింది. ఇందులో ఒక్క జులైలోనే 9 వేల మంది తమ ఉద్యోగాలు కోల్పోయారు. ఏఐ పుణ్యమా అని దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. ఈ క్రమంలో భారత అతిపెద్ద ఐటీ కంపెనీ టీసీఎస్ వేల సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించింది. తమ మొత్తం ఉద్యోగుల్లో 2 శాతానికి సమానమైన 12 వేల మంది ఉద్యోగులపై టీసీఎస్ వేటు వేసింది. చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థికసవాళ్లను ఎదుర్కొంటోంది. ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్‌బు టాన్ బాధ్యతలు స్వీకరించాకసంస్థ భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతోంది. జులైలో తమ మొత్తం ఉద్యోగుల్లో 15 శాతం తగ్గించుకుంటున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2024 చివరికి 1,09,800 గా ఉండగా 2025 చివరికి 75 వేలకు పరిమితం చేయాలని నిర్ణయించుకుంది. ఏఐ వినియోగం నేపథ్యంలో 4 వేల మంది కస్టమర్ సపోర్ట్ సిబ్బందిని తొలగించినట్లు సేల్స్‌ఫోర్స్ తెలిపింది. పర్సనల్ కంప్యూటర్లను తయారు చేసే హెచ్‌పీ కూడా సుమారు 6 వేల మంది వరకు ఉద్యోగుల్ని తొలగించనున్నట్లు ప్రకటించింది. యాపిల్, మెటా, గూగుల్, వెరిజోన్, సీమెన్స్ వంటి సంస్థలు కూడా భారీగా లేఆఫ్స్ ప్రకటించాయి. వెరిజోన్ 13 వేల మందికిపైగా తొలగించనున్నట్లు నవంబర్‌లో ప్రకటించింది. సీమెన్స్ 6వేల మందిని తొలగించనున్నట్లు తెలిపింది.




## కొత్త యేడాదిలో బ్యాంకు సెలవులు


# ప్రకటించిన ఆర్బీఐ

**ముంబయి, డిసెం బరు 29:** కొత్త సంవత్సరంలోకి మరికొద్దిరోజుల్లోనే ప్రవేశిస్తుండటంతో భారతీయ రిజర్వుబ్యాంకు కొత్త సంవత్సరంలో బ్యాంకుల శెలవులను ప్రకటించింది. రిపబ్లిక్‌డే, గాంధీ జయంతి, పంద్రాగస్టు దీపావళి వంటి వాటికి దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవులుంటాయి. అలాగే రెండు, నాలుగోశని వారాలు కూడా బ్యాంకులు పనిచేయవు. ఆదివారం ఎలాగూ సెలవు దినమే ఇవికాకుండా ఆర్బీఐ ప్రకటించిన సెలవులు కూడా కస్టమర్లు గుర్తుపెట్టుకోవాలి. వచ్చేనెల 15 మకరసంక్రాంతి, 26 రిపబ్లిక్‌డే, మార్చిలో మూడోతేదీ హోలీ, 19వ తేదీ ఉగాది, 20నఏపిలోను, 21వతేదీ తెలంగాణలోను రంజాన్, మార్చి27వ తేదీ శ్రీరామనవమి పర్వది నాల్లో బ్యాంకులకు సెలవులుంటాయి. ఏప్రిల్‌లో ఖాతాలు ముగించే రోజు ఏప్రిల్ ఒకటి కాగా ఏప్రిల్3 గుడ్‌ఫ్రైడే, బిఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14, మే ఒకటవ తేదీ మేడే, మే 27వ తేదీ బక్రీద్‌లకు శెలవులు. జూన్‌లో ఏపీలో 25, తెలంగాణలో 26తేదీల్లో మొహర్రం, ఆగస్టు 15న పంద్రాగస్టు వేడుకలు, 25వ తేదీ ఏపి, 26వ తేదీ తెలంగాణల్లో మిలాద్ ఉన్ నబీ, సెప్టెంబరు 4న శ్రీకృష్ణ జన్మాష్టమి, 14వ తేదీ వినాయక చతుర్థి, అక్టోబరు2 గాంధీ జయంతి, 20వ తేదీ విజయదశమి, నవంబరులో 24తేదీ గురునానక్ జయంతి, 8వతేదీ ఆదివారం దీపావళి, డిసెంబరు 25క్రిస్మస్ రోజుల్లో బ్యాంకులకు సెలవులుంటాయని ఆర్‌బీఐ ప్రకటించింది.

# ఐపిఒలతో వచ్చే యేడాది రూ.4 లక్షలకోట్ల నిధులు

## అంచనా వేస్తున్న ఆర్థికసేవల సంస్థలు

**ముంబయి, డిసెంబరు 29:** ట్రేడింగ్ సంవత్సరం అంటే కేలండర్ 2025లో మొత్తం ఐపిఒల ద్వారా 1.95 లక్షలకోట్లు కంపెనీలు నిధులు సమీకరించుకోగలిగాయి. వీటిలో 103 మెయిన్ బోర్డు ఐపిఒలు, 270 ఎస్ఎంఇ ఐపిఒలు ఉన్నట్లు తేలింది. 2026లో కూడా ప్రైమరీ మార్కెట్ల ద్వారా సుమారు 4 లక్షలకోట్లు నిధులు సమీకరించే అవకాశం ఉందని పాంటోమత్ బిజినెస్ సంస్థ ప్రకటించింది. భారీ కంపెనీలతోపాటు మిడ్‌సైజ్, వర్ధమాన కంపెనీలు కూడా మార్కెట్లద్వారా నిధులు సమీకరించుకుంటున్నాయి. పబ్లిక్, ప్రైవేటు క్యాపిటల్‌పరంగా చూస్తేప్రైమరీ మార్కెట్‌లోనిధుల సేకరణ 49శాతం వాటాతో ఉంది. అదే అమెరికాలో కేవలం 9శాతం, యూరోప్‌లో 13శాతం మాత్రమే నిధుల సమీకరణ ఉంది. దేశీయంగా




ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెరుగుతుండటం, చట్టపరంగా ఇష్యూ జారీని సులభతరం చేయడం, ఇన్వెస్టర్లకు రక్షణ కల్పించడం వంటి వాటితో ఐపిఒలతోనే కంపెనీలు ఇపుడు నిధులు సేకరిస్తున్నాయి. చైనాలో పబ్లిక్ మార్కెట్ ఆధిపత్యం ఉంటుంది. ప్రైవేటు క్యాపిటల్‌కంటే 18 రెట్లు ఎక్కువ. అదే భారత్‌లో అయితే ఐపిఒలతో నగదు లభ్యత పెరుగుతోంది. క్యాపిటల్ సమీకరణకు ముఖ్యవనరుగా మారుతోంది. 2015-2019వరకూ క ఏవలం 1100 కోట్లు సమీకరిస్తే 2020లో 1570 కోట్లు, సమీకరించాయి. కొన్ని ఐపిఒలు అయితే రూ.11 కోట్ల నుంచి 24 కోట్లకు కూడా పెరిగాయి. భారత్‌లో మెయిన్‌బోర్డు ఐపిఒలు దశాబ్దకాలంగా పెరుగుతున్నాయి గత పదేళ్లనుంచి చూస్తే 29 శాతం పెరిగాయి. ఎస్ఎంఇ ఐపిఒ నిధులసేకరణ 46శాతంగా ఉంది. అయితే నిధుల సేకరణ తోపాటు కంపెనీలు తమ వాటాలను విక్రయించుకోడానికి కూడా ఐపిఒలు నిలుస్తున్నాయి. ఈ ఏడాది నవంబరులో 23 కంపెనీలు 3.2బిలియన్ డాలర్లు విత్‌డ్రాచేసుకున్నాయి. ఏడు కంపెనీల నిష్క్రమణంతో ఐపిఒలద్వారా 1.5బిలియన్ డాలర్లు విత్‌డ్రా అయ్యాయి. బ్యాంక్ ప్రమోట్ చేసిన ఆర్థిక లిస్టింగ్‌లు రూ.12,500 కోట్లు ఐపిఒలకు వచ్చాయి. హెచ్‌డిపి ఫైనాన్షియల్ సర్వీసెస్ ఒక్కటే ఐపిఒకు వచ్చింది. 100 కోట్లనుంచి 500 కోట్ల విభాగంలోనే ఐపిఒలు 58శాతం వరకూ పెరిగాయి. వెయ్యినుంచి ఐదువేల కోట్ల సెగ్మెంట్‌లో 68శాతం వృద్ధిని నమోదుచేస్తున్నట్లు తేలింది. ఐదువేల కోట్లకు పైబడి ఉన్న ఐపిఒలు 8 నుంచి 14శాతంగా ఉన్నాయి.

# నవంబరులో ఐఐపి 6.7% వృద్ధి

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** భారత్ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ నవంబరునెలలో రెండేళ్ల గరిష్టాన్ని తాకింది. 6.7శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. జిఎస్టీ రేట్ల క్రమబద్ధీకరణ ఆర్డర్లుపెరగడం వంటి వాటితో ఐఐపి వృద్ధిని నమోదుచేసినట్లు తెలుస్తోంది. ఫ్యాక్టరీ ఉత్పత్తిపరంగాచూస్తే గత ఏడాది నవంబరు ఐదు శాతం మాత్రమే ఉంది. గతంలో అత్యధికంగా నవంబరు 2023లో 11.9శాతం నమోదు అయింది. పండుగలు, జిఎస్టీ రేట్లు కొన్ని వినియోగరంగ ఉత్పత్తులపై తగ్గడంతో డిమాండ్‌నుపెంచింది. వినియోగం కూడా పెరిగింది. దీనివల్లనే ఉత్పత్తిసూచీ మరింత ముందుకు దూకిందని ప్రభుత్వం చెపుతోంది. ఒకరకంగా పేరుకుపోయిన ఉత్పత్తిరంగ ఆర్డర్లన్నీ కూడా జిఎస్టీ హేతుబద్ధీకరణతో మొత్తం కరిగిపోయాయి. ఈ ఏడాది సెప్టెంబరు 22నుంచి కూడా జిఎస్టీ రేట్లను శ్లాబ్‌లను క్రమ బద్ధీకరించిన సంగతి తెలిసిందే. ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితినాయర్‌మాట్లాడుతూ అమెరికా సుంకాలు, జరిమానాలు కొన్ని ఉత్పత్తిరంగ విభాగాలపై ప్రభావంచూపించినా జిఎస్టీ రేట్‌కట్‌తో ఇవన్నీ తుడిచిపెట్టుకునిపోయినట్లు తెలిపారు. ఇక విద్యుత్ డిమాండ్ 2025 డిసెంబరులో పెరిగింది. దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి గడచిన రెండునెలల్లోను పెరిగిందనే భావించాలి. ఇక డిసెంబరులో కూడా ఐఐపి వృద్ధి 3.5 నుంచి 5శాతంగా ఉండవచ్చని ఆమె అంచనావేసారు. అక్టోబరునెల ఐఐపి సూచీ వృద్ధిని 0.5శాతంగా కేంద్ర అర్థగణాంకశాఖ ప్రకటించింది. ఎన్ఎస్ఒ డేటా ప్రకారం నవంబరులో ఉత్పత్తిరంగ తయారీ 8శాతంపెరిగింది. మైనింగ్ 5.4శాతం, విద్యుత్ ఉత్పత్తి మాత్రం 4.4శాతంగా మాత్రమే ఉంది. ఇక ఏప్రిల్ నవంబరు మధ్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తి సమిష్టిగా చూస్తే 4.1నుంచి 3.3శాతానికి తగ్గింది. ఉత్పత్తిరంగంలో 8శాతం వృద్ధివల్లనే ఐఐపి వార్షిక పద్ధతిలో నవంబరు నెలకుగాను 6.7శాతం వృద్ధిని రాబట్టిందని ఎన్ఎస్ఒ వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14